Issued on 15-12-1956



The Andhra Legislative Assembly

DEBATES

OFFICIAL REPORT

WEDNESDAY, 21st MARCH, 1956.

VOLUME V — No. 3.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

Price 6 annas.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Wednesday, the 21st March 1956.

The House met in the Assembly Hall, Kurnool at half past eight of the clock, Mr Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

SHORT NOTICE STARRED QUESTION.

Management of Bobbili and Seethanagaram Sugar Factories

588-A—

S N. Q No. 1224.F.—Sri A. YERUKU NAIDU.—Will the Hon. the Chief Minister be pleased to state.

(a) whether any complaint was received from Sri V. Krishnamurthy Naidu, Secretary, Sugarcane growers, Bobbili regarding malpractices and violation of Government orders by the management of Bobbili and Seethanagaram Sugar Factories; and

(b) if so, the action proposed to be taken in this matter?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) Yes, Sir.

(b) The complaint has been received very recently and the matter is under investigation.

Sri P. GUNNAYYA :—ఇది చాలా ప్రధానమైనటువంటి విషయము కాబట్టి ముఖ్యమంత్రిగారిచే తెలుగులోకూడ దీనికి సమాధానము చెప్పించి తరువాత నాకు supplementary questions వేయడానికి అవకాశము ఇవ్వవలెనని అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

The Hon. Dr. B. GOPALA REDDI:—ఇటీవలనే ఒక complaint వచ్చింది. అది గవర్నమెంటువారు పరిశీలన చేస్తున్నారు.

SRI. P. GUNNAYYA :—ఈ చెరుకు ధరవిషయము బొబ్బిలి రాజాగారు కమ దగ్గరే ఒప్పుకొన్నారు. ఆయన ఈ దినమో రేపో వస్తున్నారు, వేలకొలది రైతుల దగ్గర, టన్ను రూ. 39-2-0 ఉంటే, 20 రూపాయలు లెక్క ను కొంటున్నట్లు ఈ దినమే ఒక telegram కూడా వచ్చినది. మొన్న నాలుగు telegrams వచ్చాయి, కాబట్టి ఈ అన్యాయాన్ని తగ్గించడానికి ప్రభుత్వము వెంటనే తగిన చర్య తీసుకొంటారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—తప్పకుండా చర్య తీసుకొంటారు. రాజాగారు యీ దినమే వస్తున్నారు. కాబట్టి తప్పకుండా ఇవన్నీ ఆలోచించి రైతులకు న్యాయము కలుగజేసేటట్లు చేస్తాము.

SRI V. VISWESWARA RAO :—అసలు ఈ complaint స్వభావము ఏమిటి, స్వరూపము ఏమిటి ? దీనికి మంత్రిగారు ఆలోచించి చర్య తీసుకొంటామని అన్నారు. కాని ఆ స్వభావమును దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్య తీసుకొంటారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—దీనికి కొంత ఇతిహాసమున్నది. సరియైనటువంటి crushing season లో వాళ్లు crush చేసినట్లయితే, దానికి రావలసినటువంటి రసం, అంటే ఆ recovery, వస్తుంది. ఆ season కు కొంచెము ముందుగా గాని, తరువాత గాని తీసుకొంటే, ఆ recovery తగ్గిపోతుంది. ఈ తడవ, బొబ్బిలి, సీతానగరం factories కు ఎక్కువమంది రైతులు అక్కడ sugarcane grow చేసినారు. అందువల్ల ఆ factories వాళ్లను ఈ season లోనే కాకుండా, కొంచెము ముందుగాను, కొంచెము వెనుక కూడ చెరుకు crush చేయండి అని మేము కోరినాము. దానివల్ల recovery ఏమైనా తగ్గితే అది ఎంతవరకు తగ్గిందో దాన్ని గమనించి, కావాలంటే రైతుకు కొంచెం తక్కువ ధర ఇవ్వండి, కాని అంతా crush చేయడానికి ప్రయత్నించండి అని వారిని కోరాము. దీనిప్రకారంగా వారు కొద్దిగా season కు ముందే పని ప్రారంభించారు. దానివల్ల recovery తగ్గింది. కనుక కొంచెము ధర తగ్గిస్తామని చెప్పుతున్నారు. కాని అది ఎంతవరకు తగ్గిందో, ఎంతవరకు తగ్గించవలెనో, ఏది న్యాయమో ఇవన్నీ కూడ గమనించవలసియుంటుంది.

SRI B. APPA RAO :—అసలు ఈ recovery తగ్గడంకాకుండ, market లో jaggery ధరనుబట్టి ఈ పోటీ ఏర్పడుతుంది. బెల్లం ధర ఎప్పుడైతే తగ్గిపోయిందో పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులు factory కి

21st March 1956]

చెరుకు ఇవ్వడానికి ఉత్సాహపడుతున్న time లో దీనిని black చేస్తున్నారు ఈ విధంగా ప్రభుత్వానికి complaints వచ్చినాయా ? వచ్చిఉంటే ఏమి చర్య తీసుకొన్నారు ?

THE HON. DR. B. GOPALA REDDI :—Complaints వచ్చినాయి. వాటిని విచారించడంకోసం ఒక Enquiry Committee ని వేశాము ఆ కమిటి factory areasకు వెళ్ళి, అక్కడ రైతులు చెప్పేటటువంటి విషయాలను. management వారు చెప్పే విషయాలను పరిశీలనచేసి, త్వరలో ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇవ్వవలసిందని కోరాము. కాని ఇక్కడ బొబ్బిలిలో వచ్చినటువంటి వ్యవహారం ఇదికాదు. అది అనకాపల్లి, తుమపాలలో జరుగుతున్నటువంటిది, jaggery prices ను బట్టి అక్కడ factory కి ఇవ్వడమా, ఇవ్వకపోవడమా అనేది. ఇక్కడేమో ఆ season కు ముందు, మా కోరికమీద, sugarcane కొన్నారు ; కొనవలసిందని మేమే వాళ్ళను కోరినాము. అందువల్ల వాళ్ల recovery తగ్గిందని prices కూడ తగ్గించినారు. అది ఎక్కువ తగ్గించిఉంటే మాత్రము న్యాయంకాదని చెప్పవచ్చు.

SRI M. SATYANARAYANA RAJU :—Price control order ప్రకారం, minimum prices కన్నా తక్కువ ధరకు ఇవ్వడానికి అవకాశము న్నదా?

THE HON. DR B. GOPALA REDDI :—ఇక్కడ రెండు సమస్యలు ఏర్పడినాయి. ఏకాలంలో కొన్నప్పుడు సరియైనటువంటి recovery ఎంత ఉన్నదో అదంతా కూడ నిర్ణయించేసి వాళ్లు కొంటున్నారు. కాని ఎక్కువమంది రైతులు ఈనాడు ఎక్కువ లాభము వస్తుందనే ఉద్దేశంతో ఎక్కువ acreage sugarcane క్రింద తీసుకువచ్చారు. అటువంటప్పుడు మీరు అంతా sugarcane కొని, season కు కొంచెము ముందు, వెనుక కూడ crush చేయండి అని factory వారిని కోరాము. ఈ factor కూడ మనము గమనించవలసియుంటుంది.

SRI M. SATYANARAYANA RAJU :—Maximum recovery వచ్చినప్పుడు, ఎక్కువ ధర ఇస్తున్నారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Standard recovery ని బట్టి, ఈ prices కూడ link up చేసిఉన్నారు. కాబట్టి season అయిన తరువాత, మార్చి end లోనే, May లోనో crush చేసినప్పుడు recovery తగ్గుతుంది, లేక నవంబరుకు ముందు వాళ్లు crush చేసినా recovery తగ్గుతుంది.

Sri M. SATYANARAYANA RAJU :—Overall recovery అంతా uniform గా ఉండినప్పుడు, వాళ్లకు అంత నష్ట మేమి ఉండదు. Maximum recovery కి minimum recovery కి ఒకటే average ఉన్నప్పుడు నష్టముండదుకదా ! కనుక దాని ప్రకారం గవర్నమెంటువారు prices నిర్ణయిస్తారా? అందుకోసమే Sisma Formula వచ్చింది గదా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇటీవల మేము 3,4 conferences పెట్టి దాన్నిగురించి ఆలోచించవలసివచ్చింది. ఇంకా తుంపాలా వాళ్లు, రేపు ప్రొద్దున, 23 వ తేదీన వస్తున్నారు, తరువాత బొబ్బిలరాజాగారు ఈ దినమే వస్తున్నారు. వారితోకూడ ఇది ఆలోచిస్తాము. ఇటీవల, ఈ విషయము కొంతవరకు గమనించవలసివచ్చింది. కాని ఈ Sisma formula ఎందుకు వచ్చిందో, ఈ విషయం విశ్వేశ్వరరావుగారికికూడ తెలుసు. కాబట్టి season కు ముందు crush చేసినప్పుడు దానివల్ల recovery తగ్గినప్పుడు, మీరు ధరకొంత తగ్గించడానికి అనుమతి ఇస్తామనేటటువంటి మాట కూడ బొబ్బిలిరాజాగారికి చెప్పవలసివచ్చింది. అందువల్ల వారు తగ్గించారు. కానివారు ఎంత తగ్గించినారో, అది న్యాయమా కాదా అనేటటువంటిది మేము పరిశీలిస్తాము.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU —ఇందాక బిసెట్టి అప్పారావుగారు ఒక ప్రశ్న అడుగుతూ బెల్లం ధర తగ్గిపోయినప్పుడు రైతులంతా ఉత్సాహంగా చెరుకు తోలడానికి కలగజేసుకొన్నారు, అందుచేత వారికి అవకాశము ఇవ్వడంలేదా అని అడిగారు Association అంటే నాకు అర్థం కావడంలేదు. అది register అయినటువంటిదా కాదా?

THE HON. DR. B. GOPALA REDDI :—కొన్ని register ఐన societies కూడ represent చేస్తున్నాయి register కానివికూడ represent చేసుకోవచ్చు. అందులో ఏమి తప్పులేదు కొన్ని register అయిన societies కూడ ఉన్నాయి. ఆవిధంగా Andhra Sugarcane Growers' Association అనేది ఒకటి ఉన్నది.

SRI P. SUNDARAYYA :—Season కు ముందు season కు వెనుక crush చేస్తే వచ్చే చక్కెర తక్కువ పరిణామంలో ఉంటుంది కాబట్టి దానికి ధరకూడ తక్కువ ఇవ్వాలంటున్నారు. Season కు ముందు, season కు వెనుకల ఈ చెరుకు వాడినప్పుడు వచ్చే లాభాలు మామూలుకన్నా కొంత తక్కువగాని, ఎక్కువగాని ఉన్నప్పటికిని అవి మొత్తం లాభసాటిగా ఉన్నప్పుడు, రైతుకు ధర తగ్గించకుండా చేసేదానికోసం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

21st March 1956]

THE HON. DR B. GOPALA REDDI :—ఇది చాలా పెద్ద ప్రశ్న. ఒక్కొక్క Sugar factory కి నాలుగువేల ఎకరాలు కావాలనుకోండి ఒకచోట ఆరువేలమంది sugarcane grow చేస్తారనుకోండి ఆ ఆరువేలమందియొక్క చెరుకు మేము crush చేయలేమని factory వాళ్లు చెప్పుతూవుంటారు అటువంటప్పుడు open market కు వదలివేస్తే factory వాళ్లు ఏ ధర చెప్పితే ఆధర ఇవ్వవలసి ఉంటుంది అది న్యాయంకాదనేటటువంటి భావముతో గవర్నమెంటువారు, Sugarcane Commissioner వాళ్లంతా ధర control చేస్తూ ఉంటారు. కాని, సరియైన season లో crush చేయనప్పుడు, సరియైన recovery మాకు రాదు అని వారు చెప్పుతున్నారు లాభాలు వస్తే Incometax వాళ్లు ఆ విషయం చూచుకొంటారు.

SRI P. SUNDARAYYA :—లాభాలువస్తే Incometax వాళ్లు తీసుకొనే సంగతి వేరే అనుకోండి. రైతుకూ లాభాలతో ముడిపెట్టేసి Sigma formula వచ్చింది. ఈ లాభాలను దృష్టిలోపెట్టుకొని కేంద్రప్రభుత్వముకూడ మణుగుకు 1-7-0 కంటె తక్కువధర ఇవ్వకూడదని ప్రకటించారు. Season కు ముందుగా crush చేస్తే మొత్తంలాభాలలో కొంత తగ్గించుకోవచ్చునేమోగాని, లాభము అసలురాదు అనేది ఎక్కడకూడలేదు. అదేవిధంగా season కు వెనుకల crush చేసినప్పుడు, వాళ్లకు మామూలుగావచ్చే విపరీతలాభాలలో కొంత తగ్గవచ్చునేమో, కాని మొత్తానికి ఏమిలాభములేకుండా పోతుందనుకోను. ఒకవేళ 1—7—0 ఇస్తేకూడ, వాళ్లకు ఏమాత్రం గిట్టుబాటులేకుండా ఏమాత్రము లాభమురావటువంటి పరిస్థితులుంటేమట్టుకు అప్పుడు ధర తగ్గిస్తే కొంత అర్థం ఉన్నది. ఆ రీతిగా లేకుండా మేము 4 వేల ఎకరాలు చేస్తామనిచెప్పి, వాళ్లకు ఉన్న monopoly అధికారాన్ని ఉపయోగించి రైతులకు అన్యాయంచేయడం జరిగింది. కాబట్టి season కు ముందుగాని, వెనుకగాని crush చేసినప్పటికిని, వాళ్లలాభాలు కొంతతగ్గినప్పటికి మొత్తంమీద లాభముగా ఉన్నప్పుడు రైతుకు మాత్రం ప్రభుత్వం న్యాయంగా నిర్ణయించినటువంటి 1—7—0 ధర అయినా వారికి ఇచ్చేటట్లు ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అటువంటి జటిలమైన సమస్యలన్నీ పరిశీలనచేయడానికే ఒక విచారణ సంఘాన్ని వేశారు. దాంట్లో factory యజమానులు, రైతులనాయకులుకూడ ఉన్నారు. ఈ విషయాలన్నీ వారు సమగ్రంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.

[21st March 1956

SRI K. SEETHARAMASWAMY .— బొబ్బిలి, సీతానగరం areas లో ఉన్నటువంటి cane అంతాకూడా crush చేయడానికి, factory యజమానులు గవర్నమెంటువారికేమైనా హామీ ఇచ్చారా ? లేకుంటే ఈవేళ ఆ Managing Director గారు వస్తున్నారు, గనుక పూర్తిగా crush చేయడానికి వారిదగ్గర, హామీ తీసుకోడానికి అవకాశము ఉంటే ఆవిధంగా చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI .—వారిచేత ఎంతవరకు crush చేయించడానికి సాధ్యమవుతుందో అంత చేయించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. అది కేవలం అధికారరీత్యా చేసేదానికిలేదు వారు అంతా crush చేయాలని చెప్పేటటువంటి అధికారం గవర్నమెంటుకు ఈనాడు లేదు. కాని నయభయాలతో, కొన్ని మంచిమాట్లతో చేయించవలసియుంటుంది. సాధ్యమైనంత వరకు రైతులకు ఏలాంటి నష్టాలు లేకుండా చేయడానికి ప్రయత్నము చేస్తాము.

STARRED QUESTIONS.

Shares in the Yetikoppaka Sugar Factory.

539 —

* 821 Q.—SRI B. APPA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government are in receipt of any representations from the Sugarcane Growers of Sarwasiddhi and Golugonda taluks to provide them shares in the Yetikoppaka Sugar factory , and

(b) if so, the action taken thereon ?

THE HON. DR. B. GOPALA REDDI .—

(a) Yes, Sir.

(b) The authorised shares of Yetikoppaka Sugar Factory have already been allotted in full to the members. It is therefore not possible to admit any more growers into this Co-operative Sugar Factory at present.

SRI B. APPA RAO :—ఈ factory లో share-holders గా చెరుకు ఉత్పత్తిదారులుకాక పైవారే ఎక్కువగా ఉన్నారు. చెరుకు పండించే వారికి share-holders గా ఉండుటకు అవకాశం కల్పించమని, ఆ ప్రాంతంలో

ఉన్న రైతులు Director గారికి, రిజిస్ట్రారుగారికి application లు పెట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకుని వారికి అవకాశం కల్పిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:—Registrar of Co-operative Societies ఈ విషయమై సమగ్రమైన పరిశీలన చేశారు. Society లో కొంతమంది member లున్నప్పుడు, ఎక్కువమంది member లను చేర్చుకోవడం అనేక విషయాలమీద ఆధారపడి ఉంటుంది. నష్టపడేటప్పుడు అందరూ రాజీనామా పెట్టడానికి ప్రయత్నంచేస్తారు. లాభం పొందేటప్పుడు మమ్మల్ని చేర్చుకోండి, మమ్మల్ని చేర్చుకోండని చాలామంది application లు పెడుతూ ఉంటారు. ఇవన్నీ కూడా Registrar of Co-operative Societies చూడవలసియున్నది. ఇప్పుడు అప్పారావుగారు చెప్పినవిషయం విచారణసంఘంవారు సమగ్రంగా పరిశీలన చేయబోతున్నారు.

SRI A. KALESWARA RAO :—ఉయ్యూరు sugar factory లో చాలామంది ఈ చెరకు వేసే రైతులే Shareholders గా ఉండేవారు. చివరకు వాళ్ళందరినీ తీసేశారు. అది కొద్దిమంది ధనికుల చేతులలోకి పోయింది. ప్రతీచోటా కూడా మెంబర్లలో ఇంత proportion రైతులుండి తీరాలి అనేటటువంటి పద్ధతి మీద ప్రభుత్వం general గా ఉత్తరువులుఇస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఉయ్యూరు factory ని గురించి మీరు చెప్పింది ప్రత్యేకంగా depression days లో జరిగిన విషయం. మొట్టమొదట అది co-operative factory గా బయల్దేరింది. తరువాత నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో కొంతలు ఎవరికో mortgage చేసినారు. ఇకమీదట పెట్టబోయేటటువంటి sugar factories లో co-operative పద్ధతి మీదే ఎక్కువగా పెట్టాలని ప్రభుత్వం యొక్క లక్ష్యం. అటువంటి వాటిలో ఇట్టి పరిస్థితులు రావని అనుకుంటున్నాం. తక్కినవన్నీ joint stock companies గా ఉన్నాయి. Co-operative factories విషయంలో మళ్ళీ అటువంటి ప్రమాదం రాకుండా చేయడానికి ప్రభుత్వంవారు ప్రయత్నంచేస్తారు.

SRI V. VISWESWARA RAO :—విచారణ సంఘాన్ని వేశాం, వారు సమాలోచిస్తారని మంత్రిగారు చెప్పారు. విచారణ సఘంవేసి ఎంతకాలం ఐంది? వారింతవరకూ ఎప్పుడైనా కలుసుకున్నారా? ఇటువంటి ప్రధాన సమస్యలను గురించి చర్చించారా?

THE HON. DR. B. GOPALA REDDI :—మొన్న 10-వ తేదీనో, 12 వ తేదీనో Madras లో meet ఐనారు. వారు పర్యటించి ఈ factory లన్నీ చూడబోతున్నారు. వారిని May నెలాఖరులోపల report ఇవ్వమని అడిగాం, ఆలోపలనే ఇస్తారని మేము ఆశిస్తున్నాం.

SRI P. VENKATASUBBAYYA :—ఈ factory లో సభ్యులుగా ఉన్నటువంటివారు తాము పండించేటువంటి చెరకంతా తప్పనిసరిగా ఆ factory కే అమ్మాలనేటటువంటి నిర్బంధం ఏమైనాఉన్నదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అటువంటిదేమీలేదు. అదేవచ్చిన చిక్కు. అది unilateral obligation గా ఉన్నది. ఆ reserved area లో రైతులిచ్చినప్పుడు factory వాళ్ళు తీసుకుని తీరాలి. కాని factory కి కావలసినప్పుడు రైతులు అమ్మవలసిన అవసరంలేదు. బెల్లంధర బాగాఉంటే వాళ్లు బెల్లం చేసుకుంటారు. అందువల్ల ఈ unilateral obligation పద్ధతి మార్చి bilateral గా చెయ్యాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నంచేస్తున్నాం. దీని విషయంలో సంపూర్ణంగా మన కధికారంలేదు. Government of India వారి అధికారానికిలోబడే మనం చేయవలసియుంటుంది.

SRI P. SURYANARAYANA :—ఈ మధ్య కొన్ని co-operative societies మూలంగా sugar factory లు ప్రభుత్వం recommend చేసింది. చాలా కాలమై అమదాలవలసలో ఒక factory కి డబ్బుకట్టారు. దాని విషయం అల్లాఉంచెయ్యడానికి కారణంఏమిటో సెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—మిమ్మల్ని share ధనం వసూలు చెయ్యమన్నారో ఆన్నిలక్షల రూపాయిలు వసూలుచేస్తే తప్పకుండా అమదాలవలసకుకూడా factory వస్తుంది.

SRI P. SURYANARAYANA :—ప్రస్తుతం మూడులక్షల రూపాయిలు వసూలుచేస్తే ప్రభుత్వం registration చేస్తామని చెప్పారు. దానికి సంబంధించిన కాగితాలు ప్రభుత్వం చేతిలోనే ఉన్నాయి. దానికి వెంటనే మీరు Director ను నియమించేటట్లయితే మిగతా సొమ్ము వెంటనే వసూలుచేసి ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయం చాలా కాలంనుంచి నిర్లక్ష్యంచేశారు కనుక ఇప్పుడైనా దాన్ని sanction చేస్తారా ?

THE HON. DR B. GOPALA REDDI :—కొన్నిచోట్ల Director ను ముందుగా వేస్తే కొన్ని చిక్కులు వస్తున్నాయి. కొన్నిచోట్ల Director లను

వెయ్యకపోతే చిక్కులు వస్తున్నాయి. Registrar of Co-operative Societies ఈ విషయాలు గమనించి న్యాయంకలుగజేస్తారని ఆశిస్తున్నాను.

SRI M. NAGI REDDI :—విచారణకమిటీ సభ్యులెవరో మంత్రిగారు చెబుతారా ?

THE HON. DR B. GOPALA REDDI :—ఉన్నారు. ఎవరో మీ పార్టీ వారుకూడా కొందరున్నారు. అదిమాత్రం నాకు తెలుసును.

Telugu Books banned by the Government.

590—

*945 Q.—SRI M. NAGI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

the names of Telugu Books on which there is Government ban now ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

There is no ban at present on any Telugu Book.

Stipends to the students in the Secondary Grade Training School, Gurazala.

591—

*592 Q.—SRI M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of students who studied in the Secondary Grade Training School of Gurazala, Guntur District in 1953-54 and 1954-55 and who have been refused stipends by the Government, and

(b) the reasons for refusing to pay stipends ?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) There were 49 students in the Secondary Grade Junior Section of the Training School at Gurazala during each of the years 1953-54 and 1954-55. One student by name Sri A. Subba Reddi was refused the payment of stipends.

(b) It was considered not desirable to pay him stipends.

[21st March 1956

SRI M. NAGI REDDI :—Stipend ఇవ్వడం desirable కాదన్నారు. కారణం ఏమిటో సెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Stipend ఇవ్వాలా, అక్కర్లేదా అనే విషయంలో సంపూర్ణమైన అధికారం ప్రభుత్వానికి ఉన్నది.

SRI M. NAGI REDDI :—అంతమందికి ఇచ్చినప్పుడు, ఆ ఒక్కరికి ఇవ్వకపోవడానికి కారణాలు ఏమిటి ? ఏ దృష్టితో ప్రభుత్వం ఇవ్వలేదో తెలియచెస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI .—అందరికీఇచ్చి ఏదో ఒక పిల్లవాడికి ఇవ్వలేదంటే ఏదో ప్రత్యేకమైన కారణాలుండాలని గౌరవనీయసభ్యులు విశ్వసించవలసియుంటుంది.

SRI G. YELLAMANDA REDDI :—Stipends ఇచ్చేటప్పుడు సరియైనటువంటి సూత్రాలు అవలంబించడం లేదనీ, అధికార్లు పక్షపాతదృష్టితో ప్రవర్తిస్తున్నారనే విషయం ప్రభుత్వానికేమైనా తెలుసునా ? తెలిస్తే ఇప్పుడైనా దాన్ని చక్కచేయడానికి ప్రయత్నిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇవన్నీ తెలుసుకునే stipends లేకుండా చెయ్యడానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తున్నారు.

SRI M. NAGI REDDI :—మొట్టమొదట stipend ఇస్తారనే condition తో school లో seat వచ్చి చేరినతరువాత కొన్నాళ్లుపోయినతర్వాత stipend ఇవ్వకపోవడంవల్ల ఆ student చాలా ఇబ్బందిపడుతున్నాడనే విషయం ప్రభుత్వం గుర్తించిందా ? ఇప్పటికైనా మళ్ళీ ఇవ్వడానికి ఆలోచిస్తుందా ?

THE HON. Dr. B. GOPALA REDDI ·—stipend ఆశిస్తున్నటువంటి విద్యార్థికి, stipend ఇవ్వకపోతే ఇబ్బందులున్నాయని గవర్నమెంటుకు తెలుసును. కాని ఆ విద్యార్థికూడా సక్రమమైనటువంటి మార్గంలో ఉండడానికి ప్రయత్నంచేయవలసి యుంటుంది.

SRI P. SUNDARAYYA :—సక్రమమైన మార్గం అంటే, ప్రభుత్వం చెప్పిన దానికి దాసోహం అనడమేనా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అవును మరి. ఇచ్చేవారికి అనుకూలంగాలేకుండా, వారి ఇష్టం వచ్చినట్లుగాచేసి, మా నెత్తిన కాళ్లుపెడతాం అంటే ఎవరిస్తారు ?

SRI P. SUNDARAYYA :—ప్రభుత్వవిధానం చాలా స్పష్టంగా చెప్పినందులకు మంత్రిగారికి అభివందనలు తెలియజేస్తున్నాను. Stipend పద్ధతి పూర్తిగా రద్దుచేస్తామంటున్నారు. దాని స్థానే అందరికీ ఉచితంగా విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యతీసుకుంటుందా ?

THE HON. DR B. GOPALA REDDI :—Third Form వరకూ ఉచితంగా విద్యాబోధన చెయ్యడానికి ఆలోచన ఉన్నదని చెప్పాంగదా.

Stipends to the Elementary Grade Teachers in the State.

592—

*644 Q.—SRI P. RAJAGOPAL NAIDU .—Will the Hon. the Chief Minister be pleased to state :

The basis on which stipends are given to the Elementary Grade Teachers in Teacher Training Schools in the State ?

THE HON. DR. B. GOPALA REDDI :—

A copy *of the orders issued by the Government in the matter is placed on the Table of the House.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Schools లోచేరి ఉన్నటువంటి students కైనా ఈ సంవత్సరంవరకైనా stipends ఇచ్చేవిషయం ఏమైనా ఆలోచిస్తారా ?

THE HON DR B. GOPALA REDDI :—ఈ సంవత్సరం ఐపోతుంది కదా ? ఇంకేమిటి ఇచ్చేది ?

SRI D. KONDAIAH CHOWDARY :—Nellore Training College లో కొంతమంది ఆడపిల్లలను admit చేసుకొని ఇంతవరకూ stipends ఇస్తూ, ఇప్పుడు stipend మానేసినందువల్ల వాళ్లు బీదవాళ్లుకాబట్టి చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఇప్పుడిస్తూండేవాళ్ళకుమాత్రం ఈ రెండేళ్లూ continue చేసి కొత్తగా చేర్చుకునేవాళ్ళకు తీసేసినా బాగుంటుంది కాబట్టి ఆ ప్రకారం చేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—అదే ఉద్దేశ్యం. మొదటి సంవత్సరం ఇచ్చినటువంటి వాళ్ళకు, రెండో సంవత్సరంకూడా ఇవ్వాలనే ప్రభుత్వం

* Vide appendix I at page infra.

[21st March 1956

చూస్తున్నది ఈ particular case ఏమో నాకు తెలియదుగాని first year లో చేర్చుకునేటప్పుడు ఇవ్వడంలేదుగాని, first year నుంచి second year కి పోగానే అందరకూ పోయినసంవత్సరం ఇచ్చారు. ఈ Nellore case ప్రత్యేకం ఏమైనా ఉంటే చెప్పండి నేను ఆలోచిస్తాను.

SRI G. YELLAMANDA REDDI :—ఈ Higher Grade Training చదువుతున్న students చాలా బీదవాళ్ళనే ఉద్దేశ్యంతో మొట్టమొదట stipends ఇవ్వడం జరిగింది కొంతకాలం 50%, తరువాత పూర్తిగాలేకుండా ఉండేదానికంటె Higher Grade Training ఉన్నంతకాలం దీన్ని continue చేసి, తరువాత ఎట్లాగూ Higher Grade Training ప్రభుత్వం ఆపెయ్య దలచుకుంది కనుక అప్పుడే ఆపేస్తే బాగుండదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—56 జూలై నాటికి Higher Grade Training ఏదో 3, 4 schools లోతప్ప మిగతా అన్ని schools లోనూ abolish ఐపోతుంది. అక్కడ ఈ Backward classes, Scheduled castes పిల్లలకు ఇవ్వడానికి ప్రయత్నాలున్నవి. తరువాత అది పోయినప్పుడు ఇదీ పోతుంది.

SRI A. BAPINEEDU :—నరసాపురం Training Schools లో కూడా కొంతమందికి ఇవ్వలేదనే complaint ఉన్నది. ఈ సంవత్సరానికి, వాళ్ళ training పూర్తి అయ్యేవరకూ scholarships ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఈమాదిరి ఒక్క నరసాపురమేకాదండి. అన్ని schools లో యున్నది. ప్రత్యేకంగా ఇంతమందికి మాత్రమే ఇస్తామని చెప్పారు. అంతమందికీ ఇచ్చారు. అంతకన్న ఉపరిగా మాకు seat ఇవ్వండి, stipend ఇవ్వనక్కర్లేదని కొంతమంది [illegible]గినమీదట, వాళ్ళకు admission ఇచ్చినారు. వారికిమాత్రం stipend ఇవ్వడంలేదు. అంతే కాని stipend ఇస్తూఉండి మా నెయ్యలేదు.

SRI P. SUNDARAYYA :—Table మీదపెట్టిన కాగితాన్నిబట్టి చూస్తే 55-56 సంవత్సరంనుంచి Higher Grade Training కోసం వచ్చేవారిలో సగంమందికి మాత్రమే stipends ఇస్తామని ఇచ్చేవారిలోకూడా మూడవవంతు లేక సగంమందికి మించకుండా Backward classes కిగాని, Scheduled classes కిగాని సగం మాత్రమే ఇస్తామన్నారు ఇప్పుడు మంత్రిగారు జూలై 1956 నాటికి ఏదో మూడు schools తప్ప మిగిలిన అన్నిటిలో Higher Grade Training కు

admissions ఉండవని చెప్పారు. కాని admit చేసుకునే ఆ మాత్రా, నాలుగు schools లో ఐనా అందరికీ stipends ఇస్తామని చెప్పారు. అయితే ఈ rules మార్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అన్ని సమగ్రంగా ఆలోచించి ఎంత శీఘ్రంగా ఈ stipend లేకుండా చేయడానికి వీలవుతుందో అది తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

SRI P. SUNDARAYYA :—మంత్రిగారు అంత తేలికగా సమాధానం చెప్పకూడదు. ఇక్కడ స్కూల్సులో ప్రవేశించినవారిలో సగంమందికి మాత్రమే stipends ఇస్తామని చెప్పారు అందులో హరిజన విద్యార్థులకు కాని వెనుకబడిన వారికిగాని సగంవరకు ఇవ్వాలని చెప్పారు. 1956 మధ్యనుంచి Higher Grade Training మూడు స్కూల్సులోతప్ప మిగిలినవన్నీ మూసివేస్తాం అని చెప్పారు. రూల్సుప్రకారం మూడుస్కూల్సులో చేరేవారిలో సగంమందికి మాత్రం ఇచ్చేట్లు అందులో సగం హరిజనులకు వెనుకబడినవారికి ఇవ్వాలి. 1956 మధ్యనుంచి private వాళ్లకందరకు ఇస్తాము అన్నారు. ఈ రూల్సు మారితేనేకాని చేయడానికి లేదు. రూల్సుమారుస్తారా అని నేను అడుగుతున్నాను. దీనికి సరిగా సమాధానం చెప్పకుండా stipends ఇవ్వడమే మానివేస్తాము అని మూడుసార్లు మూడు సందర్భాలలో చెప్పడం న్యాయంకాదు

THE HON. DR. B. GOPALA REDDI :—Harijans and Backward classes do not come up to 50 per cent. Supposing they come up to 35 per cent, then the remaining 15 per cent will be from the eligible communities. After giving for all the Backward classes and Harijans, there will be still some vacancies to be filled by eligible communities.

వచ్చే సంవత్సరం నుంచి tribal areas ఉరుదూ స్కూల్సులో higher grade ఉంటుంది. అక్కడ stipends ఇస్తారు.

SRI M. POTURAJU :—హరిజన విద్యార్థులకు ఇదివరకు scholarships ఇచ్చేవారు. కొన్ని చోట్ల ఇస్తున్నారు. కొన్ని చోట్ల ఇవ్వడంలేదని తెలుస్తుంది. అందరికీ ఇవ్వడానికి అవకాశం ఉంటుందా ? కొన్ని చోట్ల మాని వేస్తున్నారా ?

MR. SPEAKER :—వేరే ప్రశ్న వేయండి.

SRI P. VENKATASUBBAYYA :—50% వరకు stipends తగ్గించి అదికూడా Scheduled, and Backward Classes కు ఇచ్చే సందర్భములో

Teachers అందరు Scheduled and Backward classes అవుతారు. అగ్రజాతులు High school కు పోయి ఎక్కువ ఖర్చు చేయడానికి ప్రయత్నిస్తారు. అగ్రజాతివారు teachers కు లాయికీ కాదనా ప్రభుత్వ అభిప్రాయం ?

THE HON. DR B. GOPALA REDDI :—Higher grade వారు ఉండకూడదని దానిని రెండు సంవత్సరాలలో తీసివేయాలని ప్రయత్నం జరుగుతోంది. Secondary grade మాత్రమే ఉండాలని చూస్తున్నాము.

SRI S. VEMAYYA :—స్త్రీ విద్య తక్కువగా ఉన్నది కాబట్టి 50% అనే విధానాన్ని వాళ్లకు లేకుండా exempt చేసి స్త్రీలకు stipend ఇచ్చే విషయం ఆలోచిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Secondary gradeలో స్త్రీలకందరికి stipends ఇవ్వాలని చెబుతున్నాము. Higher grade విషయంలో కాదు

SRI G. YELLAMANDA REDDI :—Higher grade పూర్తిగా రద్దు అవుతే 8 వ standard సంగతి ఏమి అవుతుంది ?

THE HON. DR. B. GOPALA REDDI :—అది ఉండవచ్చును. తెలుగు, లెక్కలు మొదలయినవి చదువుకోవచ్చును. వీరందరికి training కు పోవాలని ఉద్దేశం ఉండక పోవచ్చును. 8th Standard వరకు చదివి వ్యవసాయం చేసుకోవచ్చును.

SRI B. RAMA REDDI :—Stipends ఇచ్చేవారిలో 50% హరిజనులకు కేటాయించి మిగతావి tribal areas లో ఇస్తాము అంటున్నారు. అగ్రజాతి వారిలో అర్హులైనవారు లేరనా ప్రభుత్వ ఉద్దేశం ?

THE HON. DR. B. GOPALA REDDI :—చాలా మంది ఉన్నారు, వాళ్లకు ఇవ్వలేకుండా ఉన్నాము కాబట్టి ఈ పద్ధతి చేయవలసి వచ్చింది.

SRI N. SREENIVASA RAO :—హయ్యరు గ్రేడు చదివినవారిలో ఎక్కువమంది హరిజన, క్రైస్తవ స్త్రీ లున్నారు. వారికి 10 సంవత్సరాల experience ఉన్నది. క్రొత్తగా Secondary grade అయిన వారికంటే మెరుగ్గా బోధించగలరు. 8, 10 సంవత్సరాలు అనుభవం ఉన్న అటువంటివారిని Secondary grade వారితో సమానంగా చేయుడానికి వీలు ఉంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఉన్న వాళ్లకు అపాయం లేదు. వాళ్లను తీసివేయరు. ఇకముందు మాత్రం చేర్చుకోరు.

Andhra Co-operative Spinning Mills at Guntakal.

593—

* 781 Q —SRI P. VENKATASUBBAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the number of spindles being worked at present in the Andhra Co-operative Spinning Mills at Guntakal ,

(b) the number of shifts worked , and

(c) the number of bales of yarn produced on an average per month count-war ?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) 10,600.

(b) 2.

(c) 450 bales of 20's count.

SRI P. VENKATASUBBAYYA :—రెండు shifts పనిచేసే సందర్భంలో working hours ఎంతో పెలవిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA ·—8 గంటలు.

SRI S. NARAYANAPPA :—Guntakal Co-operative Spinning Mill, లో తయారయే నూలు ధరలకు మార్కెట్లలో సర్వసాధారణం గా అమెరికా నుంచి వచ్చే నూలు రేట్లకు తేడా ఉన్నది, నూలు ధరలు తగ్గించ ప్రయత్నిస్తారా?

THE HON. SRI D SANJIVAYYA :—ఈ మిల్లులో తయారయ్యే నూలుకు బయట నూలుకు తేడా ఉన్నది. ఇది చవగ్గా ఉన్నది.

Development of Taluk Head-Quarters Hospital, Tiruvur.

594—

* 958 Q.—SRI V. VISVESWARA RAO :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Government received any representation recently from the public of Tiruvur regarding the development of Taluk Head-Quarters Hospital ; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI A. B NAGESWARA RAO :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Negotiations with Madras Government on Boundary Questions.

595—

* 219 Q.—SRI B. RAMAKRISHNA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

The stage at which the negotiations with the Madras Government regarding the Boundary questions are at present ?

THE HON DR. B. GOPALA REDDI :—

The matter is still under correspondence with the Government of Madras.

Boundary Commission to decide the Southern Boundary.

596—

* 965 Q.—SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state :

Whether the Government requested the Centre to appoint a Boundary Commission to decide the Southern Boundary i.e., between Andhra and Madras ?

THE HON. DR B. GOPALA REDDI :—

No specific request was made by this Government to the Centre for the appointment of a Boundary Commission. But this Government agreed with the Madras Government regarding the need for a Boundary Commission and suggested to the Government of India that the question of border adjustments should be examined only after the major changes in the set up of States is determined.

SRI A. KALESWARA RAO :—States Re-organisation Act ప్రకారం ఒక Zonal council ఆంధ్ర, మద్రాసు, కన్నడ. కేరళ కలిసి ఏర్పడుతున్నప్పుడు ఈ లోపల తొందరపడకుండా zonal council దగ్గర తమిళుల

21st March 1956]

తోను, కర్నాటకులతోను మనకు రావలసిన భాగాలను గురించి సమగ్రంగా విచారణ చేయించి మన న్యాయమైన హక్కులు పొందడం సరిఏమో, అంతవరకు correspondence చేసి కొన్ని నెలలే కొబట్టి ఆగితే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇదీనలనే S. R. C. రిపోర్టు వచ్చింది. తొందరపడి ఏమి చెయ్యడంలేదు. Zonal Council ఏర్పడిన తరువాత ఇవన్నీ క్రమేణా చూసుకోవచ్చునని ప్రభుత్వంవారు అనుకుంటున్నారు.

SRI P. SUNDARAYYA :—S.R.C. చట్టం క్రింద రాబోయే Zonal Councils నిరర్ధకం కొబట్టి ఏ సమస్యను పరిష్కరించలేవు కొబట్టి ఈ ప్రభుత్వమే మద్రాసు ప్రభుత్వంతో గ్రామాలవారీగా ఒక ఒడంబడికకువస్తే భారతదేశానికంతకు ప్రాతిపదికగా ఉంటుంది కొబట్టి మద్రాసు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ ప్రశ్న ప్రాతిపదికతో మేము ఏకీభవించడంలేదు. ఈ Zonal Councils సదుపయోగం చేసుకుని వీటి ద్వారా border adjustments employment arrangements, educational facilities సరిచేసుకోవచ్చు ననే భావిస్తున్నాం. పుట్టుకముందే నిరర్ధకం అని judgment చెప్పి చంపివేయడం సరిలేదు.

Sri P. NARASIMHAPPA RAO :— Northern boundary గురించి ఏమి ఆలోచించారో చెబుతారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయమై S.R.C. వారే కాకుండా ఒరిస్సా Chief Minister గారితో చెప్పాము. అందరు కలిసి ఆలోచించాలని అనుకున్నాము. తరువాత పూరీలో గందరగోళం జరిగింది. సరిఅయిన వాతావరణంకోసం అపేక్షిస్తున్నాము.

SRI D. KONDAIAH CHOWDARY :—ముఖ్యమంత్రిగారు రామకృష్ణరెడ్డిగారి ప్రశ్నకు సరియైన సమాధానం చెప్పలేదు. సంభాషణలు ఏ ఘట్టంలో ఉన్నాయని అడిగితే సంభాషణలు జరుగుతున్నాయి అని చెబితే అర్ధం ఏమిటి ? ఏ stage లో ఉన్నాయో చెప్పాలని అడిగింది.

THE HON. Dr. B. GOPALA REDDI :—S.R.C. చట్టం వచ్చేవరకు major adjustments అయ్యేవరకు minor adjustments గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం లేదనే stage లో ఉన్నాయి.

[21st March 1956

SRI S. VEMAYYA :—లోగడ మన ప్రభుత్వము మద్రాసు ప్రభుత్వంతో ఆలోచించారు. ఎంతవరకు వచ్చి ఆగిపోయిందో తెలుసుకోవచ్చునా?

THE HON. DR. B. GOPALA REDDI :—హోసూరి దగ్గరకువచ్చి ఆగిపోయింది.

SRI N. VENKAIAH :—దక్షిణ సరిహద్దుల విషయంలో జనాభావారి రిపోర్టుకు, గ్రామాలవారి రిపోర్టుకు చాలా తేడా ఉంది, కాబట్టి మరోమారు వాటిని పరిశీలించి తగిన మార్పులు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ question మళ్ళీ పరిశీలనకు తీసుకొన్నప్పుడు ఇటువంటి వ్యత్యాసాలేమున్నాయో, ఎందుకున్నాయో అవన్నీకూడా విచారించవచ్చు.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, సుందరయ్యగారు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు జోనల్ కౌన్సిల్సు గురించిన భాగమునకు సమాధానం చెప్పారు. గ్రామ ప్రాతిపదికగా మద్రాసు ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం రెండూ సంప్రదింపులద్వారా సరిహద్దుల సమస్యను పరిష్కారం చేసుకుంటే బాగుంటుందికదా అని సుందరయ్యగారు ప్రశ్న వేశారు. అదే ప్రకారం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? ఇప్పుడు సమస్య సంప్రదింపులద్వారా పరిష్కారం కాదని ఆంధ్ర ప్రభుత్వం ఏమైనా అభిప్రాయ పడిందా? లేదా మద్రాసు ప్రభుత్వం అభిప్రాయ పడిందా?

THE HON. DR. B. GOPALA REDDI:—ఈ S. R. C. వాళ్లు, ఒక తాలూకాను ప్రాతిపదికగా తీసుకొన్నారు. ఇప్పుడు సుందరయ్యగారు చెప్పేవది గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకోమని ఈ విషయం కొంచెం పెద్దవిషయం. Higher quarters లో decide కావలసిన విషయం. ఇది కేవలం ఒకరు అంగీకరించడం, మరొకరు అంగీకరించక పోవడం కాదు. కాబట్టి ఈ విషయం కొంచెం జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నది.

SRI P. SUNDARAYYA :—ఇదివరకే మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వం గ్రామాలు ప్రాతిపదికగా తీసుకొని సరిహద్దు నిర్ణయించుకోవడానికి ఒక అంగీకారానికి వచ్చాయని, ఆ అంగీకారానికి కేంద్రప్రభుత్వం వ్యతిరేకించకుండా "మీరు ఆ రకంగా అంగీకరిస్తే మేముకూడా అంగీకరిస్తాం" అన్నట్లు తెలిసింది. అందుచేత ఈ సంప్రదింపులు పూర్తిగా సాగించి జయప్రదము చేసేదానికి మరికొంత కాలం పట్టితే పట్టవచ్చునుగానీ ఈ ప్రాతిపదిక పనికిరానట్లుగా, కేంద్రప్రభుత్వం

అడ్డువస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పేదాంట్లో ధ్వనిస్తోంది అటువంటిధ్వని వచ్చే దానికి ఏమైనా ఆధారాలున్నాయా లేకుంటే ఆలోచనా పథకంలో వచ్చిందో తెలియజేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—మద్రాసుప్రభుత్వం ఆంధ్రప్రభుత్వం మొదట చర్చలకు, సంప్రదింపులకు గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకొన్నాం. కానీ నాకు తెలిసినంతవరకు నా సంభాషణలో Pandit Nehruతో గానీ లేకుంటే Congress President శ్రీ ఢేబర్ గారుతోకూడా మాట్లాడినప్పుడు ఇక్కడ మేము తాలూకాను ప్రాతిపదికగా తీసుకొంటున్నాం అని చెప్పినట్లు గుర్తు లేదు. తర్వాత 70% ఉంటేనేగాని status quo ను disturb చేయకూడదు అనేటటువంటి మాదిరిగా కేంద్రంవారు చెప్తున్నారు. అది వ్రాతమూలకంగా ఉన్నదో లేదో, రిపోర్టులో ఏమన్నాఉందో తెలియదు. బహుశా తాలూకానే వాళ్లు తీసుకొంటున్నట్లు నాకు తెలుస్తుంది. కాబట్టి ఈ విషయంఅంతా కొంచెం జాగ్రత్తగా పరిశీలన చేయవలసియున్నది.

SRI P. SUNDARAYYA :—కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి S.R.C. బిల్లులోగానీ ప్రకటనలోగానీ తాలూకాను ప్రాతిపదికగా తీసుకొంటామనిఅన్నట్లుగా కన్పించడంలేదు. మంత్రిగారేమైనా చెప్పిఉండవచ్చును. ప్రాతిపదికలోగానీ, బిల్లులోగానీ, రిపోర్టులోగానీ ఎక్కడగానీ తాలూకాను ప్రాతిపదికగా తీసుకో లేదు. షెంకోట విషయంలో తాలూకాను రెండుగా విభజించారనీ అదేరకంగా కొన్ని కొన్ని తాలూకాలు మెజారిటీ ఉన్నప్పటికీ తాలూకా కారణాలుకాక, ఇతర కారణాలు తీసుకొన్నారని, బెంగాలు బీహారు సరిహద్దు సమస్యవచ్చినప్పుడు తాలూకాలు ప్రాతిపదికగా కాకుండా ఫిర్కాలను తీసుకొన్నారనే సంగతి మంత్రి గారికి తెలిసేఉంటుంది. ఆ దృష్టితో చూచినప్పుడు తాలూకానే ప్రాతిపదికగా తీసుకొని సరిహద్దులను నిర్ణయించాలనేది ఇంతవరకు కేంద్రప్రభుత్వంయొక్క నిర్దుష్టమైన విధానంమాత్రం కాదనేసంగతిని మన ప్రభుత్వం గుర్తింస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇప్పుడు సుందరయ్యగారు చెప్పిందంతాకూడా exceptions to general rule. That taluk should be the unit అని షెంకోటలో చేసినారంటే, షెంకోట విషయమువేరు. అక్కడ పర్వతాలున్నవి. పర్వతాలకా వైపునున్నట్టి షెంకోటాతాలూకును కేరళకు ఇచ్చారు. ఈ వైపునున్న దానిని మద్రాసుకు ఇచ్చారు. కాబట్టి అవన్నీ కూడా ప్రత్యేకమైనటువంటి పరిస్థితులలో చేయవలసివచ్చింది. General ruleగా తాలూకానే వాళ్లు తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

[21st March 1956

SRI A. KALESWARA RAO :—ఈ S.R.C బిల్లులో జోనలు కమిటీలు ప్రత్యేకంగా సరిహద్దువివాదాలన్నిటినీ settle చేస్తాయి అని స్పష్టంగా చెప్పి ఉన్నప్పుడు, వాళ్లకు అధికారం లేదనుకోవడం సరిఅయిన పద్ధతికాదు. రెండవది, peaceful settlements ద్వారా Zonal Councils కు సంబంధం లేకుండా, ఉత్తర సరిహద్దు విషయంలోమాత్రం మన గవర్నమెంటు అవతల ఒరిస్సాగవర్నమెంటుతో, మధ్యప్రదేశ్ గవర్నమెంటుతో మహారాష్ట్ర గవర్నమెంటుతో, సరిహద్దు సమస్యల విషయమై ఒకపరిష్కారానికి రావడానికి అందుకు Boundary commissions ను ఏర్పాటుచేయడానికి, ఈ బిల్లులో Provision ఉన్నట్లు కనబడుతోంది. ఇది నిజమేనా ? ఆ సందర్భంలో ఈ చర్చఅంతా ప్రస్తుతం నిరుపయోగమేమో ?

THE HON. DR. B. GOPALA REDDI :—ప్రకృతిలో ఏదీ నిరుపయోగంకాదు. దేనియొక్క ఉపయోగం దానికుంటుంది. 24-వ తేది నాడుఒరిస్సా ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వస్తారు. వారు ఆదోనికిపోయి శ్రీ వినోబాభావేగారిని చూడబోతున్నారు. అట్టి సందర్భంలో ఎవరైనా, ప్రభుత్వం తరఫునకానీ, శాసనసభతరఫునకానీ Parlakimidi వగైరా విషయాలలో చర్చించటానికి వీలుందేమో కనుక్కోవచ్చును. రేపు 24 వ తేదీనాడే వారు ఇక్కడకు రాబోతున్నారు. అప్పుడుకూడా చూస్తాం.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—S. R. C. బిల్లులో Introductory chapter, 9 వ పేరాలో Boundary commissions వేస్తామని అన్నారు. అది వీటినిగురించి చర్చచేస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అది బిల్లు వచ్చినప్పుడు చర్చిద్దాము.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా ! ఒరిస్సాప్రధాన మంత్రిగారు మన రాష్ట్రానికి వస్తున్నారని మంత్రిగారు చెప్పారు. 100 కి 90 మంది తెలుగు ప్రజలు పర్లాకిమిడి తాలూకాలోను, గుణపురంలోను రాయఘడలోను ఉన్నారు. ప్రభుత్వం అతిశ్రద్ధతోను అతిపట్టుదలతోను ఆప్రాంతాలు మనకువచ్చేటట్టు పూనుకొంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇంతకుముందు ప్రభుత్వం వారు పట్టుదలతోనో, లేకుంటే ఉత్సాహంతోనో చేసినపనులన్నీ ఇప్పటివరకు నిష్ఫలములైనవి. తర్వాత ఇంకొకసారి ప్రయత్నంచేసి ఏమి అవుతుందో చూస్తాం.

21st March 1956]

SRI. K. VIJAYA BHASKARA REDDI :—అధ్యక్షా! ముఖ్య మంత్రిగారు ఢిల్లీలో ప్రధానమంత్రి ఇతరులతో సంప్రదించినప్పుడు కనీసం 70% అయినా జనాభా ఉంటేతప్ప status quo maintain చేయాలని అన్నారు. ఆ విధంగా అయితే S. R. C. రిపోర్టులో బళ్లారి ఇతరప్రాంతాలు, మనకే ఉండాల్సింది, కానీ మైసూరు ప్రాంతంలో చేర్చారు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకొంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అక్కడ చూస్తే 70% లేదు. S. R. C. ఏమి రిపోర్టు చేసినారనే point కాదు. గద్వాలా, అలంపూరు తాలూకాలను విభజించినప్పుడు 'at least clear majority' ఉంటేనేకాని status quo ను disturb చేయబోతున్నారు. ఇక్కడ status quo ఏమిటి ? Bellary is with Mysore, to disturb it we must establish 70% majority on our side.

SRI K. VIJAYA BHASKARA REDDI :—Status quo అంటే ఇంతకు ముందున్నట్లా ? లేక S. R. C. రిపోర్టు ప్రకారం status quo maintain చేయడమా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Status quo అంటే ఈ దినానికి ముందట ఏదున్నదో అది, అదెప్పుడో ఆంధ్రరాష్ట్రం ఏర్పడక మునుపున్నది కాదు.

SRI S. VEMAYYA :—నేను మద్రాసు, మన రాష్ట్ర ప్రభుత్వ సంప్రదింపులు ఎంతవరకు వచ్చాయి అంటే మంత్రిగారు సరిఅయిన జవాబు చెప్పలేదు. సంప్రదింపుల నివేదిక ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా ? దాని నేమైనా ప్రకటిస్తారా ?

THE HON. DR B. GOPALA REDDI :—అవిఅన్నీ చాలా delicate position లో ఉన్నవి కాబట్టి ఇప్పుడేమి చేయటానికి వీలులేదు

SRI N. VENKAIAH :—ఇప్పుడు సరిహద్దుల విషయమై నిర్ణయాలు జరగటం ఫజలాలీ సిఫారసుల ప్రాతిపదికా ? భాషాజనసంఖ్య ప్రాతిపదికా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఫజలాలీకమిషన్ రిపోర్టు పని అయిపోయింది. ఇప్పుడు Government of India వారు దానిమీద ఒక నిర్ణయం చేసినారు. అది ఒకబిల్లుగా publish చేసినారు. కాబట్టి ఇకను ఫజలాలీ

కమిషన్ రిపోర్టుఅనడం ఏమీలేదు. Government of India యొక్క నిర్ణయం ప్రకారం చేసుకోవాల్సి ఉన్నది. ఆ నిర్ణయంలో ఇటువంటి విషయాలు ఇంతవరకూ ఏమీలేవు కాబట్టి ఇప్పుడు భాషావిషయంగానే చేసుకోవలని ఉంటుందనుకుంటాను.

Regional boards to advise Government on the utilisation of proceeds of the Salt Cess.

597—

* 914 Q —SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the number of regional boards constituted in the State now to advise Government on the utilisation of proceeds of the Salt Cess , and

(b) the names of the official and non-officials on those boards ?

THE HON SRI D. SANJIVAYYA :—

(a) There is only one regional Salt Board for Andhra constituted by the Government of India.

(b) The members of the Andhra Regional Salt Board are :

(1) The Salt Commissioner (Chairman).

(2) The Director of Industries and Commerce, Andhra.

(3) Sri R. Satyanarayana Rao, General Secretary, Srikrishna Salt Workers Union, Nunabarti—Central Government representative.

(4) Sri B. G. M. A. Narasinga Rao, President, Balacheruvu Salt Workers' Union, Visakhapatnam—State Government representative.

(5) Sri A. Suryanarayana Murthy, Madras and Andhra Provincial Salt Industrialists' Association, Madras.

(6) Sri Rednam Dharma Rao Naidu, Managing Director, Messrs Gurunath and Appa Rao Limited, Naupada.

(7) Sri Alluri Satyanarayana Raju, M.P..

(8) Sri B. Ramachandra Reddy, M.P., and

(9) Deputy Salt Commissioner, Madras (Secretary).

21st March 1956]

SRI S. VEMAYYA :—మన రాష్ట్రానికి యీ ఉప్పువల్ల ఎంత cess మొత్తం వస్తున్నదో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—మన రాష్ట్రానికి 6 Lakhs annually వస్తున్నది.

SRI G. YELLAMANDA REDDI :—ఈ కమిటీలో Communist పార్టీకి సంబంధించినవారు M.P లు వున్నప్పటికీ ఎవరూ లేరు ఎందుచేత ?

THE HON. SRI D. SANJIVAYYA :—socialist లుకూడా ఎవరూ ఉన్నట్టుగా కనపించదు. పార్టీవారిగా representation లేదు.

SRI P. NARASIMHAPPA RAO :—Independents కూడా ఎవరూ లేరండి.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, పార్టీలవారిగా వేయ లేదని అన్నారు. ఈ కమిటీలు వేసినప్పుడు కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నట్టి సత్య నారాయణ రాజుగారున్నారు. Independents కు సంబంధించిన రామచంద్ర రెడ్డి గారున్నారు. వారు ఏది అడిగినప్పటికీకూడా కమ్యూనిస్టులుండి వాళ్లులేకుండా వుంటే అర్థంచేసుకునేవాళ్ళం. వాళ్లు లేనప్పుడు అడిగితే కమిటీలు మేము ఆరకంగా చేయడంలేదని సమాధానం చెప్పడం మామూలయిపోయింది. ఇకనైనా జాగ్రత్తలు తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—అది Government of India వారు constitute చేసినది. తరువాత 1,2 పార్లమెంటుమెంబర్లు ఉండా లనుకున్నారు వేశారుగాని ఫలానావారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ President ఉండాలనో యింకో ఆయన ఉండాలనే ఉద్దేశ్యముతో వేసినటువంటిదికాదు.

SRI S. VEMAYYA :—ఇప్పుడు మనకు వచ్చినటువంటు 6 లక్షల cess దేనికి వుపయోగించారు? ఇకమీదట దేనికి ఉపయోగించబడుతుంది ?

THE HON. SRI D. SANJIVAYYA :—Research Laboratory లు Model salt farms ఏర్పాటు చేయడానికి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ కమిటీ Central Government వేసినదని చెప్పారు. State Government ను కలవా చేసివేసినదా ? అడగకుండా వేసినదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—State Government ను formal గా అడుగుతారు.

[21st March 1956

SRI A. C. SUBBA REDDI :—Model salt farms ఎక్కడెక్కడ పెట్టబోతున్నారు ?

THE HON. SRI D. SANJIVAYYA :—Laboratory శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు model farms చిన్న గంజాం, భవానపాడు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Central Government సలహా అడిగినప్పుడు మన State Government పేర్లు recommend చేసినప్పుడు opposition వారి పేర్లుకూడా దాంట్లో recommend చేసినదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

SRI P. VENKATASUBBAYYA :—ఈ బోర్డులో వున్నటువంటి సభ్యులలో ఉత్పత్తిదారుల పరంగా ఎంతమంది ఉన్నారు ? వినియోగదారుల పరంగా ఎంతమంది వున్నారు ?

THE HON. SRI D. SANJIVAYYA :—వీళ్ళంతా ఉత్పత్తిదార్లే కదండీ. Salt Industrialist Association తరపున Managing Director గురునాథ & అప్పారావు లిమిటెడ్ నాపడా.

MR. SPEAKER :—అందరూ వినియోగదార్లే.

SRI A. C. SUBBA REDDI :—Salt consumers తరపున ఎవరూ లేరండీ.

THE HON. SRI D. SANJIVAYYA :—అక్కడున్న వాళ్ళంతా ఉప్పు తింటారనుకొంటాను.

Sri P. GUNNAYYA :—అధ్యక్షా, ఈ కమిటీలలో పెద్దపెద్ద M.L.A.ల పేర్లేగాని చిన్నచిన్న పేర్లులేవు. కాబట్టి చిన్నచిన్న M.L.A.ల పేర్లు వేస్తారా?

MR. SPEAKER :—మీపేరు వేయుమనా మీ అభిప్రాయం?

THE HON. SRI D. SANJIVAYYA :—ఆలోచిస్తామండి.

SRI N. SRINIVASA RAO :—అధ్యక్షా, ప్రశ్నకాదు. మేమంతా చేయెత్తిన తరువాత మీరు పిలిచిన తరువాత mike దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నాం. Honourable Member శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాత్రం ముందు mike దగ్గరకువచ్చి తరువాత వేలు చూపించడం 30 సార్లు నేను చూచాను.

21st March 1956]

MR. SPEAKER :—ప్రశ్న వేయండి.

SRI D. KONDAIAH CHOWDARY :—Model Salt Farms పెడతానన్నారు. కందుకూరు తాలూకాలో పాకాల అనే చోట ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ model farms పెట్టడానికి యిక ముందయినా ప్రయత్నం చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA :—చేస్తాం.

SRI S. VEMAYYA :—ఈ 6 లక్షల ధనంలో నుండి ఉప్పునుండి చేసి నటువంటి రైతులకు subsidy యిచ్చి encourage చేసేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—అటువంటి ఆలోచన ఇప్పుడు లేదు. Model Research Laboratory లు ఉత్పత్తిదారుల కుపయోగపడతాయని ఆశిస్తున్నాను.

Number of cattle affected by Black Quarter disease.

598—

* 534 Q.—SRI M. RAJARAM :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of cattle affected by Black Quarter disease (జబ్బు వాపు) during the year 1954-55 in Anantapur District ; and

(b) the number of animals cured from the disease ?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) There were 485 cases of attacks of Black-quarter disease during the year 1954-55 in the District of Anantapur.

(b) The No. of cases cured was 20.

SRI M. RAJARAM :—అధ్యక్షా, ఈ రోగాలు పశువులకు కలిగేదానివల్ల రైతులు పల్లెలనుండి ప్రభుత్వానికి అనేక దఫాలు మనవి చేసుకొన్నప్పటికీ ప్రభుత్వోద్యోగస్తులు చాలా ఆలస్యంగా వస్తున్నారు. వచ్చిన జబ్బు తరువాత ఆసుపత్రిలో మందులు లేనందువల్ల పశువులు చనిపోతున్నాయి: రైతులు కష్టపడుతున్నారు. ఈ ఆలస్యం లేకుండా ప్రయత్నం చేస్తారా? ఆసుపత్రులలో మందులు తగినంతగా యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

[21st March 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ ప్రత్యేకమైనటువంటి జబ్బుకు మందు తీసుకునే లోపలనే పశువులు చచ్చిపోవడం తటస్థిస్తున్నది. అందు వల్ల పశువులు ఎక్కువగా చనిపోయినా యనుకొంటున్నాను.

SRI CHIDAMBARA REDDI :—అధ్యక్షా, ఇది జబ్బువాపా, చొప్ప వాపా అర్థంకావడంలేదు. ఇది కేవలం లేత దూడలకు, వయస్సులో నున్న గొత్తెలకు వస్తున్నది. ఇచ్చినటువంటి అంకెలు 1954-55 కు యిచ్చారు. 1955-56 లో దాదాపు 3 వేల పశువులు చనిపోయినాయని జిల్లా అధికారినుంచి తెలుసుకున్నారు. ఇది కేవలం పశుగణానికి పెద్ద దెబ్బ తీస్తున్నది. Preventive methods ఏమయినా వుంటే ఆచరణలో పెట్టడానికి ప్రయత్నంచేస్తుందా ప్రభుత్వం ?

THE HON DR B GOPALA REDDI :—

There is at present no cure for the disease and there is no effective vaccine to prevent the disease by conferring long and substantial immunity.

ఇంతవరకు డాక్టర్లు సరైనటువంటి రోగ నివారణ కనిపెట్టలేకుండా వున్నారు ఇంకా చాలాకాలం Research చేయవలసిన ప్రమేయం వున్నది

SRI P SREERAMULU :—పెన్సిలిన్ మాదిరి పశువులకు కూడ ఏదైనా కనిపెట్టబడిందా?

THE HON Dr. B GOPALA REDDI :—నాకు తెలిసినంతవరకు లేదింకా.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, మనకు Institute of preventive Medicine అనేదిలేదు కనీసం మద్రాసు రాష్ట్రంలో దీనికి research చేస్తున్నారా ? ఏదయినా report వచ్చిందా ?

THE HON. Dr. B GOPALA REDDI :—బొంబాయిలో గాని అమెరికాలోగాని మరెక్కడ research చేసిన తోడనే అన్ని దేశాలకూవస్తుంది. ప్రపంచంలో యింకా కనిపెట్టలేదనిపిస్తున్నది

SRI P. NARASIMHAPPA RAO :—ఈ Veterinary Surgeons ను ప్రతి తాలూకా headquarters లో ఏర్పాటు చేయమని కోరుతున్నాను. Town Officers వుండడం బాగులేదు ప్రతి తాలూకా headquarters లో యీ Veterinary Surgeons ను ప్రధాన మంత్రిగారు ఏర్పాటు చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI .—ఈ విషయంలో ఆలోచించి కొంత ప్రయత్నం చేస్తున్నారు. Touring billets అని తిరుగుతూ

21st March 1956]

వుంటాయి Permanent additional staff యిచ్చి తాలూకా head-quarters లో ఉండేటట్టుగా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది

SRI S. NARAYANAPPA :—అనంతపురం జిల్లాలో జబ్బు వాపువల్ల బాధపడిన 20 పశువులు మాత్రం బాగుచేసినట్టు చెప్పినారు ఏ ప్రాంతంలో ఈ రోగం వ్యాప్తి అయినది ? ఇది అధికారుల ఆ శ్రద్ధవల్లనా లేక సకాలంలో చర్య తీసుకొనజాలని కారణం వల్లనా ?

THE HON. DR B. GOPALA REDDI :—దానికి మందులేదని చెప్పారండి

SRI S. NARAYANAPPA .—ఏఏ ప్రాంతములలో నండీ!

THE HON DR B. GOPALA REDDI :—అనంతపురం జిల్లాలో ఒక సంవత్సరంకోసం అడిగిన ప్రశ్న ఇతర ప్రాంతముల వివరాలు కావాలంటే వేరే ప్రశ్న అడిగితే జవాబు చెబుతాను

SRI A. C. SUBBA REDDI :—అధ్యక్షా, మంత్రిగారు జబ్బువాపుకు మందులేదన్నారు. ప్రివెంటివ్ మెడిసిన్ ఉన్నదని నాకు తెలుసు. దానిని మద్రాసునుంచి import చేస్తున్నారు. అది మనకు సరియైన time లో చేరడము లేదు తొలకరి ప్రారంభము అయి, కొత్తగడ్డిపెట్టిన తరువాత అది పశువులు మేస్తే ఈ జబ్బు వస్తుంటుంది. మద్రాసునుంచి ఈ ప్రివెంటివ్ మెడిసిన్, ఇంజక్షనలు తెచ్చుకునేదానికి ప్రయత్నముచేస్తే, ఈ వ్యాధులురాకుండా మనం నివారించుకో వచ్చును. దాని విషయంలో ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

THE HON. DR. B GOPALA REDDI :—దానికి సరియైన తెలుగుమాట జబ్బువాపు కాదు. జబ్బుకు ఈ మందు ఉన్నదో లేదో చూడవలసిఉన్నది. ఉంటే తప్పకుండా దానిని తెప్పించడానికి ప్రయత్నంచేస్తాము. అసలు జబ్బువచ్చిన 1, 2 దినములలోనే ఆ పశువులు చచ్చిపోతున్నాయి.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈ జబ్బును నివారించడానికి సాధ్యముకాదని రిపోర్టులలోమాత్రం వ్రాయవచ్చును. ఇతర రాష్ట్రములలోగాని, ఇతర దేశములలోగాని ఈ జబ్బు విపరీతంగా ఉన్నదా ? లేదా ? అని లెక్కలు ఏమైనా పరిగణించారా ? లేదా ? అట్లా కానిచో ఏ ఆధారంగా ఈ జబ్బుకు మందులేదని నిర్ణయానికి రాగలిగారు ? 20 కేసులకుమాత్రమే చికిత్స చేయగలిగాము అన్నారు మందులు ఇవ్వకపోయినాకూడా, ఈ 20 కేసులు నయమైనాయి అన్నమాట దానిని నయముచేయడానికి మందులు లేనప్పుడు ఇక ఆ డిపార్టుమెంటు ఉండవలసిన అవసరము ఏమి ఉన్నది ?

[21st March 1956

THE HON. Dr. B. GOPALA REDDI :—ఆ జబ్బురావడంలోనే 1, 2 రోజులలో అవి చచ్చిపోతున్నాయి Initial stages లో మందులువేస్తే బ్రతుకుతుందేమో Effective vaccine ను ఇంకా కనిపెట్టలేదు

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, Initial stage లో మందులు ఇస్తే బ్రతకడానికి అవకాశము ఉన్నదని చెబుతున్నారు Initial stages లో బ్రతికినవి 20 పశువులున్నాయి మొత్తం 60 పశువులకు ఆజబ్బు వచ్చింది ఆ విధంగానే initial stages లో మందులు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటారా ?

THE HON. Dr. B GOPALA REDDI :—ప్లానింగ్ రిపోర్టుమీద చర్చించుకునేప్పుడు ఇవన్నీ చర్చించుకుంటాము

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా general discussion లో ఒకపర్యాయము పశువుల వ్యాధులనుగురించి చర్చించడము జరిగింది డిమాండ్సులో చర్చించుకోవచ్చును అనుకొన్నాము అదీ సాధ్యముకాకపోవచ్చును. కనీసం ప్రశ్నల సమయములో అయినా మంత్రిగారు సమాధానము చెప్పవలసి ఉన్నది ప్లానింగు మీద ఇంకా చాలా సమస్యలు చర్చించుకోవలసి ఉంటుంది అప్పుడు దీనిని చర్చించుటకు సాధ్యముకాదు కనీసం దానినిగురించి వెంటనే సమాధానము చెప్పక పోయినప్పటికీకూడా, దీనిని సీరియస్‌గా ఆలోచించి తగినచర్యలు తీసుకొనేదానికి ప్రయత్నం చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను

THE HON. Dr. B GOPALA REDDI :—ఇది 2, 3 సంవత్సరములుగా ఈ జిల్లాలో ఉన్నది కాబట్టి డిపార్టుమెంటువారు దీనినిగురించి బాగా తీవ్రంగా ఆలోచించినారు దానికి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నము చేస్తున్నారు ఇంకా ఏమి చేయడానికి వీలవుతుందో ఆలోచించి అంతాచేస్తాము అంతేకాని ఇంకా డీ-ఆర్గనైజ్ చేయడము ఎక్కువ ఆస్పత్రులను కట్టాలి, డాక్టరు 24 గంటల లోపల జబ్బీ పశువు దగ్గరకు పోవాలంటే అది చాలా పెద్ద విషయము దానిని గురించి ఆలోచిస్తాము

SRI G. NARASIMHA MURTHY:—అధ్యక్షా, ఈ జబ్బు వాపు చాల ప్రమాదకరమైనదనీ, దానిని నివారించడానికి తగిన మందులు యింతవరకు లేవని ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఈ జబ్బునే కొన్ని ప్రాంతములలో పులిమీద అంటారు. ఈ జబ్బువచ్చిన 10 నిమిషములలోనే పశువులు చనిపోయే ప్రమాదము కూడ ఉన్నది. దీనికి అక్కడక్కడ Native వైద్యం చేస్తున్నారు. వాపు వచ్చినచోట, కాల్చి వెచ్చ చేస్తారు. అది తగ్గుతుంది అందుచేత అటువంటి ఏరా

టులు చేయడానికి ప్రతి ప్రాంతానికి ఇటువంటి వైద్యం తెలిసిన వారిని ప్రభుత్వం వారు నియమిస్తే బాగుంటుదని నాఅభిప్రాయము. అలా ఏర్పాటు ఏమైనా చేస్తారా?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ దేశీయ వైద్యమును ప్రోత్సహించడానికి కొంత కాలము క్రింద ప్రభుత్వము కొంత గ్రాంటు ఇచ్చింది. ఈ విషయంలో ఇంకా సరియైనమందు ఉన్నదో లేదో కనుగొని, ఇటువంటి వాటిని ప్రోత్సహించడానికి ప్రయత్నము చేస్తాము.

SRI M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా ఈ జబ్బుకు, పేడనీళ్లలో మరుగబెట్టి, అందులో సోపు కలిపి వేసినట్లయితే ఆ పశువులు బ్రతకడానికి అవకాశము ఉన్నది ఇటువంటి వైద్యము మేము చేశాముకూడా. ఆ విధంగా పాడిపంటలు మాస పత్రికలో ప్రచురించడానికి మీ డిపార్టుమెంటుద్వారా ప్రయత్నము చేస్తారా ?

THE HON. Dr B GOPALA REDDI :—మీరు ఇచ్చిన సలహా చాలా అమూల్యమైనది గౌరవ సభ్యులు దయచేసి చిన్న వ్యాసం వ్రాసి ఇస్తే పాడిపంటలలో అందరికీ తెలిసేటట్లుగా ప్రచురిస్తాము.

SRI N. P. CHENGALRAYA NAIDU :—అధ్యక్షా, ఈ వ్యాధి వచ్చిన పశువులకు రక్తము అంతా చెడిపోయి, 2, 3 గంటలలోనే చనిపోతాయి దీనికి ముఖ్య మంత్రిగారు వైద్యము చేసేందుకు వీలుకాదన్నారు తెనాలి తాలూకాలో ఏడెళ్ల శ్రీరాములు అనే ఆయన పశువైద్య గ్రంథం ఒకటి వ్రాసినారు అందులో ఈ వ్యాధికి మందు ఉన్నది ఆ మందు ఉపయోగిస్తే చాలా పశువులు బ్రతికినాయి. అందువల్ల వారి సలహా ప్రకారము వెటర్నరీ డిపార్టుమెంటు వారికి కూడా ఆ మందును సప్లయిచేసి గ్రామాలకు పంపి ఏర్పాట్లు చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—వారి వైద్యం ఎక్కడెక్కడ ప్రభావములో ఉన్నది ఆ ప్రాంతంలో ఎన్ని పసువులకు ఈ జబ్బు వచ్చింది, ఎన్నింటికి నయమైనది, ఆ మందు ఏమిటి అని దర్యాప్తు చేసి చూస్తాము. అయితే గుంటూరు జిల్లాలో పశువులు ఏవీ చావడము లేదన్నమాట.

SRI M. NAGI REDDI :—అధ్యక్షా, ఈ జబ్బు వాపుకు మా తాలూకాలో కొండల్లో పెద్ద జంతు అనే ఒక జంతువు ఉంటుంది. దీని పాలు తీసుకు వచ్చి టీకాలు వేయడం జరుగుతున్నది కేసులు నయమవుతున్నాయి దానిని ఏమయినా రీసెర్చిలో చూసి అది కీరంద్వారా ఉపయోగించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. Dr B GOPALA REDDI :—పెద్ద జంతువును పట్టుకు రావడానికి శ్రీ నాగిరెడ్డిగారిని ఉపయోగిస్తాము.

SRI P. SREERAMULU :—అధ్యక్షా, వ్యాక్సినో ఆపరేషన్, సీరం ప్రిపరేషను మన ప్రభుత్వము తయారు చేయడము లేదు మద్రాసు ప్రభుత్వము తయారు చేస్తున్నది మనము ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టుకొని తెప్పించుకొనవలసి వస్తున్నది అందుచేత అలాంటి వాటినన్నింటిని మన రాష్ట్రములోనే, తయారు చేయించుకొనుటకు మన దొక్కసపు మంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

THE HON. Dr B. GOPALA REDDI :—ఏ చర్యలు తీసుకోవడానికి సాధ్యమో అవన్నీకూడా తీసుకోవడానికి ప్రయత్నము చేస్తున్నాము సాధ్యములేనివి తీసుకోవడానికి వీలులేకుండా ఉన్నది ఈ విషయములో తగినటువంటి వ్యాక్సినుగాని, సీరంగాని మద్రాసులో ఉన్నప్పటికి తెప్పించే విషయంలో ఉపేక్ష చేయడములేదు వెంటనే తెప్పిస్తాము.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, ఇన్నిపశువులు చనిపోవుచున్నా, మంత్రిగారు డిపార్టుమెంటువారు సత్వరచర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఏమిచర్యలు తీసుకుంటున్నారో, మాకేమీ బోధపడడములేదు మా ప్రాంతములలో పశువుల ఆస్పత్రులలో మామూలు రోగములకే మందులులేదని చెప్పుతున్నప్పుడు, మీరు ఈ సత్వరచర్యలు తీసుకొని ఎన్నిమందులు తెప్పిస్తున్నారు. అందువల్ల ఆ వివరములన్నియూ తెలియపరచవలయునని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ ప్రశ్నలో ఒక్క అనంతపురం జిల్లాలోనే ఎన్ని పశువులకు వచ్చింది, ఎన్నింటికి నివారణ అయింది అని అడిగినారు. ఈ జబ్బు ఏ ఏ జిల్లాలలో ఉన్నది, ఏ ఏ చర్యలు తీసుకొన్నారు, అని general ప్రశ్నవేస్తే తప్పకుండా వివరాలు అందజేస్తాము

Memorandum sent by the Secretary of the Andhra Socialist Party to the Chief Minister.

569—

* 760 Q.— SRI G. SURYANARAYANA:—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether he has received a copy of the memorandum which the Andhra Socialist Party wanted to present to the Prime Minister at the Nagarjunasagar Project dam site sent by the Secretary of the Party ; and

21st March 1956]

(*b*) if so, whether he will be pleased to place it on the Table of the House ?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI G. SURYANARAYANA.—అధ్యక్షా ! నెహ్రూగారు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయడానికి వచ్చినపుడు సోషలిస్టుపార్టీ వారు శాంతియుతంగావెళ్ళి నెహ్రూగారికి memorandum ను సమర్పించుకొనే సందర్భములో వారిని అరెస్టుచేసినారు

MR. SPEAKER.—ప్రశ్నవేయండి మీరుఇచ్చే ఉపన్యాసం మేము విన్నాము. అందరికీ తెలుసును.

SRI G SURYANARAYANA :—బంజరుభూములను ఇచ్చేవిధానంతో ప్రజలను మెప్పుపరచడానికి ప్రభుత్వం సోషలిస్టుపార్టీ వారిని అరెస్టుచేసినదా ?

SRI K. V S. PADMANABHA RAJU :—అధ్యక్షా ! ఇప్పుడు సూర్యనారాయణగారు వేసినప్రశ్నను Table మీదకు తీసుకొనిరమ్మని చెప్పినారు. Memorandum ఈపాటికి Chief Minister గారికి అందియేఉంటుంది. Prime Minister గారికి memorandum పంపిస్తూ ఒక copy ముఖ్యమంత్రి గారికికూడా పంపినాము అది అందినట్లయితే అది Table మీద పెట్టమని వారి ప్రశ్న మేము memorandum ను registered post లో పంపించాము. అంది ఉంటుంది అనుకుంటాను అందినట్లయితే Table మీద పెట్టండి. Table మీదకు తీసుకొనిరానిపక్షంలో కనీసం దాంట్లోఉన్న main points అయినా తెలియపర్చండి

THE HON. DR. B. GOPALA REDDI :—అందలేదని చెబుతున్నాను.

SRI K V. S. PADMANABHA RAJU :—అది ముఖ్యమంత్రిగారికి అందినట్లు మాదగ్గర తిరుగురశీదుకూడాఉన్నది. Chief Minister గారు అందలేదని చెప్పడం నమ్మదగిన విషయంగాలేదు

MR. SPEAKER :—You will please bring it to the notice of the Chief Minister.

[*Note*:—An asterisk*at the commencement of a speech denotes revision by the Member].

II ADJOURNMENT MOTION Re :

Non-inclusion of predominently Telugu-speaking border areas in the Andhra State in the State Reorganisation Bill, 1956.

MR. SPEAKER:—Sri Vavilala Gopalakrishnayya has given notice of an adjournment motion which is as follows .

"మెజారిటీ ఆంధ్రప్రాంతాలైన సిరివంచ, దక్షిణబస్తరు, కోరాపూట్టి, పర్లాకిమిడి, బరంపురం, హొస్పేరి, తిరువళ్ళూరు, గుడియాత్తం హోసూరుతాలూకాలు, కోలారుజిల్లా బళ్లారి, రాయచూరులను రాష్ట్ర పునర్నిర్మాణ బిల్లులో ఆంధ్రప్రాంతంలో చేర్చనందున యేర్పడిన అత్యవసర పరిస్థితులను చర్చించుటకు ఈ సభ వాయిదా వేయడమయినది."

This is similar to the one given by Sri Sreeramulu yesterday. This is not a subject which relates to this Government. It is a matter for the Centre. You can discuss it when the States Reorganisation Bill comes up for discussion in the Assembly. So I rule it out of order.

THE HON. DR. B. GOPALA REDDI :— ఈ budget session లో ఈ motions అసలు ప్రతిపాదించవచ్చునా ? లేదా ? అనేదానిని గురించి మీరు ఏదైనా ruling ఇచ్చినట్లయితే బాగుంటుంది అనుకుంటాను.

MR. SPEAKER :—It is already ruled out of order. I have already brought to the notice of the House that during Budget discussion when Demands are being considered adjournment motions should be avoided.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా ! 'మరొకవిషయం మీదృష్టి తీసుకురాదలుచుకొన్నాను. దాదాపు సంవత్సరమునకుపైగా అసెంబ్లీలో ఉంటున్నాము. ప్రశ్నోత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. మంత్రులు "ఆలోచిస్తాము చూస్తాము, చేస్తాము" అని సమాధానాలు ఇస్తూనే ఉన్నారు. ఏ Department అయినా శ్రద్ధతో చర్యతీసుకుంటుందా అనేది తెలుసుకోడానికి మః printing machine లోపమో, మరి ఏమిలోపమోగాని ప్రశ్నలువేసి సంవత్స[illegible] అవి అచ్చుకావడం లేదు. సభ్యులడిగిన ప్రశ్నలు ఏమిటో, మంత్రుల

చెప్పిన సమాధానములు ఏమిటో ఎవ్వరికీ తెలియుటలేదు. ఇవన్నీ వచ్చేవరకు Department లో చర్యలు తీసుకొనుటకు వీలులేకపోతున్నది. పార్లమెంటులో ఏరోజుకారోజు జరిగిన చర్చఅంతా, ప్రశ్నోత్తరాలు అన్నికూడా మరుసటిరోజు ఉదయమునకు కాపీలువస్తాయి. ఆ కాపీలు అన్ని Department లకు పంపుతున్నారు. మన ప్రభుత్వంవారు cyclostyle కాపీలయినా తీయించి Department కు పంపించి చర్య తీసుకొనలేకపోయినప్పటికి, కనీసం ఏ Departmentకు సంబంధించిన ప్రశ్న వేస్తున్నారో ఆ Department కు బాధ్యులయినవారు ఇక్కడకువచ్చి కూర్చుని ఉన్నట్లయితే చర్యతీసుకొనుటకు వీలుంటుంది, ఈ పద్ధతి Parliament లో జరుగుతున్నది.

THE HON. Dr. B. GOPALA REDDI :—పార్లమెంటుకు Department Secretaries అంతావస్తారా ?

SRI P. SUNDARAYYA :—Secretary లు రావాలనికాదు. ఆ Department కు సంబంధించిన బాధ్యులు ఒకరో, ఇద్దరో వస్తుంటారు.

THE HON. Dr. B. GOPALA REDDI :—60 ప్రశ్నలువేస్తే ఏమి చేస్తారు ?

SRI P. SUNDARAYYA —పార్లమెంటులో 20, 30 Departments నుంచి ప్రశ్నలు వచ్చినట్లయితే ముందు 7, 8 Departments కు సంబందించిన ప్రశ్నలను తీసుకుంటారు. ఆ 7, 8 Departments నుంచి ఒకరో, ఇద్దరో బాధ్యతగలవారు వారి అవసరమునుబట్టి వచ్చి notes తీసుకుంటారు. చర్చఅయిన తరువాత మరసటిరోజు ఉదయమునకు వారిక్కి పంపిస్తారు. మనం printing mechinery బాగుచేసుకోడానికి శక్తిలేకపోతే ఈ ప్రశ్నలనుగురించి note చేసుకొని చర్యతీసుకోక పోయినట్లయితే మన ప్రశ్నోత్తరాలకాలమంతా వృధా అవ్వడం తప్ప ప్రయోజనం ఏమి ఉన్నదో నాకు అర్థంకావడంలేదు. రోజుకు 10, 20 ప్రశ్నలకు సమాధానము చెప్తున్నారు. ఆలోచిస్తామంటున్నారు. కనీసం Department వారయినా శ్రద్ధవహించి చర్య తీసుకోకపోయినట్లయితే ప్రశ్నలు అడుగుట వలనను, మంత్రులు సమాధానాలు చెప్పడంవల్లను ఎటువంటి ఉపయోగము ఉండుటలేదు. కాబట్టి Department Secretaries కు కావాలని నేను అనుటలేదు. ప్రశ్నలకాలంలో ఏ Department కి సంబంధించిన ప్రశ్న వస్తొందో ఆ Department కు సంబంధించిన బాధ్యతగలవారువచ్చి notes తీసుకొని ఏమి చర్య తీసుకున్నారో సభ్యులకు తెలియజేయడం సత్సాంప్రదాయం. పార్లమెంటులో ఈవిధంగా జరుగుతున్నది. ఇక్కడకూడ ఆ విధానాన్ని ప్రారంభించక

పోయినట్లయితే ఈ శాసనసభ కేవలం ఒక వాగ్వాదసభవలె తయారవుతుంది. ఉపయోగం మాత్రం ఉండదు. అందుచేత మంత్రిగారు దీనిని serious గా ఆలోచించి తగినచర్య తీసుకోవలసిందని కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—ఏప్రిల్ నుంచి క్రొత్త rules అమలులోనికి వస్తాయి. స్పీకరుగారికికూడా ఎక్కువ అధికారములు ఇస్తున్నారు. ఏదో కమిటినికూడా appoint చేయబోతున్నారు అప్పుడు ఎట్లా చేస్తే బాగుంటుందో తప్పకుండా ఆలోచిస్తాము.

SRI P. SUNDARAYYA :—క్రొత్త rules లో నాకు తెలిసినంతవరకు దీనినిగురించి ఏమీలేదు.

MR. SPEAKER :—Under the new Rules within one month Government must answer the questions.

SRI P. SUNDARAYYA :—నా ప్రశ్నకు సమాధానం చెప్పడమే నాకు ముఖ్యంకాదు. సమాధానాలు చెప్పినతరువాత ఉపప్రశ్నలు అయినతరువాత దానినిగురించి ఏమిచర్య తీసుకున్నారో తెలుసుకోవాలని. అందుచేత ప్రశ్నోత్తరాల కాపీలుఉంటే చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉంటుంది. Departments నుంచి బాధ్యతగలవారువచ్చి note చేసుకొనుటలేదు. ఇంక మేము అడిగిన ప్రశ్నలకు, మంత్రులుచెప్పిన సమాధానాలను pursue చేయడానికి మార్గమేమిటో తెలియజేస్తారా ? అసెంబ్లీ నిబంధనలలో లేకపోయినప్పటికినీ ప్రశ్నోత్తరాల కాలంలో Departments నుంచి బాధ్యతగలవారువచ్చి notes తీసుకొన్నప్పుడే ప్రశ్నోత్తరాలకాలం ఉపయోగపడుతుంది. దీనికి తగినచర్యలు తీసుకోవాలనిచెప్పి మంత్రివర్గదృష్టికి తీసుకొనివస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—మీరుచెప్పిన విధంగా cyclostyle తీయించడానికి వీలుంటుందేమో చూస్తాము. Department వారు అసెంబ్లీకి రావడమా లేక cyclostyle copies departments కు పంపించడమా అనే విషయాన్ని ఆలోచిద్దాము.

MR. SPEAKER :—The Hon. the Chief Minister will move the motion for alteration of the agenda.

21st March 1956]

III. GOVERNMENT MOTION.

Motion under Rule 22 of the Assembly Rules

THE HON. DR B. GOPALA REDDI :—Sir, I beg to move:

"That under Rule 22 of the Assembly Rules, the Demands for Grants for the year 1956-57 be taken in the following revised order :—

22nd March 1956—

(1)	Demand No.	XXVI-Civil Works—Grants-in-Aid.	2 hours.
(2)	,,	XVI-Medical ...	2 hours.
(3)	,,	XVII-Public Health ...	
(4)	,,	XXXV-Capital Outlay on Improvement of Public Health	

23rd March 1956—

(1)	Demand No.	XXIII-Labour including Factories.	2 hours.
(2)	,,	XXI-Industries ..	2 hours.
(3)	,,	XXXVII-Capital Outlay on Industrial Development.	

27th March 1956—

(1)	Demand No.	XVII-Electricity ...	3½ hours.
(2)	,,	XL-Capital Outlay on Electricity Schemes	

28th March 1956—

(1)	Demand No.	XX-Co-operation ...	2 hours.
(2)	,,	XVIII-Agriculture and Fisheries.	2 hours.
(3)	,,	IV-Forests ..	
(4)	,,	XIX-Veterinary ...	

ఈ విషయం ఈ రోజుకు సంబంధించినది కాదు. రేపటినించి అమలులోనికి వచ్చేందుకు ఈ చిన్న మార్పు చేసినాము.

కళా వెంకట్రావుగారి అనుకూలం కోసం Public Health Medical Demands రేపు వచ్చేట్లుగాను, Industries Demand 23వ తేదికి వచ్చేట్లుగాను కొద్దిగా మార్పులు జరిగాయి. కళా వెంకట్రావుగారు మళ్ళీ 27వ తేదికి విశాఖపట్నం హాస్పటల్‌కు వెళ్ళవలసియున్నది. కాబట్టి ఈ మార్పు చేసినాము.

The motion was put and carried.

[21st March 1956

IV. BUDGET FOR THE YEAR 1956-57.—(contd.)

Voting of Demands for Grants for 1956-57.—(contd.)

(1) Demand XXIV—Civil Works—Works.

(2) Demand XXV—Civil Works—Establishment and Tools and Plant.

(3) Demand XXXIX—Capital Outlay on Civil Works.

THE HON. SRI N. SANJEEVA REDDI.—Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move—

> "That Government be granted a sum not exceeding Rs. 3,36,90,900 under Demand XXIV—Civil Works—Works."

THE HON SRI N. SANJEEVA REDDI .—Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move—

> "That Government be granted a sum not exceeding Rs. 82,48,000 under Demand XXV—Civil Works—Establishment and Tools and Plant."

THE HON. SRI N. SANJEEVA REDDI :—Mr. Speaker, Sir, on the recommendation of the Governor I beg to move—

> "That Government be granted a sum not exceeding Rs. 1,73,67,900 under Demand XXXIX—Capital Outlay on Civil Works."

నేను ఈ Demands ను move చేస్తూ ప్రత్యేకంగా చెప్పవలసిన విషయాలు లేవు అనుకొంటాను. ఈ సంవత్సరం రోడ్లకు, buildings గాను చాలా తక్కువ మొత్తాన్ని ఖర్చు పెట్టినాము, ఖర్చు పెట్టబోతున్నాము. నీటివనర్లమీద, విద్యుచ్ఛక్తి మీద ప్రత్యేకమయిన శ్రద్ధ ఉండడంవల్ల రోడ్లకు సంబంధించిన కార్యక్రమము కుంటు పడిపోతోంది.

ఈ Demands లో National highways, State highways తప్ప జిల్లా బోర్డులకు సంబంధించిన రోడ్లుగాని, గ్రామాలకు సంబంధించిన రోడ్లుగాని రావు.

కాబట్టి సోదరసభ్యులు ఈ Demands పై ప్రస్తావన చేసేటప్పుడు జిల్లాబోర్డు రోడ్లనుగురించి గ్రామరోడ్లనుగురించిగాని చెప్పవద్దని ఆ Demand ప్రత్యేకంగా వస్తుంది కాబట్టి అప్పుడు దానిని గురించి చర్చించవచ్చునని సలహాయిస్తున్నాను.

21st March 1956] [Sri N. Sanjeeva Reddi

National highways లో 900 మైళ్లకు ఢిల్లీప్రభుత్వంవారు కావలసిన సహాకారం ఇస్తున్నారు. కాబట్టి వాటియొక్క maintenance ను రాష్ట్ర ప్రభుత్వంద్వారా అమలుజరుపుతున్నారు. State Highways 1365 మైళ్లు నిడివికలిగి ఉన్నాయి. వాటికికూడా రాష్ట్రప్రభుత్వం ఈ item క్రింద నే ఖర్చు పెడుతున్నది. వాటినిగూర్చి మనం మాట్లాడుకోవడానికి అవకాశాలు చాల ఉన్నాయి. ఈ సంవత్సరము కర్నూలులో కడుతున్న buildings, వాటియొక్క కార్యక్రమం పూర్తిగా నిలిపివేయబడిన విషయం మిత్రులందరికి తెలుసు. రానున్న సంవత్సరానికికూడా allotment ఏమిలేదు. వాటి విషయమై ఏమీ ఖర్చుపెట్టదలచుకోలేదు. ఎక్కడనో కొన్ని ముఖ్యమైన buildings అంటే రాజమండ్రిలో Training College అనంతపురం, కాకినాడలో Engineering College, Police buildings మొదలైనవాటికి 14 లక్షలరూపాయలు కేటాయించబడింది. గుంటూరులో Medical College కి భూమిని కొనడానికిగాను 13 లక్షలరూపాయలు ప్రత్యేకంగా కేటాయించబడింది. కర్నూలులో Out-patient ward పెట్టడానికి 6 లక్షలరూపాయలు, ఇతర improvements కు 4 లక్షలు 44 వేల రూపాయలు, గుంటూరులోను, కర్నూలులోను Government Press కట్టడానికి తదితర ఖర్చులకుగాను 8 లక్షలు 50 వేల రూపాయలు శ్రీకాకుళంలో కలెక్టరాఫీసు కట్టడానికి 6 లక్షల రూపాయలు కళాశాలలకు, ఇతర building ఖర్చులకు తప్ప ప్రత్యేకంగా రాష్ట్రంలో Building programme కు ఏమిచేర్చబడలేదు రోడ్ల విషయంలోకూడాఅంతే. ఘనంగా చెప్పుకోతగ్గట్లు రోడ్లకుగాను ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టడంలేదు. రెండో పంచవర్ష ప్రణాళికలో చాలహెచ్చుగా రోడ్లను మనం వేయించుకోవడానికి అవకాశం ఉంటుందని అనుకొన్నాము. ఆ ఉద్దేశ్యంతోనే మన department వారు, Chief Engineer గారు 22 కోట్లరూపాయలకుపైన అంచనా తయారుచేసి Planning Commission వారికి, ఢిల్లీప్రభుత్వానికి పంపినారు. కాని ఇప్పటి పరిస్థితులలో 1000 మైళ్ళకుమించి State Highways క్రింద మనం రోడ్లను వేసుకోలేమని అందుకుగాను 5 కోట్ల 46 లక్షల రూపాయలుమాత్రమే రెండో పంచవర్ష ప్రణాళికలో చేర్చామని చెప్పుకోవడం ఘనమైన విషయంకాదనిమాత్రం నేను చెప్పగలను. 1956-57 సంవత్సరం 11 లక్షల రూపాయలమాత్రమే State Highways క్రింద కేటాయించబడినాయి. ఇంత స్వల్ప మొత్తాన్ని ఇన్ని వేలమైళ్ల రోడ్లకు కేటాయిస్తే మనంమరమ్మతులు చేసుకోలేం.

Sri N. Sanjeeva Reddi] [21st March 1956

ఎన్నో కొంతవరకు సర్దుబాటు చేసుకోవడానికి వీలవుతుంది. జిల్లాకు ఒక లక్ష రూపాయలలో మనం ఏ కార్యక్రమాన్ని చేసుకోలేము. మనకున్న ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసు. ఇంతకన్న హెచ్చుగా మనం కేటాయించకోగలిగితే చాల అధ్వాన్న పరిస్థితిలో ఉన్న ముఖ్యమైన జిల్లా బోర్డు రోడ్డులకు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి వీలుఉండేది. కాని అలాంటి పరిస్థితులు ఇప్పుడులేవు జిల్లా బోర్డులలో రోడ్లు ఎంత అధ్వాన పరిస్థితిలో ఉన్నాయో మనకందరికి తెలుసు. వాటి విషయం ఆ Demand వచ్చినపుడు Local Administrative Minister గారు దానిని move చేసినపుడు మాట్లాడుకోవచ్చు. State Highways క్రింద కనీసం కొన్నివేల మైళ్లయినా తీసుకొంటేనే తప్ప రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి బాగుపరచ లేము. కాని ఇప్పటి పరిస్థితినిబట్టి 11 లక్షల రూపాయలకన్న హెచ్చు మొత్తాన్ని ఖర్చు పెట్టేస్థితిలో లేమనికూడా సభ్యులందరికి తెలుసు. కాబట్టి రోడ్లు బాగాలేవని, రోడ్లను జిల్లా బోర్డునుంచి స్వాధీనంచేసుకోవాలి అని మీరు సలహాలు చెపితే మీ సలహాలలో సంపూర్ణంగా ఏకీభవించడం తప్ప అంతకుమించి ప్రభుత్వం ఏమి చేయ లేని స్థితిలో ఉన్నదని మీకు మనవిచేస్తున్నాను.

Bridges విషయంలో గడచిన 2 సంవత్సరాలలోను చాల ఉత్కృష్టమైన కార్యక్రమం జరిగిందని నా విశ్వాసం. శాసనసభా సభ్యులందరుకూడా అంగీక రిస్తారని నా ఆశ. రాష్ట్రంలో ఉన్న నదులన్నిటికి bridges కట్టడం పూర్తిచేసు కుంటున్నాము. శ్రీకాకుళం మొదలుకొని హిందూపురంవరకు bridges ను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం ఆశిస్తున్నది. ఒక్క వశిష్టపైన గనుక మనం bridges ను ఏర్పాటుచేయగలిగితే మంచిదే. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత గౌతమీనదిపైన bridge కట్టడానికి కావలసిన ఏర్పాట్లు పూర్తిచేసి, ఎప్పుడో 5, 6 ఏండ్లకు పూర్వం ప్రారంభించవలసిన ఈ కార్యక్రమానికి పూనుకొన్న విషయం మీరందరు గమనించే ఉంటారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన వెంటనే కృష్ణా నదిపైనకూడా ఒక bridge ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పనికూడా చురుకుగా జరుగుతున్న విషయం శాసన సభ్యులు గమనించే ఉంటారు. ఈ ప్రభుత్వం ఏర్పడినతరువాత కడప జిల్లాలో చెన్నూరుదగ్గర పెన్న నదిపైన bridge ని కట్టడానికి 20,10,800 రూపాయలు ఖర్చు అయినా ప్రారంభోత్సవం జరపడం, ఈ సంవత్సరం పూర్తికాక పూర్వమే దానిని పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో చురుకుగా కార్యక్రమం కొనసాగుతూ ఉండడం మిత్రులందరు గమనించే ఉంటారు. అనుకొన్న ప్రకారం ఆ పనిపూర్తి అవుతున్నది. ఈ [illegible]నుంచి హైదరాబాద్ చేరుకోవడానికి ఇటు తుంగభద్ర అటు కృష్ణా

21st March 1956] [Sri N. Sanjeeva Reddi

నదులు అడ్డున్నాయనేసంగతి మనకందరికి తెలుసు Hyderabad నుండి Kurnoolకు 185 మైళ్ళ distance మాత్రమే అయినా కారులో పోవడానికి రెండునదులు అడ్డు ఉన్నాయి. ఈ రెంటిలో తుంగభద్ర నదకు సంబంధించిన bridge. ఇప్పుడు కూడా మనకు సంబంధించినదే. దీనిని కట్టడానికి చేసినకృషి ఫలించి ఈ పనిని sanction చేయడంకూడా జరిగింది. Tender లు కూడా పిలువబడినాయి. Tender లు estimated rates కన్నా తక్కువ ఉన్నాయి కాబట్టి tender లను అంగీకరించడానికి ఆక్షేపణ ఏమి ఉండదు. త్వరగా ఢిల్లీ ప్రభుత్వంకూడా అంగీకరిస్తుందనే అనుకొంటున్నాను. ఇది National Highway కాబట్టి వీటిని మనమే అంగీకరించి పని ప్రారంభించటానికి వీలులేదు. వచ్చిన tender లన్నీ estimated rates కన్న తక్కువగానే ఉన్నాయి. వీటన్నిటిని ఢిల్లీ ప్రభుత్వానికి పంపినాము. త్వరలోనే వారి approval కూడా వస్తుంది. Estimated rates కన్న తక్కువ ఉన్నాయి కాబట్టి పని ప్రారంభించుటకు మనకేమి ఆక్షేపణలేదు. ఒక పర్యాయము plan లు estimates తయారై approve చేశారు. కాబట్టి tender లను ఒప్పుకోక పోవడానికి కారణమేమిలేదు కాబట్టి మనం వెంటనే పనిని ప్రారంభించవచ్చు. శాసనసభా సభ్యులు కర్నూలులో ఉండగానే ఈపని ప్రారంభించగలమని ఆశపడ్డాను. ఈ మంచి కార్యక్రమాన్ని ఒక పర్యాయమువచ్చి చూసిపోవలసిందిగా రోడ్లకు, రైల్వేలకు మంత్రిగా ఉన్న లాల్‌బహాదూర్ శాస్త్రిగారికి వ్రాసాను. వారు రాగలరనే ఆశిస్తున్నాను. సాధ్యమైనంత త్వరలోనే పని ప్రారంభించగలమని అనుకుంటున్నాను. ఏ కారణాలవల్లనైన వారు రాకపోతే పని మాత్రం కుంటుపడకుండా ఈ సంవత్సరం వరదలువచ్చేలోపలనే కొద్ది కార్యక్రమాన్నైనా చేయాలని ఆశపడుతున్నాను. తుంగభద్ర, కృష్ణా, పెన్న, గోదావరి మొదలైన పెద్ద నదులపై bridge ల పని ప్రారంభించి త్వరత్వరగా పూర్తిచేసుకోగలిగినందుకు మనలను మనమే అభినందించుకోవచ్చు ననుకుంటున్నాను. ఇక వశిష్ట నదిపై వంతెన విషయం ఉన్నది. దానికికూడా estimates తయారుచేస్తున్నారు. Estimate ల proper scrutiny అయినతరువాత ఢిల్లీ ప్రభుత్వానికి పంపి వారి approval కూడా త్వరగా వస్తే ఈ ప్రాంతంలో major rivers పైన మనం కట్టవలసిన bridge లు ఏమీ లేవు. చిన్నచిన్న bridge లు National Highways లో కొన్ని పోయినా, State Highways లో ఉన్నాయి. వీటి పనులు ప్రారంభించినాము. ఈ మధ్య ప్రశ్నోత్తర సందర్భంలో వొగ్గం దగ్గర కట్టినటువంటి bridge కొన్ని ఏండ్లుగా పూర్తి కాలేదనిచెప్పారు. పాలకొండ దగ్గర bridge కూడా అట్లాగే

ఉన్నదని అప్పారావుగారు నా దృష్టికి తెచ్చినారు. వాటి విషయంలో ప్రత్యేకంగా పరిశీలన చేసినాము. సరైన contractors లేకపోవడంవల్ల అప్పుడప్పుడు పనులు కుంటుపడుతూ ఉన్నాయి. Contractors కు వారియొక్క contract ను వెంటనే రద్దుచేయడానికి వీలులేదు. చట్ట సమ్మతంగా వారికి warnings ఇవ్వడం, fine లు వేయడం, ఇలాంటి చర్యలన్నీ తీసుకోవాలి. Lowest tender గా ఉన్నప్పుడు contract ను ఒప్పుకొని అతడు పని జరపలేని స్థితిలో ఉంటే వెంటనే contract రద్దు చేయడానికి వీలులేదు. వారికి time ఇవ్వాలి, notice ఇవ్వాలి, తరువాత శిక్ష విధించాలి. అక్కడికికూడా ఇంకా సాధ్యం కాదంటే అప్పుడు రద్దు చేసి ఇంకొకరికి ఇవ్వాలిగాని, నెల ఆలస్యమయింది, రెండు నెలలు ఆలస్యమయింది, కాబట్టి మీ పని రద్దుచేస్తాము అనడం న్యాయం కాదు, చట్ట సమ్మతంకూడా కాదు, కాబట్టి చిన్న చిన్న bridges 4 లక్షలు, 5 లక్షలు, 6 లక్షలు ఖర్చు పెట్టబడేటటువంటివి, కొన్ని పనులు ఆలస్యమవుతూన్నాయి. ఇది చిన్న bridge కదా, చిన్న పనికదా అని పల్లెటూళ్లలో అనుభవము లేనటువంటి వాళ్లు ఎవరో వచ్చి శక్తికి మించిన పనిని పూనుకొని, ఇతరులు పెట్టిన టెండర్లకంటె తక్కువ టెండర్లు పెట్టి వారు ఇబ్బందులలో పడి, ప్రభుత్వాన్నికూడ ఇబ్బందులలోకి లాగడం జరుగుతూ ఉన్నది. ఏమైనా, ఆ చిన్న చిన్న కార్యక్రమాలుకూడ పూర్తిచేస్తాము. ముఖ్యంగా నేను దీనికి సంబంధించిన ఉద్యోగస్థులను పిలిచి, ఈ రకంగా ఈ పనులు కుంటుపడడం విచారకరమని చెప్పి హెచ్చరించాను, త్వరగా అంటె ఒక సంవత్సరములోపలనే అలాంటి కుంటుబడిన పనులను పూర్తి చేయడానికి శ్రద్ధ వహిస్తాము, అనే హామి ఆ ఉద్యోగస్థుల నుండి నేను పుచ్చుకొన్నాను. తరువాత రోడ్ల విషయములో మేము ఎంతో ఆశించినాము. ఈ ప్రణాళికలో చాలా చేర్పించవలెనని కృషి చేసినాము. కాని రెండవ పంచవర్ష ప్రణాళిక కుదింటుబడడం తోటి, మనము అనుకొన్నంత డబ్బు కేంద్రమునుండి రాకపోవడంవల్ల అనగా 22 కోట్లకు మనము Plan వేసుకోవాలంటె అది 5 కోట్లకు దిగింది. అంటె ఎంత తగ్గిందో మీరే ఆలోచించండి. మన రాష్ట్రం మొత్తంపైన అయిదు సంవత్సరాలలో వెయ్యిమైళ్లు ఎక్కువగా State Highways కు మనము తీసుకో లేక పోతాము. రాష్ట్రం మొత్తంమీద వెయ్యిమైళ్లు అంటె జిల్లాకు వంద మైళ్లో, 50 మైళ్లో మాత్రమే జిల్లా బోర్డు రోడ్డులను State Highways కు తీసుకోవడానికి వీలు అవుతుంది. దానివలన మనకు చాలా తక్కువ ఫలితము కలుగుతుంది. మనది చాలా పెద్ద

21st March 1956] [Sri N. Sanjeeva Reddi

రాష్ట్రము. ఇంత రాష్ట్రానికి అయిదు సంవత్సరాలలో వెయ్యి మైళ్లు తీసుకోవడం ఘనంగా చెప్పుకో తగిన విషయం కాదు. ఇంకా ఏమయినా హెచ్చుగా చేసుకో దానికి రానున్న కాలములో అవకాశమేమైనా కలిగితే, తప్పకుండా ప్రయత్నించి ఇంకా బాగు చేసుకోవచ్చును. ఇక చిన్న చిన్న Village రోడ్ల విషయములో, మేముకూడ అయిగువందల జనాభా గలిగినటువంటి ప్రతి గ్రామానికి ఒక రోడ్డు వేయించాలనే దృక్పథముతో ఒక scheme వేశాము. అయిదు వందల జనాభాగల ప్రతి గ్రామాన్ని ఒక National Highways కు గాని State Highways కు గాని కలపాలనే దానికి ఒక అంచనా తయారుచేస్తే, 40, 50 కోట్లు అవుతుంది. మనదగ్గర డబ్బు ఉంటే మనము ఈ కార్య క్రమాన్ని సాగించవచ్చు. మన రాష్ట్రములో అటువంటివి 16 వేల గ్రామాలు ఉన్నాయి. ఎక్కడ సంబంధం లేకుండా కొండ ప్రాంతాలలోనో, లేక ఇతర మారు మూలలలోనో ఉన్నటువంటి గ్రామాలలో, అయిదువందల జనాభాగల ప్రతి గ్రామాన్ని Highways కు connect చేయాలంటె, కనీసము 40, 50 కోట్లు మధ్య ఖర్చు అవుతుంది. ఇంత డబ్బు ఖర్చు పెట్టుకొనే పరిస్థితిలో ఉన్నామా ? ఈ Village roads ఒకటే కాదు మనము చేయవలసింది. ఇంకా National Highways ఉన్నాయి, State Highways ఉన్నాయి, Major District Board roads ఉన్నాయి, పంచాయితీ roads ఉన్నాయి. అన్ని చేయవలసినవి ఉండగా, రోడ్లు లేనటువంటి గ్రామాలను Main road తో కలపడానికే దాదాపు 50 కోట్లు అయితే, మనము ఎన్ని సంవత్సరాలలో ఇంత ఖర్చు పెట్టుకోగలము ? ఇది minimum need of a village, అని ఇది మన కనీస కర్తవ్యమని ప్రభుత్వానికి తెలుసు. ప్రతి గ్రామంనుంచి కనీసం ఒక రోడ్డు అయినా main road కు కలపవలసిన అవసర మున్నదని తెలుసు. ఇన్ని కోట్ల రూపాయలు ఒక్క Village roads కే ఖర్చు పెట్టినట్లయితే, ఇంకా చేయవలసినవి ఎన్నో items ఉన్నాయి. ఎన్నో ఇతర Roads ఉన్నాయి కదా, అవన్నీ మనము ఏమిచేయాలనే విషయాన్ని ఆలోచించి నప్పుడు కొంచెము భయంగానే కనబడుతుంది. ఇక Plans, estimates మాత్రము కావలసినన్ని ఉన్నాయి. District roads లో కొన్ని వేల మైళ్లు State Highways కు తీసుకోవలెనని ఉద్దేశము. అంటే ఈ పంచ వర్ష ప్రణాళికలో తీసుకోవలెననే ఉద్దేశంతో estimate తయారు చేశారు. అవన్నీ తగ్గించివేశాము. Buildings work కూడ Capital మార్పు సందర్భంగా తగ్గించింది మీకు తెలుసు. కాబట్టి కళాశాలలకు ఆఫీసులకు సంబంధించిన buildings తప్ప మరిదేనికి

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)

Demand No XXIV—Civil works-works

Demand No XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No XXXIX—Capital outlay on Civil works

Sri N. Sanjeeva Reddi] [21st March 1956

కర్నూలులో ఖర్చు పెట్టవలసిన అవసరంలేదు. ఈ ivil Works క్రింద చాలా తక్కువగానే ఖర్చు పెడుతున్నాము. ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీలయి ఉంటే మాత్రము జిల్లా బోర్డుల నుంచి ఎక్కువ రోడ్లు స్వాధీనము చేసుకోడానికి వీలయ్యేది. ఇప్పుడున్న పరిస్థితులలో ఇంతకన్నా మనం ఎక్కువ చేయగలిగిన అవకాశము ఏ మాత్రము లేదని సోదర సభ్యులకు విన్నవిస్తూ ఈ కోరిన కొద్ది మొత్తాన్ని sanction చేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

MR. SPEAKER :—motion Moved—

1. "That Government be granted a sum not exceeding Rs. 3,36,90,900 under Demand XXIV—Civil Works—Works"

2. "That Government be granted a sum not exceeding Rs. 82,48,000 under Demand XXV—Civil Works—Establishment and Tools and Plant."

3. "That Government be granted a sum not exceeding Rs 1,73,67,900 under Demand XXXIX—Capital Outlay on Civil Works."

Now the cut motions may be moved.

SRI R. B. RAMAKRISHNA RAJU .—Sir, I want to move my cut motion.

MR SPEAKER .—Your cut motion is to discuss the lack of provision for village roads. The Hon Minister has already said it is coming under Grants-in-Aid. So you are not moving it.

SRI R. B. RAMAKRISHNA RAJU :—I wish to move it, Sir.

MR. SPEAKER :—The Minister says it is not relevant to to-day's Demand.

SRI R. B. RAMAKRISHNA RAJU :—I say it is relevant to it.

21st March 1956]

MR. SPEAKER :—Have you not heard the Hon. Minister?

SRI R. B. RAMAKRISHNA RAJU :—Yes, Sir, I have heard him. I wish you will hear me also.

THE HON SRI N SANJEEVA REDDI .—Evidently, Sir; he feels he will not be in Kurnool when that Demand comes up and so he wants to finish it to day. (Laughter).

MR. SPEAKER .—Is that your point, (Laughter). Unfortunately these roads come under two categories, roads under local bodies and roads under Government. Ultimately it is the responsibility of the Government to develop all roads in the State The Hon. Deputy Chief Minister wanted to draw a distinction between roads for which Government takes the responsibility and roads for which the responsibility lies with local bodies.

THE HON. SRI N. SANJEEVA REDDI .—That is why I said, if we are going to discuss both together I have no objection. But let us not waste another day by repeating the same thing. Let us put Civil Works—Grants-in aid also here to-day. The Minister concerned is here , we will face it together and finish it. I have no objection.

SRI P. SUNDARAYYA:—అధ్యక్షా, grants-in-aid అనేది కేవలం roads కోసమే కాదు. ఇతర local bodies కు, ఇతర విషయాలకుకూడ సంబంధించి ఉన్నది. అందుచేత roads విషయము మాత్రము చర్చించి ఈ Demand ను మానివేయడంలేదు ఆ Demand కు సంబంధించి ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.

MR. SPEAKER :—So shall we come to an understanding that we take up the question of roads to-day. We don't deal with it on that day for which it is put.

SRI P. SUNDARAYYA :—I have no objection.

MR. SPEAKER :—If that is so, there will be so much saving of time. Mr. Ramakrishna Raju may now move his cut motion.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Mr. Speaker, Sir, I beg to move .—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100

(to discuss the lack of provision for village roads).

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs 3,36,90,900 for Civil Works—Works by Rs. 100

(సత్తెనపల్లి నర్సారావుపేట రోడ్డుకు మరమ్మత్తు చేయించవలెనని సత్తెనపల్లి, అచ్చమ్మపేట అమరావతి రోడ్డును హైవేసు తీసుకోవలెనని.)

441—

SRI PILLALAMARRI VENKATESWARLU :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.

(To discuss the failure of the Government to redress the grievances of the work-charged (maistries, drivers, cleaners and gang mazdoors) employees of the Highways Department and non-implementation of the G. Os. regarding the service conditions (increments, etc.,) of all the work-charged employees.)

442—

SRI PILLALAMARRI VENKATESWARLU :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.

(To discuss the failure of the Government to prevent wastage and check up corruption in the execution of works.)

21st March 1956]

452—

SRI S VEMAYYA :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100

(To urge Government to provincialise Ramathirtham road in Nellore district as it is in very bad condition.)

454—

SRI B. ADINARAYANA :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.

(విశాఖ పట్టణం జిల్లాలో రహదార్లను సరిగా చూడనందుకు, అధ్వాన్న స్థితిలో ఉన్నందుకు)

455—

SRI M. SATYANARAYANA :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.

(For the utter negligence of the Government in the matter of communications in Chipurapalle taluk particularly.)

456—

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 82,48,000 for Civil Works—Establishment and Tools and Plant by Rs. 100.

(నాగార్జున సాగరుకు కావలసిన పరికరాలను తయారు చేయుటకు విజయపురి వద్ద వర్క్‌షాప్ నిర్మించవలెనని.)

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)

Demand No. XXIV—Civil works-works.

Demand No XXV—Civil works-Establishment and Tools and Plant

Demand No XXXIX—Capital outlay on Civil works.

[21st March 1956

457-C—

SRI M. NAGI REDDI :—Mr. Speaker, Sir, I beg to move—

To reduce the allotment of Rs. 1,73,67,900 for Capital Outlay on Civil Works by Rs. 100.

(పల్నాడు తాలూకా పొందుగులవద్ద కృష్ణానదికి రోడ్డు బ్రిడ్జి కట్టి తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలకు రాకపోకల సౌకర్యాలు కలిగించుటకు ప్రభుత్వము పూనుకోనందుకు)

THE HON. SRI N. SANJEEVA REDDI :—అధ్యక్షా, ఈ డిమాండ్లమీద discussion ప్రారంభించేముందు, నేను ఒక విషయమును గురించి చెప్పదలచుకున్నాను. నేను యిందాక చెప్పడము మరచిపోయినాను గనుక ఆ విషయము యిప్పుడు చెబుతున్నాను.

మన రాష్ట్రములో ఉన్న శ్రీశైల పర్వతమునకు ఇప్పుడు రోడ్డు వేస్తున్నామనే సంగతి సభ్యులకు చాలామందికి తెలుసు. సభ్యులలో కొంతమంది వెళ్లి చూచివచ్చారు కూడ. ఇప్పటికి ఆ రోడ్డుకుగాను అయిదారు లక్షలు మాత్రము ఖర్చుపెట్టి యున్నాము. ప్రస్తుతము road formation మటుకే జరిగింది. మిగిలిన 16, లేక 17 లక్షలుకుకూడ యీ 1956-57 వ సంవత్సరములో ఖర్చుచేసి ఆ రోడ్డును పూర్తిచేయాలని అనుకుంటున్నాము. ప్రభుత్వము పూర్తిచేయాలని ఉద్దేశిస్తున్న పెద్ద రోడ్లలో యిది ఒకటి. దీనికితోడు మారేడుమిల్లినుంచి చింతూరుకు కలపాలని ఒక పెద్దరోడ్డు రాజమండ్రినుంచి భద్రాచలమునకు వేయాలని అందుకు ఆ ఏజన్సీ ప్రాంతములంతటా చాలా భాగము open up చేసి లక్కవరము చింతూరు మీదుగా, కూనవరము వరకూ వచ్చేటట్లుగా వేయాలని ప్రభుత్వము నిశ్చయించింది. ఇది చాలా పెద్ద రోడ్డు అక్కడనే ఒక Special Division పని చేస్తున్నది. ఆ Special Division ఆ రోడ్డుకు కావలసిన estimates వగైరాలు పూర్తి చేశారు ఈ రోడ్డుపని యీ సంవత్సరమే ప్రారంభించ బోతున్నాము శ్రీశైలము రోడ్డు, చింతూరు రోడ్డు, యీ రెండుకూడ చాల పెద్ద రోడ్లు కాబట్టి, ఇప్పుడు మనకు వీటికోసము ఉంచిన డబ్బు కాకుండా ఒక కోటిరూపాయలు కేంద్ర ప్రభుత్వము వేరే అప్పుగా యిస్తామన్నారు. ఆ డబ్బులో కొంత వచ్చింది ఆ మొత్తములోనుంచి కొంత ఖర్చుపెట్టి యీ రెండు మేజరు రోడ్లుకూడా వేస్తున్నామని సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

21st March 1956]

Mr. SPEAKER:—Now the main Demand and the cut motions are before the House for discussion.

SRI R. B. RAMAKRISHNA RAJU :—అధ్యక్షమహాశయా, మంత్రిగారు యిచ్చిన ఉపన్యాసములో village roads అనేది యీ రెండు డిమాండ్ల క్రిందకు రావు అని సెలవిచ్చారు. అయితే నేను చూచినంతవరకు యీ village roads ఈ డిమాండ్లే కాదు, ఏ డిమాండుక్రిందకూడ రావడములేదు. ఇప్పుడు development schemes ఉంటున్నవి. మంత్రిగారు చెప్పినట్లుగా యీ village roads ఎంతముఖ్యమో మన State లో village roads వేయటానికి ఎంత అవకాశము ఉన్నదో, మంత్రిగారే సెలవిచ్చారు. ఈ విధంగా ఉన్నప్పటికినీ బడ్జెటులోని ఏ డిమాండుక్రిందకూడ సరియైన మొత్తము village roads కు కేటాయించక పోవడము చాలా శోచనీయముగా ఉన్నది. ఈ విషయమును చెప్పటానికే నేను ఒక cut motion ను యిచ్చానని మనవి చేస్తున్నాను. మంత్రిగారు చెప్పినట్లు 24 వ డిమాండులో village roads క్రింద ఏమీ కనబర్చలేదు. Development schemes అని పెట్టారుకాని, వాటిక్రింద నలభై వేలరూపాయలు మాత్రము కనబరచి ఉన్నారు. అటువంటప్పుడు మంత్రిగారి అభిప్రాయము ప్రకారముగా village roads అనేది యేమీలేదు. అది 26 క్రిందకు వస్తుందని మంత్రిగారు చెబుతున్నారు. అయితే "Grants-in-aid", "Grants for village communications" Budget Memorandum లో అనే పద్దుక్రింద "The local bodies are eligible for grants from State Revenues ordinarily equal to half the expenditure incurred on approved schemes of construction or improvement of village communications." అని ఉన్నది. అంటే యిందులో half the grant అని అన్నారు. ఈ రోజులలో జిల్లాబోర్డులు ఏ పరిస్థితులలో పనిచేస్తున్నవో మనకందరికీ తెలుసు. ప్రతి District Board కూడ deficit లోనే పనిచేస్తున్నది. దీనినిబట్టి District Board యొక్క డబ్బు విలేజి రోడ్లకుగాను సగము District Boards పెట్టుకుని, తక్కిన సగము ప్రభుత్వమువారుయిచ్చి, పనులు జరిపించడము కుందేటి కొమ్ముతో పోల్చవచ్చు. అది కష్టసాధ్యమని చెప్పవచ్చు. అటువంటిసందర్భములో village roads ఎక్కడ ఉన్నదనిచూస్తే, ఆ ఐటము 24 క్రిందలేదు 26 లోలేదు. కాబట్టి నా అభిప్రాయము యేమిటంటే యీ village roads ను జిల్లాబోర్డువారే వేయించాలి, ప్రభుత్వముకూడ వేయకూడదు అని ఎక్కడ ఉన్నది ? ఈ రోడ్లు వేయించాలని ప్రభుత్వానికి వాస్తవముగా ఉద్దేశ్యము ఉంటే,

యీ village roads కు అయ్యేడబ్బు కేటాయించి, ఆ మొత్తముడబ్బు జిల్లాబోర్డులకే యివ్వండి. ఆ పనులు జిల్లాబోర్డులద్వారా చేయించవచ్చునుగదా! ఒకవేళ యీ పనులు చేయించటానికి ప్రభుత్వానికి యిష్టములేకపోతే ఆ డబ్బు అంతా పూర్తిగా జిల్లాబోర్డులకుయిచ్చి, గ్రామాలలో ఎక్కడెక్కడ రోడ్లువేయాలో, అవి అక్కడక్కడ వేయించవచ్చు ఆ పనులు జిల్లాబోర్డులచేతనే చేయించవచ్చునుగదా! ఆ పనులు జిల్లాబోర్డులు చేయటానికి ఏలాంటి ఆక్షేపణ ఉండదు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఉన్న యాభైకోట్ల రూపాయలు యివ్వటానికి ప్రభుత్వమునకు అభ్యంతరములేదు.

SRI R. B RAMAKRISHNA RAJU :—అటువంటి సందర్భములో యీ development schemes విషయములో 1956-57 వ సంవత్సరములో ఎంతో ప్రధానమైనవిషయాలు జరుగుతాయి అని అనుకొన్నాము. ముఖ్యంగా యీ village road- అవసరమే నని మంత్రిగారు చెప్పారు. కొత్తగా ముఖ్యంగా రోడ్లులేని గ్రామాలు ఉంటే, దానివెంట అన్నివిధములైన సౌకర్యాలుకూడ ఏర్పడుతాయి. అటువంటి సందర్భములో State మొత్తముమీద అన్నిగ్రామాలకు సరిపోయేటట్లుగా ఒక కోటిరూపాయలు అయినా కేటాయించి, యీ village roads అన్నీ వేయించటానికి ప్రభుత్వము ప్రయత్నించలేదని నా వాదన. ప్రభుత్వమువారు యీ గ్రాంట్లు అనో, ఆ గ్రాంట్లు అనో ఎక్కడనో ఒకచోట యిచ్చివేసి, ఆ భారమంతాగూడ జిల్లాబోర్డులమీదనే వేయకుండా రోడ్లకు కావలసిన మొత్తము జిల్లాబోర్డులకుయిచ్చి, జిల్లాబోర్డులు ఫలానాగ్రామాలలో రోడ్లువేయించు చున్నది అనే విషయము ప్రజలు తెలుసుకునేటట్లు చేస్తే, బాగుంటుంది. ఆవిధముగా ప్రభుత్వము చేయవలసిన అవసరమని అంటున్నాము. ఆవిషయములో ప్రభుత్వం ఏలాంటిసహాయము చేయకపోవడము చాలా నిరుత్సాహకరముగా ఉన్నది. ప్రభుత్వము వారికి ఎట్లాగైనా supplementary grants ఉంటూనేఉన్నవి. కాబట్టి ఈ Development schemes విషయము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చాలా ఆశాజనకముగా ఉంటుందనుకొన్నాము. అటువంటివాటిలోనైనా ఏ మాత్రము కూడ లేకపోవడము చాలా శోచనీయముగా ఉన్నవి, ఈ విషయము చెప్పటానికే నేను నా Cut motion ద్వారా ప్రభుత్వానికి చెప్పటానికి సాహసించాను. ఈ Village roads "Grants in aid" క్రిందకురావు. ఇక్కడలేవు. అక్కడ లేవు. పోనీ జిల్లాబోర్డుల విషయముచూస్తే, అక్కడ అర్థము యివ్వపలెనని అంటున్నారు. [illegible] బడటు మొమొరాండము నేను [illegible]

అర్ధభాగము ఖర్చు జిల్లాబోర్డులు భరిస్తే, తక్కిన అర్ధభాగము ప్రభుత్వము యిస్తామని అంటున్నారు. జిల్లాబోర్డులకు డబ్బులేదని మనకు తెలుసు. అటువంటప్పుడు జిల్లాబోర్డులు పెట్టుకోవాలనిఅంటే, వారికి డబ్బులేదు. కాబట్టి అది ఉపయోగపని కాదు. కనుక వారుయిచ్చేదికాదు కాబట్టి, ప్రభుత్వము యివ్వరు. కనుక యీ రోడ్ల విషయము ఇట్లాఉండవలసినదేనన్నమాటేనా? లేకపోతే వాటి విషయము యేమికావాలి? దీని కోసము ప్రభుత్వము వారు ప్రయత్నము చేయరా? Village roads కోసము కావలసినసొమ్ము ప్రభుత్వము కేటాయించినట్లయితే, యీ కోప మైన కోతతీర్మానమువచ్చి ఉండేదికాదు.

ఇకపోతే 39 క్రింద "Capital works" లో కూడ village roads కు Provision లేదు. ప్రభుత్వమువారిని డబ్బు అడిగితేలేదని అంటున్నారు. డబ్బు లేకపోవడము వాస్తవమేఅయితేకావచ్చు. 22 కోట్లనుంచి యిప్పటికి అయిదు కోట్లకువచ్చింది. ఈ అయిదుకోట్లలోనుంచి కొంతసొమ్ముఅయినా యీ Village roads కుగాను కేటాయించి ఉండినట్లయితే బాగా ఉండేది. ప్రభుత్వము ఆ విధముగా చేయకపోవడమువల్ల, యీ రోడ్లవిషయమే ఏ విధముగాను ఎత్తుకోకపోవడమువల్ల, నేను యీ కోత తీర్మానము ప్రతిపాదించవలసిన అవసరము కలిగిందని చెబుతూ విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, ప్రభుత్వానికి డబ్బులేదని మంత్రిగారే చెప్పారు. అటువంటప్పుడు ఏమిచెప్పటానికి నాకు తోచడములేదు. ఉన్నడబ్బేమో ఖర్చుచేస్తున్నామని చెప్పివేశారు. ఎప్పుడు చూచినా డబ్బు లేదన్నమాటే వస్తూఉన్నది. ఉన్నడబ్బులోనే మనం Bridges కట్టుకుంటున్నాము. తుంగభద్రనదిమీదకూడ బ్రిడ్జికట్టబోతామని చెప్పారు. కట్టితే, అందరము సంతోషించతగిన విషయమే. ఆ బ్రిడ్జికట్టితే, మనము హైదరాబాదుకు పోవటానికి రావటానికి రాకపోకల సౌకర్యాలకు అన్నింటికి అనుకూలము ఏర్పడుతుంది. దానికి అందరము సంతోషించదగినదే ఆ బ్రిడ్జికట్టిస్తే, ఎవరూ కాదనరు. ఇప్పుడు మన రాష్ట్రములో Village communication develop చేసుకోవాలంటే, వాటికి యాభైకోట్లరూపాయలు కావాల్సిఉంటుంది. అందులో కొద్దిగానైనా రోడ్లకు ఖర్చుచేయడము లేదు ఉన్నడబ్బుఅంతా యీ major roads కే సరిపోతుఉంటున్నది ఈ విధంగా ప్రతిసంవత్సరమూ జరుగుతూవుంటుంటే. యిక యీ Village roads యొక్క గతియేమికావాలి? ఇక ఏ విధముగానూ ఇవి develop కావుఅనే అనుమానము నాకు కలుగుతున్నది. ఇవి develop కావ

Sri Pillalamarri Venkateswarlu] [21st March 1956

టానికి మన మందరము మరొకమార్గము ఏదైనా ఆలోచించాల్సి ఉన్నది. కేంద్ర ప్రభుత్వమువారు యిచ్చేడబ్బుమీద ఆధారపడితే లాభములేదు. అందువల్ల Village roads విషయములో కొద్దిగానైనా శ్రద్ధవహించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రాష్ట్రములో చేయవలసినపనులు అనేకమున్నవి ప్రభుత్వానికి డబ్బులేక కొన్ని నిలిపివేసుకోవడము జరుగుచున్నది. ఈ బడ్జటులో కొన్ని పనులు చూపించారు. వాటికి Estimates వేసినట్లు బడ్జటులో చూపించారు కాని ఖర్చు మాత్రము చూపించలేదు. మేము మొదటినుంచి ఒక పాలసీలో చెబుతూవస్తున్నాము Buildings కు వ్యాపారాలకు డబ్బులేదు. గనుక, Irrigation మీద ఎక్కువగా ఖర్చుచేసి, రోడ్లకుతగ్గించ దలచుకున్నాము, అనేది ప్రభుత్వము యొక్క పాలసీ అయినప్పటికు, ఆ పాలసీ మంచిది అవునా, కాదా అనేది మనము చర్చించుకోవచ్చును. ఏ అయిటము అయినా బడ్జటులో provide చేసి, దానికి ఖర్చు చూపించకుండా ఉండే అయిటములు చాలా ఉన్నవి. మంత్రిగారికి కొంచెము టైము ఉంటే, వాటికి పేజీ నంబర్లు యిస్తాను. లేకపోతే యీ బడ్జటులో ఏ పేజీ చూచినప్పటికిని, ఒక అయిటమునకు కొంత మొత్తము కేటాయించబడడము; దానికి ఖర్చు కనబడచక పోవడము కనబడుతున్నది లేకపోతే, కొంత ఖర్చుచేసి, మిగతాది అట్లాగే ఉంచడము అయినా జరుగుతున్నది. ఈ విధముగా కొన్ని మిగిలి పోయిన works అట్లాగే ఉంచినట్లయితే, దానివల్ల ప్రభుత్వానికి ఎంతనష్టము వస్తుందో ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను ఉదాహరణ చెప్పాలంటే యిప్పుడు highways department ఉన్నది. 1955-56 బడ్జటులో 50-D-చూడండి. 1,02,91,000 రూపాయలకు estimates వేశారు. కాని revised estimates లో చూస్తే, అది 75 లక్షలకు దిగిపోయింది ఈ విధముగా చాలా మట్టుకు దించబడ్డవి ఇటువంటివి చాలా ఉన్నవి అంటే, కొన్ని కొన్ని పనులు మొదలు పెట్టడము, తరువాత అవి చేయకుండ మానివేయడము జరుగుతూ వస్తూన్నది, అయినప్పటికి ఇంకా చేయవలసిన works అన్నికూడ మధ్యలో ఆగిపోతూ ఉన్నవేమోననే అనుమానము కలుగుతున్నది, ఉదాహరణ చెప్పాలంటే, కొన్ని కొన్ని అయిటములు మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను ఒకవేళ అది నిలిచిపోయిఉంటే, ఎందువల్ల నిలిచిపోయినవో, ఇప్పుడు అవి ఏ పరిస్థితిలో ఉన్నవో, మంత్రిగారు చెప్పినట్లయితే సభ్యులకుగూడ ఉపయోగముగా ఉంటుంది ఆ అభిప్రాయముతోనే నేను, యివి మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 2 వ పేజీ చూడండి. నెల్లూరులో 12 వ District Munsiff's Court కు అని 18,500 రూపాయలు శాంక్షను

చేయటానికి estimates వేశారు. దానిమీద ఒక దమ్మిడీకూడ ఖర్చుపెట్టలేదు అది అట్లాగే ఆగిపోయింది 12-6-1952 తేదీన దానికి estimates వేశారు అప్పటినుంచి యింటివరకూ అది అట్లాగే ఉండిపోయినట్లున్నది అది ఏ పెద్ద మొత్తముకాదు. 12,500 రూపాయలు మాత్రమే ఇది చిన్నమొత్తమే కదా! అది అట్లాగే మిగిలిపోయింది అసలు అది construct చేశారా లేదా అనేసంగతి యిందులో కన్పించడము లేదు

THE HON. SRI N. SAJEEVA REDDI :—డబ్బు మిగిలిఉంటే, ఆ building ను construct చేసి ఉంటారు

SRI PILLALAMARRI VENKATESWARLU :—కర్నూలు జిల్లాలో బంగన పల్లిలో Sub-jail కట్టడానికి 23 వేలు ప్రత్యేకించారు అది అట్లాగే ఉండిపోయింది. గన్నవరం sub-jail కు compound wall కట్టాలని 21 వేలు కేటాయించారు అదీ అల్లాగే ఉండిపోయింది ఈవిధంగా చూచినట్లయితే ముఖ్యమైనటువంటివన్నీ నిలిచిపోయినాయి ఇంక educational institutions విషయం చెబుతాను. ఎల్లాగైనా పొదుపుచేసి ఈ contractor లు దోచిడే అవి కట్టగలేటట్లయితే డబ్బు ఏమైనా మిగిలితే, దానితో ఏమైనా చేయగల్గుతామేమో ఆలోచించడానికి ఈ విషయం తీసుకువస్తున్నాను. Pithapur Rajah College కి 75 వేలు sanction చేశారు Composite State లో science block కట్టడానికి 1951 సంవత్సరంలో sanction అయింది Composite State లో మనకు sanction ఐన మొత్తాలన్నీ అల్లాగే ఉండిపోయాయి ఖర్చుకాలేదు. ఇక్కడకువచ్చిన తరువాతకూడా అదేవిధంగా ఉండిపోయాయి ఆ estimates అన్నీ. ఇది ఆలోచించవలసినవిషయమని మాత్రం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. Acquisition of private land for expansion of Government Mental Hospital at Waltair దానికి 4 లక్షల 10 వేలు sanctioned amount మళ్ళీ ఆ విషయం ఏమయిపోయిందో ఏమీ తెలియదు Page 17 చూచుకున్నట్లయితే Nellore division లో 'Medical' క్రింద ఉన్న items అన్నీ అదేవిధంగా మిగిలిపోయినాయి. ఒక్కటికూడా take up చేయలేదు. Construction of out-patient ward in T.B. Hospital at Nellore అన్నారు దానికి చూపెట్టిన 83 వేలు ఖర్చుకాకుండా ఉండిపోయింది. Budget లో చూస్తే ఇదంతా ఖర్చుపెట్టబోతున్నారు అనుకుంటాం. అది budget లో revised estimate లో తగ్గుతుంది. మళ్ళీ ఖర్చుకాకుండా అల్లాగే ఉండి

పోతుంది Budget లో ఈ పద్దులన్నీ ఎందుకు వేస్తున్నారో, ఎందుకు ఆ మొత్తాలు ఖర్చు కాకుండా పోతున్నాయో ఆవిషయం ఏమీ తెలియకుండా ఉంటోంది ఈ budget అంతా ఒక గారడీగా ఉంది. Work ప్రారంభించారా? లేదా? మధ్యలో వదలిపెట్టేశారా, ఏ బ్రిడ్జో మొదలుపెట్టి మధ్యలో ఆపేస్తే ఏమవుతుంది? 1946 సంవత్సరంలో April 22 వ తేదీని construction of a Triple unit fire station with component parts at Masulipatam అని ఉన్నది. 1946 నుంచి ఎంతమంది మంత్రులు వచ్చారు ఎంతమందో మంత్రులు పోయారు. కాని అది మాత్రం అలాగే ఉండిపోయింది Item 2 page 21 లో Masulipatam Fire Station కు చూపించిన 81 వేల రూపాయిలు 1946 సంవత్సరం నుంచీ ఖర్చుపెట్టలేక పోయినారు అదేవిధంగా నంద్యాలలోకూడా కొన్ని ఉన్నాయి Contruction of a temporary fire station at Adoni అని దానికి 12 వేలు చూపించారు అదీ అల్లాగే ఉండిపోయింది. కొంతమంది సభ్యులు మా Constituency లో ఖర్చు చూపించారని సంతోషించవచ్చును కాని, నిజానికి ఆ మొత్తాలు ఖర్చుకాకుండా అల్లాగే ఉండిపోతున్నాయి ఇది ఏమండీ అంటే డబ్బులేదంటారు. Kurnool to Anantapur road కు black topping కు 26 లక్షలు sanction చేశారు ఆరు లక్షలు budget estimate వేశారు

THE HON. SRI N. SANJEEEVA REDDI :—అది తయారై పోయింది.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇదేమి న్యాయమండి, Budget లో చూపించకుండా ఖర్చుపెట్టడం, చూపించింది ఖర్చుపెట్టక పోవడం ఈ budget మాముందు ఎందుకు పెట్టడం, ఈ చేతులు ఎత్తడం ఎందుకు?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఈ road ను National Highways క్రింద తీసుకున్నారు కాబట్టి Government of India వారే డబ్బు ఇచ్చారు. అప్పుడేదో కొద్దిగా ఖర్చుపెట్టాం మనం మొదట it was state highway అప్పటికి National Highways క్రింద తీసుకోం అని protest చేశారు; Government of India వారు. But lateron they agreed to take over that as a National Highway and convert it

21st March 1956] [Sri N. Sanjeeva Reddi

into Banaras-Cape Comorin Road. ఆడబ్బు National Highways క్రింద వారు ఖర్చుపెట్టారు కాబట్టి ఇక్కడ కినబడదు. Road తయారై పోయింది

SRI PILLALAMARRI VENKATESWARLU :-చాలా సంతోషం అది National Highways క్రింద తీసుకోవటం చాలా సంతోషం. ఇంక చిత్తూరు జిల్లాలో District Board Bridges విషయమై 150 లక్షలు ఉంది బహుశా river bridge 20 వేలు budget estimate Revised estimate 15 వేల 500 వేశారు

THE HON. SRI N. SANJEEVA REDDI :-ఆ Bridge complete కావడం నేను మొన్న open చేయడంకూడా జరిగింది

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఐతే ఈ బడ్జటులో వున్న అంకెలు ఏమిటండీ. ఈ రకమైన Budget వేసి మమ్మల్ని మోసం చేస్తున్నారేమో అనిపిస్తోంది. మా జగ్గయ్యపేట road ఉంది అది చాలా important road. ఎవరూ కాదనరు దాని importance ఇప్పుడింకా పెరిగింది. మంత్రులంతా ఆ దారిని car లో వెడుతూ ఉంటారు. రోజుకు ఒక car విరిగి పోతుంది. ఆ road మీద ప్రయాణంచేస్తే. అప్పుడు మళ్ళీ state కే నష్టం వస్తుంది. ఈ car తీసి పారెయ్యండి, కొత్త car ఇవ్వమంటారు మంత్రిగారు. జగ్గయ్యపేటవారు చాలామంది నాతో ఏమి చెప్పారంటే "ఏవిధంగానైనా ప్రతి మాలి గవర్నరుగారి tour వేయించండి ఈ వైపుకు. ముఖ్యమంత్రిగారితో చెప్పి అప్పుడైనా ఇంత కంకర ఇసుక పోస్తారేమో" అని అన్నారు. Contractor లు మారుతూ ఉంటారు. ఆ రోడ్డు బాగుచేస్తామంటూ గోతులుతీశారు ప్రక్కని; దాన్ని widen చేయడానికి కాబోలు. కాని ఈ car లు బల్లు దానిలోపడి accidents వస్తున్నాయి. ఈ contractor లు ఎక్కువ డబ్బు గుంజడానికి ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువస్తున్నారేమోనని నాకు అనుమానంగా యున్నది. ప్రభుత్వంతో co-operate చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఈ Highways employees లో చాలామంది employees work charge లో ఉన్నారు. వాళ్ళ విషయం నేనూ, విజయరాఘవరెడ్డిగారు మేమిద్దరం వెళ్లి secretary గారితో చర్చించాం. వారి service provincialise చేయవలసిన అవసరాన్ని గురించి మంత్రిగారితో కూడా చర్చించాం. వారు కొంతవరకూ అంగీకరించారు. కాని

Sri Pillalamarri Venkateswarlu] [21st March 1956

orders ఇంతవరకూ రాలేదు. ఆ Secretary గారు మారారు. మళ్ళీవచ్చే Secretary గారు ఏ దృక్పథం తీసుకుంటారో. ఈ road ల maintenance కి minimum number of coolies ఎప్పుడూ అవసరం Provincialise చేస్తే ఏ benefits accrue అవుతాయో అవి వారికి వచ్చేటట్లు చేయవలసిన అవసరంఉంది. వీరిని provincialise చేస్తే తక్కిన departments లో వారినికూడా చెయ్యాలని ఒక వాదన తీసుకువస్తున్నారు. Irrigation department లో వారిని provincialise చేశారు. మిగిలినవారు అడుగుతారని వారిని list లో నుంచి తీసెయ్యలేదు. ఇంక road rollers, cement mixers లో drivers గా ఉన్నవాళ్ళున్నారు. వారిని బెదిరించి తీసివేస్తామంటూ engineers బెదిరిస్తున్నారు.

Minimum number of people ను provincialise చేయాలని, ఆ సంఘాన్ని గుర్తించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. B. Es, L. C. Es, Diploma holders మధ్య పెద్ద తగాదావచ్చింది ఎవరు బాధ్యులో నాకు తెలియదు. L. C. Es కు promotion ఇవ్వకుండా కేవలం B. Es, కు ఇస్తున్నారు. దీనివల్ల వారిలో అసంతృప్తి వచ్చిందని question hour లో చెప్పాము దీనిని rectify చేస్తున్నాం అని చెప్పారు. B. Es కు promotion ఇవ్వాలంటే 5 సంవత్సరాల సర్వీసు సరిపోతుంది. L. C. Es కు 10 సంవత్సరాలు కావాలి. B Es 5 సంవత్సరాలు లేనివాళ్లు L. C. Es 10 సంవత్సరాలు సర్వీసు లేనటువంటివాళ్లు ఉన్నటువంటి పరిస్థితులలో ఏమిచేయబోతున్నారు? Degree qualification ఉన్నదికదా అని వారినే తీసుకుంటే ఇతరులకు అన్యాయం జరుగుతుంది. ఏ పరిస్థితులలోనైనా 2: 1 ratio maintain చేయవలసిన అవసరం ఉన్నది. 5 సంవత్సరాలకు తక్కువ ఉన్నవాళ్లనుకూడా promote చేస్తున్నాము. 10 సంవత్సరాలకన్న తక్కువ service ఉన్న L C. Es. ను promote చేసి 2: 1 ratio అమలు చేయవలసిన అవసరం ఉన్నది April 1955 మొదలుకుని డిసెంబరువరకు promotion అయినవారిలో ఒకేఒక L. C. E. ఉన్నారు. మిగిలినవారందరు B. Es. 2: 1 ratio ఎగిరిపోయింది. మళ్ళీ అది restore చేయడానికి ప్రయత్నంచేస్తారా ? L. C. Es ను sufficient numbe లో promote చేయడానికి పూనుకుంటారా ? Public Service Commission వారు select చేస్తున్నారు. L. C. Es ను select చేస్తే supervisors అంటారు. B. Es ను select చేస్తే junior engineers అంటారు. ఈ selection లో

కూడా 2. 1 ratio maintain చేయవలసియున్నది. 10 సంవత్సరాలు service ఉండేబదులు 9 సంవత్సరాలుగా L. C. E. కి ఉండినా, promote చేయరు. 5 సంవత్సరాలు లేకపోయినా 2 సంవత్సరాలో ఒక సంవత్సరమో ఉంటే B. Es. ను కూడా promote చేస్తున్నారు. 10 సంవత్సరాలకన్నా తక్కువ service ఉన్న B. Es ను కూడా తీసుకుని 2; 1 ratio ఉండేటట్లు promote చేయాలని కోరుతున్నాను ఇద్దరూ చేసేపని ఒకటే. Public Service Commission select చేస్తుంది. Degree ఉన్నది కనుక B. Es నే prefer చేస్తాము అంటున్నారు. క్రిందటితడవ ఇదేపనిచేసినది. B. Es ను మాత్రమే select చేసినది, L. C. E డిప్లొమా course ఒకటి పెట్టాము అయినప్పటికి Public Service Commission వారు select చేయకుండా మీకు degree లేదు కాబట్టి select చేయడంలేదని చెప్పితే ఈ L. C. Es చాలా ఇబ్బందులు పాలవుతారు. ఆ course ఉన్నంతవరకు తప్పకుండా వారికి provision ఏర్పాటుచేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. ఇదంతా Public Service Commission లో జోక్యం కలిగించుకోవడం వల్ల. L. C. Es ఉన్నారు. వారి ratio ప్రకారం selection వారికి ఏర్పాటుచేయాలని మంత్రివర్గం దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిని neglect చేయకుండా చూడాలని కోరుతున్నాను. ఇప్పటికే చాలా అసంతృప్తి ఉన్నది. మన ఉపముఖ్యమంత్రిగారు దీనిని rectify చేస్తామని చెప్పినపుడు ఆందోళన కొంతవరకు తగ్గింది. ఇదివరకే promote అయిన వారిని ఎంతవరకు తీసివేయవచ్చునో నాకు తెలియదు. Select చేసినపుడు Public Service Commission వారు తరువాత promotions చేసినపుడు 2: 1 ratio maintain చేయాలని కోరుతున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—L. C. E diploma అనేది పాతకాలంలో ఉన్నది. వారు కొద్దిమంది ఉన్నారు. B. Es వందల సంఖ్యలో ఉన్నారు. పూర్వం L. C. Es ఎక్కువ, B. Es తక్కువగా ఉన్నపుడు ఈ 2: 1 ratio పెట్టబడింది. ఇపుడు maintain చేయవలెనా, అక్కరలేదా అనేది ఆలోచించవలెను. The number of B. Es is so large. ఈ 2:1 ratio ఉంచాలా అనే విషయమై ఏమి suggestions చేస్తారో గవర్నమెంటుకు పంపాలని Chief Engineer గారిని అడిగాము. 10 సంవత్సరాల experience అనేది temporary గా ఇచ్చిన order. Complete గా block

కాకుండా ఉండడానికి ఆ order చేశాము. It will be re-examined. 60 మంది L. C. Es ఉన్నట్లున్నారు. వారిలో కొంతమందికి promotion వచ్చి ఉంటుంది. Rules frame చేసేటప్పుడు L. C. Es ఎక్కువగా ఉండేవారు. B. Es తక్కువగా ఉండేవారు. అప్పుడుపెట్టిన rule hundreds of B Es ఉండి, కొద్దిమంది L. C. Es ఉంటే apply చేయాలా అనే విషయం ఆలోచిస్తాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ విషయమై వెంటనే ఒక చిన్న note పంపాలని కోరుతున్నాను. లక్ష 10 వేల రూపాయలు గవర్నరుగారి buildings కోసమని ఇందులో ఉన్నది వివరాలు ఏమైనా దొరకుతాయేమో అని చూశాను. దీనిని ఖర్చుచేస్తున్నారనే అనుకోవాలి. ఇది అనవసరమని అనుకుంటున్నాము. మరొకదానికి ఈ డబ్బును divert చేయాలని సూచిస్తున్నాను

SRI P. SREERAMULU :—ఉపాధ్యక్షా, ఈ రోజున ఉపముఖ్య మంత్రిగారు ప్రతిపాదించిన Civil works demand ను నేను సమర్థిస్తున్నాను. మంత్రిగారుచేసిన ప్రస్తావనలో ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి, నీటి పారుదల విషయాలపై ప్రభుత్వం ఎక్కువదృష్టిని ప్రసరించి ఎక్కువసొమ్మును కేటాయించిన సందర్భంలో ప్రత్యేకంగా రాష్ట్రంలో మనకున్న అన్నిరోడ్ల పరిస్థితిని మనం అనుకున్నంత తృప్తికరంగా బాగుచేయలేక పోతున్నందుకు వారు కూడా సభ్యులతోబాటు తమ విచారాన్ని వెలిబుచ్చారు. ఈనాడు రాష్ట్రంలో large scale లో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి విస్తరణ నదులపై వంతెనలు కట్టడం జరుగుతున్నందుకు చాలా సంతోషించవలసిన విషయం. ఈ అభివృద్ధి అభినందించవలసిన విషయమే. ఆ విషయంలో మంత్రిగారితో ఏకీభవిస్తున్నాను మనం ఎంతచెప్పినా, విశాలమైన దృష్టితో చూస్తే, ప్రజా సామాన్యం అందరికి అనుకూలంగా సౌకర్యంకలిగించి ఆహారం, ఇతర విషయాలలో అవసరమైన నీటిపారుదల Projects విషయంలో శ్రద్ధచూపించడం అవసరమే. వీటికి ప్రథమప్రాధాన్యతనిచ్చి తరువాత తక్కిన విషయాలపై కేంద్రీకరించడం ప్రభుత్వధర్మమనే విషయంలో సభ్యులందరమూ ఏకీభవిస్తున్నాము. రహదారుల పరిస్థితుల విషయంలో నియోజకవర్గాలనుంచి ప్రతినిధులుగావచ్చిన మేము స్థానికంగా మంతే కష్టసుఖాలు ప్రభుత్వదృష్టికి యథాతథంగా తీసుకురాకపోతే ... విద్యుక్త

ధర్మాన్ని నెరవేర్చినవారం కామని భావిస్తున్నాము. రహదారుల విషయం, చాలా శోచనీయంగా ఉన్నదని మాతోబాటు ప్రభుత్వంకూడా ఏకీభవిస్తున్నది. ఇతర విషయాలలో ఎంతనచ్చచెప్పినా తెల్లవారితే గ్రామాలనుంచి గ్రామాలకుకాని, గ్రామాలనుంచి మార్కెటింగ్ వసతులుఉండే పట్టణాలకుకాని, చేరలేక పోతున్నారు.అన్నిరకములగు ఉత్పత్తిదారులకు అవసరమైన మార్గవసతి లేక పోతోంది. శాసనసభ్యులు ఏగ్రామం వెళ్ళినా శాసనసభ్యులు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా, "మా నడుములు విరుగుతున్నాయి, ఎప్పుడో వేసినజిల్లాబోర్డు రోడ్ల పరిస్థితి చూడండి. మీరు ఏమిచేస్తున్నారు ? ప్రభుత్వానికి ఏమిచెబుతున్నారని," అడుగుతున్నారు నియోజకవర్గాలలోఉండే కష్టాలను తీర్చడానికి ప్రభుత్వానికి ఆర్థికస్తోమతు లేదని మేము ఒప్పుకుంటున్నాము. ముందు వెనకలు ఆలోచించి జిల్లాలవారీగా తీసుకుని ఈరోడ్ల పరిస్థితిని బాగుచేయడానికి పూనుకోకపోతే చాలా విచారకరమైన విషయంగా పరిణమిస్తుంది. దీనికై ప్రజలు ఎన్నోకష్టనష్టాలు పాల్పడ వలసివస్తోంది. గ్రామాల్లో ఉత్పత్తిఅయ్యే వస్తువులు మార్కెటింగ్ వసతులువున్న చోట్లకు తీసుకురావడానికి అయినా రోడ్లు అభివృద్ధిచేయకపోతే ప్రజలకేమాత్రం తృప్తికరంగా ఉండదని మనవిచేస్తున్నాను.

మంత్రులు దీనికి తార్కాణంగా, ఈనాడు మన అదృష్ట వశాత్తు ఇక్కడ కూర్చున్నటువంటి ముఖ్యమంత్రిగారుగాని ఈ శాఖకు అధ్వర్యము వహిస్తున్నట్టి ఉపముఖ్య మంత్రిగారు గాని, ఇతర మంత్రులుగాని అనేక సందర్భాలలో గ్రామాల్లో ప్రచారంకొరకుగాని లేక ఇతర సందర్భాలలో వెళ్ళి నపుడుగాని చూచినటువంటి విషయము అందరికీ తెలిసినదే. వారా గ్రామాలకు వెళ్ళినపుడు ఆ రోడ్లపరిస్థితిని స్థానికంగావున్న ప్రజలు చూపించి వారి కష్టనిష్ఠూరా లను చెప్పుకొన్నప్పుడు నిజంగా మనతోబాటు వారుకూడ తను సానుభూతి చూపిస్తు న్నారు. అంతేకాకుండ వారు వెళ్ళినచోట్లలో ఆ రోడ్లను నిజముగా బాగుపర చటం చాల అత్యవసరమైనట్టి విషయమనికూడా చెప్పుతూవచ్చారు. అయితే మన లోక సామెతఉన్నది "పురాణవైరాగ్యం ప్రసూతి వైరాగ్యం" అని, పురాణాలు చెప్పినంతసేపు చాలా ఆహాకారాలు చేస్తూఉంటాము. చాల వైరాగ్యాన్ని పొంది నట్లుగానే, అక్కడ భావిస్తూఉంటాము. ఇవతలకురాగానే ఆ విషయాలను మరచి పోతుంటాము. ఆలాగే ఇప్పుడు మంత్రులు చూచివచ్చినదానిని ఇక్కడ మరచిపోతున్నారని నేననటంలేదుగాని చూచివచ్చినటువంటి విషయాల్లో

నూటికి పదివంతులైనా సానుభూతితో, ఆ సమస్యలను పరిష్కారం చేయటానికి తగినటువంటి ఆర్థికస్తోమతు ప్రభుత్వానికి ఉన్నదా ? లేకపోతే అక్కడఉన్నటువంటి ప్రజలను మీరు ముందుకువచ్చి ఏ మాత్రం విరాళంగా యిస్తారు. అని చెప్పేటటువంటి కృషిఅయినాచేసి తద్వారా వారియొక్క బాధలను తీర్చడం చాలా అవసరమైనటువంటి విషయము. ప్రత్యేకంగా రహదార్ల విషయంలో నిజంగా కూడా ఉపముఖ్యమంత్రిగారికి వారిచే నిర్వహింపబడుతున్న శాఖలలోగల అధికారులు ఎన్నో ప్రణాళికలను, ప్రస్తుతంవున్న జిల్లాబోర్డురోడ్లను, Highways శాఖలోనికి తీసుకొని Up grade చేయించేటటువంటి విషయంలో వారు సిబ్బంది తయారుచేసినటువంటి కృషికి చాలా ప్రశంసిస్తున్నాము. అయినప్పటికికూడా అన్నిటిక డబ్బులోటు అడ్డువస్తున్నది. ఈ కారణంవలన ఆర్థికమంత్రిగారు దీనికి నిజమైన సానుభూతిని సమాధానాన్ని చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది. ఎందువల్లనంటే నిజంగా రైతులు భరించగలిగినా, భరించలేక పోయినా వారి ఆదాయానికి మించినటువంటి పన్నులను వేయవలసివచ్చి వేసినను, వేసినప్పుడు ఆ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని చెప్పే ఉద్దేశము గనుక, మోపబడని పన్నుల భారాన్ని విధిలేక, ఇష్టములేక పోయినప్పటికీ, మీరు విధిగా మోపి తప్పకుండా చెల్లించి తీరవలెనని సభ్యులమైన మేము ప్రజానీకానికి చెప్పుతున్నాము. రైతులు ముఖ్యంగా మధ్య రకమైన ప్రజలు కూడ సానుభూతితో, ప్రభుత్వానికి చెల్లించడానికి ముందుకు వస్తున్నారు. ఈ విషయాలను గుర్తించుకొని అడిగినవన్నీ కాక పోయినప్పటికి, అత్యవసరమైన విషయాలు బాధాకరమైన విషయాలగు రహదారీలను మరమత్తుచేసి (Minimum need of the Village) గ్రామాలకు కనీసపు అవసరమయినట్టి రహదార్ల మరమ్మతులను, ఉన్నటువంటి రహదార్లను Up grade చేయటం విషయాల్లోగాని maintain చేయటంలోగాని ప్రభుత్వము ఏ మాత్రము అశ్రద్ధ చూపించినప్పటికిన్నీ, వేలు, లక్షలూ, ఖర్చుపెట్టి వేసినటువంటి రోడ్లు మరమ్మతు సకాలంలో చేయకపోయినపుడు అవి వృధా అయిపోయి మళ్లీ, లక్షలు, వేలు ఖర్చుపెట్టి తిరిగి దానిని పునర్నిర్మాణము చేయవలసినటువంటి గొప్ప నష్టము, ప్రభుత్వానికి సంభవిస్తుంది. కాబట్టి సకాలంలో ప్రభుత్వం అధికమైనటువంటి వ్యయాన్ని ఖర్చు పెట్టవలసినప్పుడు కూడా సక్రమంగా దాన్ని maintain చేసే విషయంలో ఏ మాత్రము నిర్లక్ష్యము చేయకూడదని నేను ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. రెండవ విషయము ఈ

Second Five Year Plan లో రహదార్ల విషయాల్లో నైతేనేమి మరేయితర విషయాల్లో నైతేనేమి ఎంతో ఎక్కువగా, మనం అభివృద్ధి పొందగలుగుతామనే ఒక ఆశతో గ్రామాల నుంచి పంచవర్ష ప్రణాళికలు తయారుచేయడం, గ్రామ స్థాయిలోను, తాలూకా, జిల్లా స్థాయిలలో ప్రణాళికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం సంభవించింది. కాని ఈ రోడ్ల విషయంలో ప్రస్తావన తీసుకొస్తూ మంత్రిగారికి నేను ప్రత్యేకంగా, మా నియోజకవర్గంలో చిరకాల చరిత్ర గల ఒక రోడ్డును గురించి ఉదాహరణంగా వారి దృష్టికి తీసుకరాదలచాను. దుగ్గిరాలనుండి, ఈమని వల్లభాపురం, కొల్లిపర వరకు పోయేటటువంటి రోడ్డుమధ్య ఎన్నో, ఐదువేలకు కూడా మించిన జనాభాకలిగిన గ్రామాలు ఉన్నాయి. ఈ రోడ్డుమీద ప్రత్యేకంగా ఉప ముఖ్య మంత్రిగారుగాని, ఆర్థికశాఖ నిర్వహిస్తున్న ముఖ్య మంత్రిగారైన శ్రీ గోపాల రెడ్డిగారుగాని అనేక సార్లు ఆ గ్రామాలగుండా వెళ్లి ఆ రోడ్డును upgrade చేయవలసిన ఆవశ్యకతను స్వయంగా గుర్తించినప్పుడైనా ఈ రోడ్డును ఈ సంవత్సరములోనే Government Highways కు తీసుకోనేటటువంటి జాబితాలో Supplementary Budget లోనైనా చేర్పించి ఈ రోడ్డుకు ఎక్కువ ప్రాధాన్యత నిప్పించవలసిందని నేను ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేస్తున్నాను.

Sri. K.V.S. PADMANABHA RAJU :—ఉపాధ్యక్షా, ఉపముఖ్య మంత్రిగారు Civil Works Demand ను ప్రవేశపెట్టుతూ ఈ రోజు మన ఆంధ్ర రాష్ట్రములో ప్రధానంగా పెద్ద పెద్ద నదులన్నిటిమీద వంతెలను నిర్మించునట్లు చెప్పారు. తుంగభద్ర మీదకూడ ఒక road dam ను వేయడానికి నిర్ణయించు కున్నాము, దానిని inaugurate చేయవలసి ఉన్నదని చెప్పారు. చాలా సంతోషం. పోతే గ్రామాల్లో ఉన్నటువంటి పరిస్థితిని చూచిన ఏ గ్రామానికి రోడ్డు సౌకర్యాలు లేవు. అందువల్ల నేను చాల విచారిస్తున్నాను. ఈ పల్లెటి గ్రామాలలో ప్రతి ఐదువందల జనాభా ఉన్నటువంటి గ్రామానికి రోడ్డు నిర్మించాలనేటటువంటి దృక్పథంతో మేమొక plan తయారుచేశాము. ఆ plan ప్రకారం తీసుకుంటే 50 కోట్ల రూపాయలు అవుతుంది అని లెక్కలద్వారా తేలింది అని వారుశెలవిచ్చారు. రాష్ట్రింలోని పల్లెటి గ్రామాలకుపోతే అసలు నాలుగువేల జనాబా ఉన్నటువంటి ఆంధ్రరాష్ట్రపు గ్రామాలకు కొన్నిటికి ఈ వేళ రోడ్లుకూడాలేవు. కావున ఐదువందల జనాభాఉన్న గ్రామాలదాకా పోనక్కర లేదు. ఇది ఈనాడు ఉన్న నిజపరిస్థితి. ఆర్థిక పరిస్థితులవల్ల మన మనుకొన్నది

Sri K. V. S. Padmanabha Raju] [21st March 1956

చెసి కృతకృత్యులవకపోతున్నాము. పల్లెటి గ్రామాల్లో ఉన్నటువంటి కష్టసుఖాలను విచారిస్తున్నామేగాని పల్లెప్రాంతాలను బాగుచేయడానికి ఏమైనా మార్గమున్నదా అనే దానిపై ఇప్పటికికూడా ఒక అభిప్రాయమునకు మనము రాలేకపోతున్నాము. 50 కోట్ల రూపాయలు అవసరండుంది. దానిని ఎప్పుడు మనము సమకూర్చుకొంటాము? ఈ విషయంలో నాకు నమ్మకం లేకపోయింది అనేటటువంటిది ఉపముఖ్య మంత్రి గారు ఇచ్చినటువంటి ఉపన్యాసములో ఉన్నది. పోతే ఈ వేళ మనము గ్రామ గ్రామానికి కనీసము రోడ్ల సౌకర్యమైనా నిర్మించలేకపోతే వాళ్ల కున్నటువంటి ఇబ్బందులతో నేగాక వాళ్లు పండించినటువంటి పంటలుగాని ఇతరత్రా పండించుకున్నట్టి దినుసులుగాని దగ్గర ఉన్నటువంటి పట్టణానికిగాని లేక తాలూకా కేంద్రానికిగాని తీసుకొచ్చి అమ్ముకోవడానికి వీలులేనట్టి ఆర్థికదుస్థితి ఏర్పడుతున్నది. దీనిని మనం గుర్తించవలసిన అవసరంఉంది. త్వరగా దీనిని గురించి ఆలోచించి రెండువేలు, మూడువేలు జనాభా గలిగిన గ్రామాలవరకైనా మనం రోడ్లు వేయించ కలిగితే ఆ దగ్గర ఉన్నటువంటి గ్రామాలవాళ్లు అక్కడకు ఏ బండ్లమీదనో తీసుకొని రావడానికి అవకాశము ఉంటుంది. చిన్న చిన్న road dams, bridges విషయంలో చాల ఆలస్యంజరుగుతున్నది. "నేను ఆఫీసర్లకందరికి కబుర్లు పంపాను. నేరుగా మాట్లాడాను. గ్రామాల్లోని చిన్న కంట్రాక్టర్లు పెద్ద పనులకేమో పూనుకొని చేయలేక పనులు ఆలస్యము మవుతున్నది. దానివల్ల ప్రభుత్వానికి కూడ నష్టం వస్తుంది అన్నట్టుగా ఉపముఖ్య మంత్రిగారు చెప్పారు. నేను ఒక విషయం వారిదృష్టికి తీసుకొని వస్తున్నాను. 1952 వ సంవత్సరములో శాసన సభకువచ్చిన దగ్గరనుంచీకూడ చూస్తున్నాను. విజయనగరం నుంచీ కొత్తవలసకు వచ్చేటటువంటి రోడ్డు విజయనగరంనుంచీ శృంగవరపుకోటకు వచ్చేటటువంటి రోడ్డు ఈ రెండునూ ఉపముఖ్య మంత్రిగారికి తెలుసును. వారు చూచినటువంటివే. 1952-53 లో రెండు లక్షలు allot చేశారు. ఈ రెండు bridge లకు ఇంచుమించు లక్ష రూపాయలు తేడా ఉన్నదేతప్ప ఇంకేమి లేదు. 1956 వ సంవత్సరపు budget కు వచ్చేటప్పటికి కూడ మన budget పుస్తకాలలో వాటినే మనం చూస్తున్నాము. అక్కడ ఎంతవరకు work జరిగింది అనేది చూస్తే, ఆ విజయనగరంనుంచి శృంగవరపు కోటకు వచ్చే రోడ్డు work ఇప్పటికీ జరుగలేదు. పోతే విజయనగరంనుంచీ కొత్తవలసకు వచ్చేటటువంటి రోడ్డులో మధ్యలో మూడు నూతులు తీయడంమాత్రం జరిగింది. అంతకంటె మరేమీ జరుగలేదు. పోతే వారు శెలవిచ్చిందేమిటంటే ఆ contractor ను తొలగించి,

21st March 1956] [Sri K. V. S. Padmanabha Raju

ఇంకొక contractor కు మనం ఇవ్వాలిఅంటే notice ఇచ్చి అతనిని తప్పించాలి అని చెప్పారు. Notice ఇచ్చి తప్పించడానికి చాల అవకాశం ఉంది. నాలుగు, ఐదు సంవత్సరములు అయినాకూడ ఈ పని జరగడంలేదు. దీనివల్ల ప్రజలకుఉన్న కష్టనష్టాలనుకూడ మీరు తెలుసుకోండి. ఆనకట్టలు నిర్మించవలసి ఉన్నది. Agency అయిన అరకు వ్యాలీనుంచి ప్రజలంతా విజయనగరం మార్కెట్టుకు రావాలంటే ఆదేరోడ్డు. కొత్తవలస చుట్టపట్లనున్నటువంటి మూడు, నాలుగు వందల గ్రామాల ప్రజలు విజయనగరం రావాలంటే ఆదేరోడ్డు. విజయనగరం నుంచీ కొత్తవలసకు వచ్చేటటువంటి గండిలో ఇటునుంచి అటునుంచి బస్‌లు వస్తుంటాయి. Agency road తీసుకుంటే శృంగవరపు కోటనుంచి వచ్చే సాలూరు, జయపూరు, Agency బండ్లన్నీకూడ అక్కడికి రావాలంటే చాలా కష్టంగాను ప్రమాదభరితంగాను ఉన్నది.

ఈ సంవత్సరం అసలు bus traffic ఆగిపోయింది. దానివల్ల ఎంతో నష్టం ప్రజలకు కలిగింది. ఆ చుట్టుప్రక్కల చూసుకుంటే విజయనగరంలో Sunday market జరుగుతుంది ప్రతి రైతుకూడా అక్కడకు పోవలసిన అవసరం ఉన్నది అక్కడ పండించే దినుసు బండ్లమీద అక్కడకు తీసుకువెళ్లవలసిన అవసరం వున్నది. అందుచేత ఇవన్నీ వేగంగా తీసుకోడానికి ప్రయత్నం చేస్తామని సంజీవరెడ్డిగారు చెప్పారు. వారిదృష్టిలోకి యిదివరకు తీసుకురావడం అనేటటువంటిది జరిగింది. చాలా ప్రధానమైనటువంటి నష్టం అక్కడ జరుగుతుంది కాబట్టి దీంట్లోచూస్తే విజయనగరంనుంచి కొత్తవలసకు యిచ్చేదాంట్లో 1,50,000 రూపాయలు ఖర్చుపెట్టేటట్లు వారు చూపించారు. ఈ Budget accounts నుబట్టి చూస్తుంటే స్థానికంగా మేము చేసేటటువంటిదాన్నిబట్టి ఆ లెక్క అందులో సరిగావున్నట్లు కనిపించడంలేదు. అక్కడ మూడు సంవత్సరాల నుంచి work చేస్తున్నారు చేసేటటువంటి work ప్రతి సంవత్సరానికి ఒక మయిలు చొప్పునచేస్తున్నారు. 4 సంవత్సరాలయినది allotment 1,50,000 రూపాయలువున్నది. 1956-57 లో ఎప్పటికి పూర్తవుతుందనేది నాకునమ్మకం లేకుండాపోతున్నది రెండోది చూచుకుంటే 32,200 రూపాయలు Bondara road కు సంబంధించినది. ఈ Bondara road అనేటటువంటిది విజయనగరం కొత్తవలస road నుంచి Agency అంతటికి సంబంధించినది. రోజుకు 20 బస్సులు యిక్కడ తిరుగుతాయి. ఇది Agency కి short-cut. దీనికిచ్చిన

Sri K. V. S. Padmanabha Raju] [21st March 1956

32,000 మాస్తే యిది 2, 3 సంవత్సరాలలో అవుతుందో లేదో అనేటటువంటి అనుమానం కలుగుతున్నది. నేను ఉపముఖ్య మంత్రిగారికి మనవిచేసే దేమిటంటే ఇప్పుడున్న procedure ప్రకారంగానైనా యిప్పుడున్న contract ను cancel చేసి ఇంకో contractor కు యిచ్చయినా పూర్తిచేయించండి ఈ కనీస సౌకర్యం అయినా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని మనవి చేస్తూ విరమిస్తున్నాను

SRI K APPA RAO :—ఉపాధ్యక్షా, నేను వంతెనల విషయంలో కొన్ని సంగతులు మనవిచేయ దలచుకున్నాను. మాకు కైకలూరునుంచి ఏలూరు వరకు 12 మైళ్ల మట్టిరోడ్డున్నది దీనినిగురించి క్రిందటి Budget సమావేశంలో నేను ప్రస్తావించి వున్నాను Metalling ఏలూరు భాగంలో పూర్తయి చాల కాలమైనది. కాని కైకలూరు ప్రాంతంలో యీనాడు వేస్తున్నారు పెద్దెడ్లగాడి చిన్నెడ్లగాడి అని రెండు గాట్లున్నాయి. పెద్ద ఎడ్లుగాని చిన్నఎడ్లుగాని ఏవీకూడా బండ్లను లాగలేవు మనుష్యులే పశువులవలె బండ్లనులాగి అవతలకు దాటించడం జరుగుచున్నది. ఏలూరు ప్రాంతం ఒక decade కి పైగా అయింది పూర్తయి కైకలూరు ప్రాంతంలో యీనాటికివేస్తూ చివరకు గాడులవిషయంలో నేను మనవి చేసినప్పటికీకూడా యీనాడు ఏ కొంత మొత్తం అయినా కేటాయింపు చేయలేదని తెలియజేస్తున్నందుకు బాధగా వున్నది మన రాష్ట్రంలో—యిదివరకు అనేక సార్లు మనవిచేసి వున్నాను—ఒకే ఒక పెద్ద సరస్సున్నది అదే కొల్లేటిసరస్సు కొల్లేటి ప్రాంతంలో వున్నటువంటి ప్రజలు అనేకవిషయాలలో చాలా వెనుకబడి వున్నారు కనీసం రాకపోకల సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది ఈ దీవులలోని ప్రజలు చాలా దుర్భరమైనటువంటి జీవితం గడుపుతూ వుంటారు ఆర్థికంగా గాని సాంఘికంగా గాని అనేక విషయాలలో వాళ్లు వెనకబడివున్నారు మా తాలూకా delta area లో చాలా వెనుకబడివున్న తాలూకా దీని ఆర్థికస్థితిచాలా దీనస్థితిలో వున్నది 1,20,000 జనాభా ఉండి కనీసం 10,000 జనాభావుండే గ్రామం ఒకటికూడా లేని తాలూకా మాకు 12 మైళ్లదూరంలో ఏలూరుపట్టణం ఉండి దానియొక్క ఉపయోగం ఎంతమాత్రం మేము పొందలేకుండా ఉన్నాము. కారణం యీ గాట్లు ఈ పెద్ద ఎడ్లగాడి, చిన్నఎడ్ల గాడ్లు—వీటిమీద వంతెనలు లేకపోవడమే. రోడ్డు 10, 20 సంవత్సరాలనుంచి ఏదో ... అవుతుందని ఒకవైపు సంతోషము. ఇంకొకవైపు యీ నాగరికత ప్రపంచంలో యీ గాట్లలో పశువులకు బదులు మనుష్యులు బండులాగుతూ ఉండ

వలసివచ్చినందులకు విచారము. ఈ దీనస్థితినుంచి వమ్ములను తప్పించవలసినదని మంత్రిగారిని వినయపూర్వకంగా కోరుకుంటున్నాను. అది investigation చేస్తున్నాం అని చెబుతున్నారు. నా చిన్నతనంనుంచి యీ investigation జరుగుతూనే ఉన్నది. ఈనాడుకూడా investigation కు కొంతమంది engineers వచ్చారు. ఈ budget లో కొంత మొత్తమైనాకేటాయించబడకపోవడం చాలా ఆశ్చర్యంగావున్నది. ఉప్పుటేరు వంతెన ఈనాటికి పూర్తియినది దానికి మంత్రిగారిని అభినందిస్తున్నాను. అది చాలా వ్యయ ప్రయాసలతో అనేక అడ్డంకులవల్ల ఆలస్యంజరిగి యీ నాటికి వారి హయాంలో ప్రత్యేకంగా శ్రద్ధతీసుకని పూర్తిచేసినందుకు వారిని అభినందిస్తున్నాను. bridge open చేయడానికిగాను రావలసినదిగా తమద్వారా ఆహ్వానిస్తున్నాను. సరే మాకు కోరుకొల్లుదగ్గర ఒక bridge ఉన్నది. ఆ bridge ప్రారంభించి అయిదారు సంవత్సరాలయినది. ఇంతవరకు open కాలేదు. ఈ కోరుకొల్లు ఆకుకూరుకు మధ్య యింకో bridge ఉన్నది. అది దిమ్మలతోటి ఉండిపోయింది. ఆ దిమ్మలు కట్టి అయిదారు సంవత్సరాలయినది. పై భాగం వేయడం జరగలేదు. ఏ కారణంచేతనో అసంపూర్ణంగా వున్నాయి. కైకలూరు తాలూకాలో కనీసం రాకపోకల సౌకర్యంకలిగించే విషయంపై దృష్టి ప్రసరించవలసినదిగా వేడుకొంటున్నాను. అలాగే కొన్ని లంకలున్నాయి. కొండంగి, పెదలంక, మట్టగుంట యిటువంటి ప్రాంతాలున్నాయి. వారు headquarters కు వచ్చి వెళ్ళాలంటే 2 రోజులు ప్రయాణంఅవుతుంది అటు కల్దిండిమీదుగా కైకలూరునుంచి పెదలంక ప్రాంతానికి ఒక road చాలా అవసరం. ఒక hospital కు రావాలన్నా, తాలూకా headquarters రావాలన్నా, 2 రోజులు పడుతుంది. లింగాలదగ్గర ఒకవంతెన Planning Department వారు sanction చేశారు. 40,000 రూపాయలు estimate తో 10,000 రూపాయలు ప్రజలుకట్టారు, ఇంకో 10,000 రూపాయలు కట్టడానికి సిద్ధంగాఉన్నారు. 10 వేల రూపాయలు, పంచాయితీ యిస్తాంఅన్నారు. గవర్నమెంటువారు భరించవలసినది ఒక పదివేలే. 40 వేల రూపాయలలో 30 వేల రూపాయలు యిప్పుడు ప్రజలుయిస్తే ఒక 10 వేల రూపాయలు Government వారు యిస్తేచాలును. ఆ వంతెనకూడా యిప్పటికి మంజూరై ఎన్నోమాసాలయితే యీ మార్చిలోపల కనీసం శంకుస్థాపన జరుగుతుందనుకున్నాను. కాని అదికూడా జరగలేదు. మంజూరైన scheme కు Collector సిబ్బందిలేదని P. W. D. వారు యితర పనులున్నాయని చేయనందువల్ల lapse అయిపోతుందని నా అనుమానం.

[21st March 1956

THE HON. SRI N. SANJEEVA REDDI :—మీరు చెప్పేరోడ్లు యీ Demand లో లేవు. సరైన Demand మీద చర్చతీసుకువస్తే బాగుంటుం దనుకున్నాను.

SRI K. APPA RAO :—పెదఎడ్లగాడి చిన్నఎడ్లగాడి యివన్నీకూడా యీ Demand లోకి వస్తాయి అని నేను అభిప్రాయపడుతున్నాను. తరువాత యీ కోరుకొల్లు మొదలైనవి, District Boards కు చెందినవి. అయినప్పటికీ కూడా District Boards దివాలా పరిస్థితిలో వున్నాయి. కనుక వీటిని high-ways తీసుకోవలసిందని కోరుతున్నాను. ఈ ఏలూరు కైకలూరురోడ్డు గురించి శ్రద్ధవహించాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

SRI N. VENKAIAH :—ఉపాధ్యక్షా, ఈ శాఖామాత్యులు రోడ్లు చాలా highways కు తీసుకోలేక పోయినందుకు వారు ఒక విధమైన నిస్పృహా, విచారాన్ని ప్రకటించారనుకొంటున్నాను. ఐతే మరి 17,000 గ్రామాలున్న యీ రాష్ట్రంలో ఎన్ని గ్రామాలలో రోడ్లున్నాయో యీ గ్రామాలనుంచి ఎంత పన్ను రాబడుతున్నదో ఈ గ్రామాలకు ఎంతవరకు సహాయం జరుగుతున్నదో అది కూడా ఆలోచించి ఏ విధంగానైనా కొన్ని గ్రామాలకైనా దారి సౌకర్యం ఏర్పడే లాగు క్రమక్రమేణా అన్ని గ్రామాలలో ఏర్పడేలాగు highways కు road తీసుకోడానికి వీలయినా అన్ని విధాలా ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీశైలములో దేవుడు ఉన్నాడు కనుక సంవత్సరమునకు ఒక పర్యాయము వెళ్లి రెండు రోజులు శ్రమపడుతారు. కాని ప్రతినిత్యము తిరుగవలసిన ప్రదేశము లలో నిరంతరము బాధపడే ప్రజానీకానికి దారులు లేక అనేక బాధలు పడు తున్నారు. అటువంటి రోడ్లకైనా ప్రాముఖ్యము ఇచ్చి, ఇండియా ప్రభుత్వ దృష్టికి వాటిని తీసుకువచ్చి గ్రాంట్లు సంపాదించి మంత్రిగారు బాగు చేయిస్తారని ఆశిస్తున్నాను.

సిబ్బందుల కొఱకుకూడా మనం అనేక విధములుగా దుబారా చేస్తున్నాము. డివిజను ఆఫీసర్ల అనంతరము, రీజనల్ ఆఫీసర్లు అవసరము లేదని నేను అనుకొం టున్నాను. సూపరింటెండెంటు ఇంజనీయరు లేకుండనే వారి అధికారములను కొన్నిటిని డివిజనలు ఇంజనీయరు, కొన్ని ఛీఫ్ ఇంజనీయరుకు చూచుకు నేందుకు కు కల్పిస్తే బాగుంటుంది. అప్పుడు కొంత డబ్బు కలసి రావడానికికూడా

అవకాశము ఉంటుంది. మనం డబ్బు రాబట్టుకోవడానికి ఇంకొక మార్గంకూడా ఉన్నది. రోడ్లమీద తిరిగే బస్సులకు పన్ను విధించకుండా ఉండి, వాటికి ఆ రోడ్లు బాగు చేయించుకోమంటే బాగుంటుంది. లారీలమీద ప్రభుత్వంవారు పన్నులు వసూలు చేసుకోవచ్చును. ఆవిధంగా చేస్తే చాలా రోడ్లు అభివృద్ధి చెందుతాయి.

ప్రభుత్వంవారు కొన్ని రోడ్లు సిమెంటుతో, కొన్ని రోడ్లు తారుతోను వేస్తున్నారు సంతోషమే. కాని కొన్ని రోడ్లు అసలు నడచుటకు వీలులేకవి ఉన్నాయి. కనక అటువంటి వాటిని metalling చేయకపోయినా కొంచెము నడిచే దానికైనా అనుకూలంగా చేస్తే బాగుంటుంది. చిన్న చిన్న వంతెనలుకూడా కట్టించవలసిన అవసరం ఉన్నది. ఈ విధంగా ప్రభుత్వంవారు హైవేస్ రోడ్లను హైవేస్ క్రిందకు తీసుకొని మరమ్మతులు చేయిస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri P. NARASIMHAPPA RAO :—ఉపాధ్యక్షా, ఉపముఖ్య మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను. గ్రామాలను బాగు చేయాలని గాంధీగారి ముఖ్య సూత్రం ఆ ప్రకారంగా ఈ estimations అన్నీ కూడా జరగలేదని నేను మనవిచేస్తున్నాను. పట్టణాలకు అభివృద్ధి చేస్తున్నారు. అక్కడ తారు రోడ్లు, సిమెంటు రోడ్లు వేస్తున్నారు. వీటికొరకు ఖర్చుపెట్టేడబ్బు అంతా పల్లెటూర్లద్వారా వచ్చేదే. అది అంతయు తీసుకువచ్చి పట్టణాలలో ఖర్చు పెడుతున్నారు.

ముఖ్యముగా శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకాలో కాని 100 మైళ్ళ పొడవుగల 2 రోడ్లు ఉన్నాయి పార్వతీపురంనుంచి శ్రీకాకుళంపోయేది, పాంమారునుంచి బొబ్బిలిపోయేది. ఈమధ్య 50 మైళ్ళలోపల గ్రామ ప్రజలు పండించే పంటలను బయటకు తీసుకుపోవుటకు 70 మైళ్లు ఎన్నో కాలవలు దాటి పోవలసివస్తున్నది. సంకేలవద్ద ఒక బ్రిడ్జి కట్టినట్లయితే బత్తిన దిగ్గనుంచి, సీతంపేటకు, పాలకొండకు ఒక గంటలోపల రావచ్చును, ఈమధ్యలో ఒక గడ్డవున్నది. అది చాలా ప్రమాదముగాఉన్నది. ఎన్నో బండ్లు అందులోపడి కొట్టుకుపోతున్నాయి హఠాత్తుగా వరదవస్తుంది. ఒక్కొక్కప్పుడు 2, 3 రోజులదాకాకూడా ఆ వరద తీయదు. ఈ 2, 3 రోజులు రాకపోకలన్నీ బందుఅయిపోయి, ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు. Revised Budget లో అయినా, దానికి అవకాశం కల్పించి తొందరలో అక్కడ ఒక బ్రిడ్జి కడతారని ఆశిస్తున్నాను

Voting of Demand for Grants for the year 1956-57—(contd.)

Demand No. XXIV—Civil works-works

Demand No. XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No. XXXIX—Capital outlay on Civil works.

Sri P. Narasimhappa Rao] [21st March 1956

నాగావళిమీద బ్రిడ్జి కట్టవలయును ఆముదాలవలస దగ్గర ఒక పంచదార ఫ్యాక్టరీ కట్టబోతున్నారు. అంటువంటప్పుడు నాగావళి బ్రిడ్జి మీదుగా ఉర్లామ్, సుందవలస ఫిర్కాలవాళ్లు సులువుగా రావడానికి వీలుంటుంది. తెలిసినవారు, 60, 50 మైళ్లు చుట్టు తిరిగి అక్కడకి రావలసివస్తున్నది. అదికూడా వారు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ఆఫీసు కట్టుటకు గ్రాంటును మంజూరు చేశారు. అదే విధంగా పోలీసు ఆఫీసుకు కూడా మంజూరుచేస్తే బాగుంటుంది. అది జిల్లా అని పేరేగాని, జిల్లా ఆఫీసులు అక్కడ ఏమీ లేవు ఆవిధంగా చేస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

* SRI G. RAMASWAMY REDDI :—ఉపాధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Demandను నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ వారిదృష్టికి కొన్ని విషయాలను తీసుకువస్తున్నాను. ఇప్పుడు మన ఆంధ్రరాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి, Irrigation కు ఖర్చుపెట్టడం అవసరమే. అయినప్పటికీ Highways roads కు అంతకంటే ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరం ఉన్నదని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. Irrigation, electricity ల వలన ఏ ప్రాంతంవారు లాభం పొందుతున్నారో ఆ ప్రాంతమువారే హర్షించగలరు. కాని ప్రతి గ్రామంలోని ప్రజలు రోడ్ల విషయంలో ఎటువంటి అసౌకర్యాలు పొందుతున్నారో మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇందువల్ల electricity, irrigation ల కంటే రోడ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరంఉన్నది. మా నియోజకవర్గంలో ఉన్నకొన్ని రోడ్లయొక్క దుస్థితిని మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచినాను. కొల్లేరు, ధరణికోట రోడ్డుకు క్రిందటి బడ్జెట్‌లో ఒక లక్ష రూపాయలు కేటాయింపు చేశారు. Central aid తో పని ప్రారంభించినారు. అది పూర్తికావస్తోంది. దానిని ఆవిధంగా మట్టి రోడ్డుగా ఉంచినట్లయితే లాభంలేదు. ఆ రోడ్డు కృష్ణా నదీ తీరాన వరదలువచ్చే ప్రాంతములోనున్నది. దానిని గట్టిగా metalling చేయకపోతే ఖర్చుపెట్టిన లక్షరూపాయలుకూడా వృధాగా కృష్ణా నదీ గర్భంలో పోసినట్లవుతుంది. కాబట్టి దీని విషయమై వెంటనే metal చేయుటకుగాను Central Government కు శిఫార్సుచేసి పని జరిగేటట్లు చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా అచ్చమ్మపేట-మాదిపాడు రోడ్డు ఉన్నది [illegible] పని కొనసాగేటటు చేయించవలసినదని కోరు

తున్నాను. తాలూకా Headquarters office కు వెళ్ళవలెనంటే అమరావతి నుండి సత్తెనపల్లికి రోడ్డు ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో అమరావతి ప్రాంత ప్రజలు సత్తెనపల్లి వెళ్ళవలెనంటే దాదాపు 50, 60 మైళ్లు పోవలసివుంటోంది. ఈ చుట్టు ప్రక్కల ఉండే దాదాపు 20 గ్రామాలలోని 4,5 వేలమంది ఈవిధంగా అవస్థపడు తున్నారు. ఈ రోడ్డు విషయమై ప్రభుత్వంవారు అతి శ్రద్ధగా ఆలోచించి దీనిని National Highways Road గా తీసుకోవాలని నేను మంత్రిగారిని కోరు తున్నాను. వొడ్లేరునుంచి ధరణికోట పోయే రోడ్డుకు metal వేస్తూ అదే రోడ్డును అమరావతినుండి మంగళగిరివరకు పొడిగించినట్లయితే ఈ ప్రాంత ప్రజలు సరాసరిగా Krishna Regulator Bridge కి వెళ్లుటకు అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వంవారు ఇవన్నీ ఆలోచించి తగినవిధంగా చేయాలని కోరుతున్నాను. సంజీవ రెడ్డిగారు irrigation లో చూపిన శ్రద్ధ highways రోడ్ల విషయంలోకూడ చూపవలసినదిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

*SRI K. VENKATARATNAM :—ఉపాధ్యక్షు మహాశయా! ఈనాడు ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Demand ను నేను బలపరుస్తున్నాను. కృష్ణా జిల్లాకు సంబంధించిన 2, 3 రోడ్లను గురించి ప్రధాన విషయాలను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసికొనివస్తున్నాను. మచిలీపట్నంనుండి విజయవాడవరకు హైవేసురోడ్డు, విజయవాడ to హైద్రాబాదువరకు ఒక National highways road ఉన్నది. కేంద్రప్రభుత్వం ఈ రోడ్డుకుగాను పూర్తిగా డబ్బుఇచ్చుచున్నది. ఇది Grand Trunk Road, అతిప్రధానమైనరోడ్డు. ఇట్టి పరిస్థితులలో ఈ రోడ్డు చాలాకాలంనుంచి మరమత్తులు లేకుండా ఉండడం చాలా శోచనీయమయిన విషయ మని చెప్పకతప్పదు. ఆ రోడ్డు నందిగామనుంచి 22 మైళ్లవరకు సామాన్యమాన వుడుగాని, పశువులుగాని నడవలేనిస్థితిలోఉంది. ఎక్కడయినా ప్రపంచములో నేషనల్ హైవేసుకు ఇటువంటిరోడ్డు ఉందని నేను అనుకోను. ఇప్పుడు ఆ రోడ్డు మీద Bus గాని, లారీగాని మనిషిగాని ఎంతో బాధతో వెళ్లవలసినస్థితిలో ఉన్నది. పాడైపోయిన ఈ రోడ్డుమీద జరిగే ప్రమాదాలు లెక్కలేకుండా ఉంటున్నాయి. ఈ 22 మైళ్లు పొడువుగల రోడ్డులో ప్రతిరోజూ బస్సులు లారీలు చెడిపోతూ అనేకము నిలబడిఉంటాయి. ఈ National highways road ఈ విధంగా అధ్వాన్నపరిస్థితులలో ఉందిఅంటే ఆయా department వారు ఎంతవరకు శ్రద్ధ వహిస్తున్నారో ఆలోచించవలసియున్నది. 1953 సం॥ ప్రకాశంగారి మంత్రివర్గ

Sri K. Venkataratnam] [21st March 1956

హయాంలో సంజీవరెడ్డిగారు ఈ శాఖకు అధిపతిగావుండగా నేను కాంగ్రెసు కమిటీ తరఫున ఒక deputation వచ్చి మెమొరాండం ఇచ్చాను. అయినప్పటికీ ఇంత వరకూ ఆ రోడ్డును బాగుచేయించలేదు. రోడ్డువేయుటకు కంకరగుట్టలు పోసినారు. బస్సులు, లారీలు నడుపుకునేవారు, ఆ రోడ్డుమీద నడిచేవారు ఎల్లప్పుడూ దానిని గురించి విమర్శిస్తూఉంటారు. ఆ రోడ్డు National highways road అని అనుకోడం చాలా బాధాకరమయిన విషయం. Tenders పిలిచారు. పనిమాత్రం జరుగుటలేదు. ఈ సంవత్సరం మార్చి నెలలో పుగా పని జరుగుతుందని చాలామంది ప్రజలు ఆశించారు. ఇంతవరకూ ప్రారంభించలేదు. కంకరగుట్టలుమాత్రం రోడ్డు మీద ఉన్నవి. ఎప్పటికి పని జరుగుతుందో, తెలియదు. ఇప్పుడు యింజనీర్లను, కంట్రాక్టర్లను అడిగితే నీరులేదని చెబుతారు. ఈస్థితిలో National highways roads వున్నాయంటే ప్రభుత్వపరిపాలన ఏ విధంగా సాగుతున్నదో ఒకసారి ఆలోచించుకోవలసిందని ఉపముఖ్యమంత్రి గారికి మనవిచేయుచున్నాను. ఇప్పుడు ఆరోడ్లను బాగుచేయించకపోతే పూర్తిగా పాడైపోతాయి. మచిలీపట్నం హైదరాబాదురోడ్డు ప్రావిన్షియల్ గవర్నమెంటుదైయున్నది. 22 వ మైలునుంచి 30 వ మైలువరకు అంతులో ప్రత్యేకంగా మూడుమైళ్లు ఎడ్లబండ్లుకూడ నడవలేనిస్థితిలోఉన్నది. ఉయ్యూరు పంచదార మిల్లుదగ్గరనుంచి సుమారు 3 మైళ్లుదూరం బస్సు 6,7 మైళ్ల కంటె ఎక్కువవేగంగా వెళ్లుటకు వీలులేని పరిస్థితిలోఉన్నది. వీటినన్నింటినీ ఎప్పుడు బాగుచేయించగలరు ? ఈనాడు బడ్జెటులో డబ్బులేదు. Budget లోటుగా వుందని మేముకూడా ఒప్పుకొంటాము. కాని ఈ స్టేటుకు సంబంధించిన హైవేసు road ను బాగుచేయించకపోతే వచ్చేసంవత్సరానికి ఇంకా కొన్నిమైళ్లు రోడ్లు పాడైపోతుంది. అప్పుడు అదనంగా కొన్నిలక్షలు ఖర్చుపెట్టవలసివస్తుంది. ఈ రోడ్లను 22 వ మైలునుంచి 36 వ మైలువరకు వెంటనే బాగుచేయించవలసిన అవసరం ఉన్నదని మంత్రిగారికి మనవిచేయుచున్నాను.

ఇక bridges సంగతి చూసుకుందాము. National highways కు సంబంధించినవాటిలో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో జగ్గయ్యపేట to బోడకల్లు రైల్వేస్టేషనుకు రోడ్డువుండియున్నది. లింగాలవద్ద పెద్దదిఅయిన మునియేరుకు బ్రిడ్జి కట్టుటకు పంచవర్ష ప్రణాళికలో చేర్చినారు. ప్రథమ పంచవర్ష ప్రణాళిక అయిన తరువాత 2వ పంచవర్ష ప్రణాళికవచ్చిననూ దాని నిర్మాణం ఏమియూజరుగలేదు. దానిని ఎప్పుడుచేస్తారు ? దీనిని చేస్తారో చెయ్యరో ? అనే సందేహంకల్గుచున్నది.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చినా ఇంతవరకు ఏమియు చేయనందున అను మానానికి హేతువు అగుచున్నది. గత సంవత్సరం బడ్జటులో 10 వేల రూపాయలు కేటాయించినారు. ఈ సంవత్సరం అసలు ఏమీ చూపలేదు. వేలకొలది ప్రజలకు రహదారిగానున్న యీరోడ్డు బ్రిడ్జి వెంటనే కట్టవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించవలెను అని కోరుచున్నాను.

జిల్లాబోర్డులరోడ్లుకూడా పాడైపోతున్నాయి. వాటిని maintain చెయడంలో ఆ department కు అధికారులయిన Divisional Engineers ను అడిగినప్పటికీ మెయింటినెన్సుకు ఏమియు యిచ్చుటలేదనుచున్నారు. మరామతుకు డబ్బు యివ్వనందువలన ఆరోడ్లు పూర్తిగా పాడైపోతున్నవి. దాదాపు 4, 5 సం లనాడు foundation వేసి కట్టుటకు ప్రారంభమైన జిల్లాబోర్డు వంతెనలు nnn లేక బ్రిడ్జీలు పూర్తికాకుండా ఉండిపోయినవి. దివితాలూకా శ్రీకాకుళం రోడ్లమీద గూడేరు వంతెన 3 సంవత్సరాలనాడు ప్రారంభించి సొమ్ములేక అలాగే ఉండిపోయింది. గుంటూరుదగ్గర ఒకటి ప్రారంభించారు. ఆ విధంగానే ఉండిపోయింది. ఈవిధంగా కైకలూరు తాలూకాలో ఆవకూరు కోరుకొల్లు వంతెనలు ఆగిపోయియున్నవి. జిల్లా బోర్డులకు సంబంధించిన మిగతా రోడ్లన్నీకూడా పాడైపోతున్నాయి. జిల్లాబోర్డుల రోడ్లను ప్రభుత్వంవారు తీసుకోవడమా లేదా అనే విషయమును ప్రధానంగా ఆలోచించవలసిన బాధ్యతవున్నదని మంత్రిగారికి మనవిచేయుచున్నాను.

తిరువూరునుంచి రాజవరం 22 మైళ్లు పొడుగురోడ్డు ఉన్నది. అటువంటి రోడ్లను జిల్లాబోర్డు manage చేయలేదు. అటువంటివాటిని ప్రభుత్వం తీసుకోవాలి. ఉయ్యూరునుంచి తేలప్రోలుకు 18 మైళ్ల రోడ్డుఉన్నది. అటువంటి పెద్ద రోడ్లను జిల్లాబోర్డు భరించలేనిస్థితిలో ఉన్నదికనుక ప్రభుత్వంవారు తీసుకొని మరమ్మతు చేయవలసిన బాధ్యత ఉన్నది. నందిగ్రామునుంచి జగ్గయ్యపేటవరకు ఉన్న National highways road ను తొందరలో బాగుచేయించాలి. లేనిచో అనేక ఇబ్బందులకు గురికావలసివస్తోంది. ప్రతిదినం గవర్నమెంటును నిందాపూర్వకమైన విమర్శనలు చేస్తున్నారు. దీనిని వెంటనే బాగు చేయించవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా highways కు సంబంధించిన రోడ్లనన్నింటిని బాగు చేయించాలి క్రొత్తరోడ్లువేయకపోయినా, ఉన్నరోడ్లనైనా బాగుచేయించాలి. జిల్లాబోర్డు రోడ్లను ప్రభుత్వం తీసుకొని ఏదో 20, 30 మైళ్ల limit పెట్టుకొని ప్రభుత్వము స్వాధీనము చేసుకోవాలి.

Sri K. Venkataratnam] [21st March 1956

ఆవిధముగా ప్రభుత్వముతీసుకొని ఆరోడ్లను బాగుచేయక పోయినట్లయితే జిల్లా బోర్డు బాగుచేయలేదు. నిజంగా అసలుస్వరూపమే లేకుండా రోడ్లు పోయేపరిస్థితి వస్తుంది. 2 వ పంచవర్ష ప్రణాళిక వచ్చేటప్పటికి ఈ రోడ్లను బాగుచేసుకొనకపోతే ఏమీ ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఉన్నటువంటిరోడ్లు మరమ్మతుచేయక అన్నీ పాడైపోతే ఇకముందు వచ్చే డబ్బుఅంతా వాటికే ఉపయోగించవలసి ఉంటుంది. కాబట్టి ప్రభుత్వంవారు ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి తగినచర్య తీసుకొనవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

SRI P VENKATARAYANAPPA :-ఉపాధ్యక్ష మహాశయా, ఈరోజు మన ఉపముఖ్యమంత్రిగారు ప్రతిపాదించినటువంటి Demand ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. వారి ప్రతిపాదనలో గోదావరి, కృష్ణ, తుంగభద్ర మొదలైన పెద్దపెద్ద నదులపై అనేక bridge పనులు ఏర్పాటు చేశామని ఆపనులు సత్వరంగా జరుగుతున్నాయని వారు మనవిచేసినారు. ముఖ్యంగా మా గోరంట్ల గ్రామంవద్ద చిత్రావతినది ప్రవహిస్తున్నది. అక్కడ bridge కోసం అనేకతూర్లు మంత్రిగారికి మనవిచేసుకొన్నాను. వారుకూడా పరిశీలనచేసి అచటి సాధకబాధకాలను వారిమనసుకు తీసుకొన్నారు. ఆ విషయమై estimates కూడా తయారుచేశారు అయితే ఇంతవరకు పని ప్రారంభించలేదు ఆ మార్గంలో కనీసం రోజుకు 20, 30 బస్సులైన తిరుగుతూ వుంటాయి. ఇవిగాక అనేకమైన లారీలుకూడా పోతున్నాయి. ఏటికి ఇవతలిగట్టున high school ఏర్పాటు చేయబడి ఉన్నది. బాలురకు ప్రజలకు ఆ నది పారుసమయమందు రాకపోకలు బొత్తిగా దుర్లభమవుతున్నవి. ఈవిషయమై త్వరగా ఆలోచించి సాధ్యమైనంత త్వరలో bridge ని తయారుచేయించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ఉన్నటువంటి causeway అంతాకూడా సిమెంటు కాంక్రీటు కొట్టుకొనిపోయి ఇసుకకడ్డీ తేలి రాకపోకలకు, బస్సుల ప్రయాణాలకు చాల అననుకూలంగా ఉన్నది. ఒకవేళ bridge పని ఆలస్యమయ్యేటట్లయితే causeway నయినా త్వరలో బాగు చేయించి రాకపోకలకు అనుకూలంగా వుండేటట్లు చేయవలసిందిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

M. SATYANARAYANA RAJU :—అధ్యక్షా మహాశయా, ఈ Civil works అనే పద్దును ఉప ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించి వారు చెప్పిన ఉపన్యాసంతో కూడా నేను ఏకీభవించనందుకు చాల విచారపడుతున్నాను.

21st March 1956] [Sri M. Satyanarayana Raju

ప్రస్తుతం ఇప్పుడున్న policy లో ప్రతి కార్యక్రమంకూడా ఉన్నవారికే చూడడం అంటే ఉన్న రోడ్లే బాగుచేయడం అవుతోందిగాని అభివృద్ధికరంగా ముందుకు పోయే విధానం లేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. మంత్రిగారు కూడా "ఈ దిగువ పద్దులలో ఏమి పనిచేయక పోవడంవల్ల సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. వాళ్లతోపాటు నేనుకూడా విచారపడుతున్నాన"ని చెప్పారు. మంత్రిగారు మనతో విచారించి, మనం వెళ్ళి ప్రజలదగ్గర విచారించితే ప్రయోజనం లేదు. ప్రస్తుతం మన ఆర్థిక విధానం బాగాలేదు, అందువలన ఏమి చెయ్య లేక పోతున్నామని చెపుతున్నారు. అయితే ఉన్నదానితో సర్దుబాటు చేసుకోవడానికి వీలుకాదా అని అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్న రోడ్లకు చేస్తున్న మరమత్తు చార్జీలు చాలా దుబారాగా ఉన్నవని చెప్పుతున్నాను ప్రతి గ్రామంలోను రహదారి సౌకర్యాలు లేనప్పుడు ఇప్పుడున్న రోడ్లకే హెచ్చు డబ్బు వ్యయంచేసి, సిమెంటు కాంక్రీటు, black top రోడ్లు వేయడానికి అవసరం ఏమి ఉన్నది? ప్రస్తుతం granite metal తో దానిని maintain చేసి సిమెంటు కాంక్రీటుకు, black topping కు అయ్యే అధిక ఖర్చుతో మిగతా రహదారి అభివృద్ధి చేయడానికి అభ్యంతరం ఏమి ఉన్నదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇంత వ్యయం చేసినందువల్ల అధిక ప్రయోజనమేమైన ఉన్నదా అంటే అదీలేదు. ఏదో రోడ్ల వెంబడి ధూళి పైకిరాకుండా dustless రోడ్లు చేయాలనే సంకల్పం తప్ప మరేమి లేదు. Black top వేసిన రోడ్డు, granite metal తో repair చేసిన రోడ్డు ఇంచుమించుగా రెండు సమానంగానే ఉంటాయి. సిమెంటు కాంక్రీటు చేసిన రోడ్డు మరమ్మతుకు రావడానికి చాల వ్యవధి పడుతున్నది గాని black top చేసిన రోడ్డు, granite తో చేసిన రోడ్డు రెండు ఇంచు మించుగా మరమత్తుకు ఒకే time లో వస్తున్నాయి. కాబట్టి ప్రస్తుత పరిస్థితులలో black top చేసేందుకు పెడుతున్న ఖర్చు అంతా వృధా అని చెప్పడానికి సాహసిస్తున్నాను. గ్రామాలలో రోడ్లు వేసే పని జిల్లా బోర్డులది. అందుచేత ఆ విషయం ఇప్పుడు మాట్లాడవద్దు. District Boards గురించి వేరే Demand వస్తుందని చెప్పి సెలవిచ్చారు. జిల్లా బోర్డులకు డబ్బిచ్చే దాతలు ఎవరు? Grants ఇచ్చేది ప్రభుత్వమే. కార్య నిర్వాహణ చేసేదికూడా ప్రభుత్వమే. District Boards ప్రస్తుతం ఉన్న పరిస్థితులనుబట్టి అది ఒక Post Office గా ఉంది. డబ్బు ఇచ్చేది ప్రభుత్వం, కార్య నిర్వహణ చేసేది ప్రభుత్వమే అంటే Highways Department అయినా జిల్లా బోర్డులు మధ్యవర్తిగా వ్యవహరిస్తుందిగాని executive body గా వ్యవహరించడం

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)

Demand No. XXIV—Civil works-works

Demand No. XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No. XXXIX—Capital outlay on Civil works

Sri M. Satyanarayana Raju] [21st March 1956

లేదు. కాబట్టి దీనికికూడా తగిన అధికారం, తగిన funds వాటిలో పని చేయించాలిగాని వేరే Engineering Department ను వేసి పనిచేయించి జిల్లా బోర్డులు పని చేయడంలేదని చెప్పడం మంచిదిగాదు. జిల్లా బోర్డుంటూ నామకః పెట్టి ఏదైన అక్రమము జరిగితే జిల్లా బోర్డును వెళ్లి అడగండి అది చేస్తుందని చెప్పడం కూడ మంచిదికాదు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—రేపు ఆ Demand వేరేవస్తుంది, కాబట్టి ఇప్పుడు చెప్పినమాటలే రేపు చెప్పవచ్చు. ఇప్పుడు Police Demand ను గురించి examine చేస్తున్నప్పుడు engineering గురించి Engineering Demand వచ్చినప్పుడు Co-operative గురించి మాట్లాడకుండా ఇప్పుడు చెప్పినటులే రేపటి Demand లో చెప్పవచ్చు. అందుకే divide చేశారు. లేకపోతే ఈ Demand ను రద్దుచేసి రెండు కలిపివేసినా వేయవచ్చు.

SRI M. SATYANARAYANA RAJU :—ఇది clear గా ఒకదాని కొకటి సంబంధంఉన్నది. అందుచేత ఈ విషయాన్ని ముట్టుకోకూడదని చెప్పి నిర్ధారణ చేయడానికి వీలులేదు ఇప్పుడున్న పరిస్థితులనుబట్టి మంత్రివర్గంలోకూడా ఒక మంత్రిగారిని విడదీసి ఇంకొక మంత్రిగారితో మాట్లాడడంకూడా సాధ్యంకాదు. అందుచేత ఒక విషయం మాట్లాడేటప్పుడు రెండోవిషయంకూడా మాట్లాడితే తప్పుగా భావించరాదని నేను మనవిచేస్తున్నాను.

వంతెన నిర్వహణలోకూడా చాల జాప్యం జరుగుతున్నది. వేగావద్ద భీమసింగ్ వద్ద, నెల్లిమర్లవద్ద వంతెనలు sanction అయి, estimates అయి 3, 4 సంవత్సరాలు అయింది. ఈ సంవత్సరం వాటిక్రింద లక్ష రూపాయలు చూపించినారు. కాని పని ప్రారంభించలేదు చిట్టివలస గ్రామంలో గోస్తానదికి, సంకిలి దగ్గర నాగవరం మీదుగా కట్టవలసిన bridge, sanction అయి పనులు ప్రారంభించిన తరువాత కూడా ఆలస్యమవుతున్నప్పుడు వేగా మొదలైన బ్రిడ్జీలకు estimate అయి ఈసంవత్సరం token grant చూపించారు. ఇది ఎన్నాళ్లు పడుతుందో చెప్పడానికికూడా అవకాశంలేదు. అందుచేత ఈ పనులన్నీ ఆలస్యం అవుతున్నందువల్ల డబ్బంతా వృధా అయిపోయి ప్రభుత్వానికికూడా నష్టం సంభవిస్తుంది. అందుచేత ఈ పనులన్నీ త్వరితగతిని అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. రోడ్లువేసే పద్ధతిలోకూడా కొంచెము వెనుకబడిన ప్రాంతాలలో అట్లాగే ఉంచడంకూడా శోచనీయమైన విషయమే. అన్నిటికంటె కడప జిల్లా backward —

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)
Demand No. XXIV—Civil works-works.
Demand No. XXV—Civil works-Establishment and Tools and Plant.
Demand No. XXXIX—Capital outlay on Civil works

21st March 1956] [Sri M. Satyanarayana Raju

కంటే వెనుకపడిన జిల్లా శ్రీకాకుళం జిల్లా ఈ మధ్యనే గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం camp కు వచ్చినప్పుడు వారికి ఆ ప్రాంతమంతా చూపించినాము ఈవిషయంలో మామూలుగా లెక్కలు వేయవలసివచ్చినప్పుడు కడప జిల్లాలో square mile 1కి 2.7 mileage ఉన్నట్లయితే శ్రీకాకుళం అంతకన్న తక్కువగా ఉన్నది. చీపురుపల్లి తాలూకాలో లెక్కవేసినట్లయితే square mile 1కి 1.4 గాని లేక 1 5 గాని mileage ఉన్నది. Scheme [illegible]లో మామూలు సీటితీరువా మొదలైనవి లేకపోయినప్పటికి ప్రస్తుతం మాంగనీస్ ore బయలుదేరడంవల్ల ఈ manganese transhipment కు పడుతున్న బాధలు చాలావరకు ఇదివరకే నేను చెప్పిఉన్నాను. దీనినిగురించి కలెక్టరుకు వ్రాశాము. ప్రభుత్వం దానికి సంబంధించినటువంటి మంత్రిగారికికూడా వ్రాసినాము. ఫిబ్రవరి నెలలో మూడుప్రమాదాలు జరిగినాయి గర్భానుండి గరివిడికి లారీలో మాంగనీస్ ఓర్ తీసుకువస్తున్నప్పుడు ఆ రోడ్డు చక్కగాలేక, steering, out of control అయి పోయి 3 ప్రమాదాలు జరిగాయి. ఈ సంగతి మేము కలెక్టరుగారికి వ్రాసినాము ప్రశ్న రూపంలోకూడా ఇచ్చినాము. అయినప్పటికి వీని కెటువంటి దర్యాప్తు ఇంత వరకు జరగలేదు. ఇప్పుడు మనకు డబ్బు ఎక్కువగా లేకపోతే లేకపోవచ్చు కాని ప్రస్తుతము కేవలం ఒక agriculture కు electricity కి కేంద్రీకరించి ఉన్న డబ్బు అంతా వాటికి ఖర్చుచేస్తున్నాము. ఈవిధంగా తతిమా విషయాలు ఆలోచన చేయడానికి వీలులేనప్పుడు, దీనివల్ల చాలా ప్రతిబంధకాలు ఉన్నాయి ఎందువల్ల నంటె గ్రామాలలో రహదార్లు లేనప్పుడు, అక్కడ చప్పున ఎవరికైనా జబ్బుచేస్తే, వైద్య సౌకర్యము అక్కడలేదు. బయట ఊర్లకు తీసుకుపోవడానికి వీలులేకుండా ఉంటుంది. సరియైన రోడ్లు లేనిదానివలన, స్త్రీలు ప్రసవించే సందర్భాలలోకూడ వారికి వైద్య సౌకర్యాలులేకుండా చాలా కష్టపడవలసిన పరిస్థితులున్నాయి రహదార్లు లేకపోతే, డాక్టరును పిలుచుకొనివచ్చే దానికి కష్టముగా ఉంటుంది. లేక ఈ patient ను అక్కడికి తీసుకొనిపొయ్యేదానికికూడ కష్టంగా యుంటుంది. దీని ఫలితంగా, గ్రామాలలో అనేక సందర్భాలలో ఈ రహదార్ల సౌకర్యంలేకుండా, వైద్య సౌకర్యం లేకుండాపోయిన కారణంచేత అనేకమంది చనిపోతున్నారు. వారు బ్రతికే యోగములేదనుకొంటే, దానికి ఏమిచెప్పలేము. కాని ప్రజలకు గ్రామాలలో వైద్య సౌకర్యము ప్రభుత్వము కల్పించలేదనే నింద మాత్రము చాలా ఉన్నది. అందుచేత ఈ రహదార్ల విషయం త్వరగా ఆలోచించి గ్రామాలలో ప్రజలకు కావలసిన సౌకర్యాలు వారికి అందుబాటులో చేసినట్లయితే, వారి కష్టాలుపోతాయి. కనుక ప్రభు

Sri M. Satyanarayana Raju] [21st March 1956

త్వము ఉన్న డబ్బు అంతా కేవలము irrigation కు, electricity కి కేంద్రీకరించినంత మాత్రాన అది అభివృద్ధి కాదు. ఎన్నో కష్టసుఖాలున్నాయి. సరియైన రహదార్లు లేకపోతే మంత్రులు గ్రామాలలో, పర్యటనచేయలేరు. అక్కడ ఏమి జరుగుతున్నదో పరిస్థితులు ఏవిధంగా ఉన్నవో వారికి తెలియదు. మేము ప్రజలకు ఏమి చెప్పినా, వారి అభిమానము చూరగొనడానికి ఆవిధంగా చెప్పామని అనుకొంటారు. కాని, శాసనసభ్యులు చెప్పింది ఎంతవరకు నిజమో, అబద్ధమో తెలుసుకోడానికి మంత్రులకు అవకాశముండాలి ఇప్పుడు మామూలుగా towns కు తప్ప పల్లెటూళ్ళకు వెళ్లడానికి మంత్రులకు అవకాశములేదు. పోనీ నడచి వెళ్లడానికి అవకాశమున్నదా అంటే, ఆ విధముగా ఉండదు. అందుచేత మంత్రులకు మామూలు administration వ్యవహారం చూడటానికి అవకాశం లేదు. పర్యటనచేసే ప్రజల కష్టసుఖాలు చూడడానికికూడ అవకాశము లేకుండా ఉంది. కాబట్టి ఈ irrigation కు, electricity కి ఎంత ప్రాముఖ్యత ఎంత ఉద్రిక్తత చూపిస్తున్నారో దానికి సమానంగాను లేక సగమైనా పల్లెటూళ్లలో communications అభివృద్ధి చేయడానికి చూపించినట్లయితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. మంత్రులుకూడ అక్కడికి వెళ్లి, అక్కడి పరిస్థితులు తెలుసుకోడానికి వీలుంటుందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను,

SRI A. BAPINEEDU :—అధ్యక్షా, రోడ్లు విషయంలో, అసలు మొత్తంమీద డెల్టాలలోగాని, మెట్టప్రాంతాలలోగాని రోడ్ల సౌకర్యం బాగున్నదని చెప్పడానికి వీలులేదు. అందులో ముఖ్యంగా డెల్టాప్రాంతాలలో చాలా వర్షాలు రావడంవల్ల రోడ్లు చాలా పాడైపోయినాయి. మంత్రిగారు "మనకు funds లేవు, వాటి maintenance కే సరిపోవడంలేదు" అని సెలవిచ్చారు. ఆ మాటనిజమే, అయితే important roads విషయంలోనైనా మనము శ్రద్ధతీసుకొని వాటిని బాగు చేయవలసియుంటుంది. మెట్టప్రాంతాలలో రోడ్డులేక పోయినప్పటికి, ఏదో అవి ఇసుకరాళ్ల ప్రాంతాలు కాబట్టి, బండ్లలో ఏదోవిధంగా సరుకులు తెచ్చుకోడానికి అవకాశాలు ఉన్నాయి. కాని ముఖ్యంగా delta area లో, black cotton soil ఉన్నటువంటి ప్రాంతాలలో సరియైన రోడ్డులేనిదే ఆ విధంగా బండ్లు పోవడానికి వీలులేదు. ఎక్కడైన hospitals కుగాని మరెక్కడికైనాగాని పోవాలంటే చాలా కష్టంగాయుంటుంది. అందుచేత Delta areas లో ఎక్కువగా శ్రద్ధ వహించి అక్కడరోడ్లు మరమ్మతు చేయించవలెనని మనవిచేస్తున్నాను. Roads

condition, వాటి మరమ్మతు విషయం అటుఉంచి, Highways department war days లోనుంచి develop అయినటువంటి mentality ఇంకా తగ్గవలసిన అవసరంఉన్నది. Highways Engineers గాని Assistant Engineers గాని ప్రజానుకూలంగా పనులు చేయడంలేదు అనే అపకీర్తిమాత్రము ఈ Highways department లో ఉన్నదని చెప్పడానికి సందేహంలేదు రోడ్లువేసే విషయంలో contractors లోటువల్ల అయితేనేమి, అధికార్లయొక్క లోటువల్ల అయితేనేమి, war days లో వలెనే పనులు సరిగా జరగడంలేదు. ఈ విషయంలోకూడ మంత్రిగారు శ్రద్ధవహించి సరిగా పనిజరిగేటట్లు, చూడవలసినదని కోరుచున్నాను. మనది National Government కాబట్టి ప్రజాసౌకర్యముకొరకుచేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. రెండవది పశ్చిమగోదావరిజిల్లాలో, డెల్టా ప్రాంతాలలో రోడ్లు చాలా పాడైపోయినాయి. ఇదివరకు ఈ విషయం గురించి చాలాసార్లు deputation వెళ్లాము, మన సంజీవరెడ్డిగారిదగ్గరికే కాకుండా నాగేశ్వరరావుగారి దగ్గరకుకూడ వెళ్లాము. జిల్లాబోర్డుల విషయమురేపు వస్తుంది కాబట్టి వాటి విషయము ప్రత్యేకించి చెప్పవలసిన అవసరంలేదు మా constituency గురించి కొంత ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరమున్నది. అది తరువాత చెప్పతాను. ఇప్పుడు ముఖ్యంగా అక్కడ ఆనకట్టవల్ల సుమారు ఒకలక్షరూపాయలు ఆదాయం వస్తుంది. ఆనకట్టమీద traffic ఎక్కువగా ఉండడంవల్ల ఆనకట్టకు ఏమి నష్టంలేకపోయినప్పటికిన్నీ, క్రింద నాలుగుమైళ్లదూరము సిమెంటు కాంక్రీటు road తయారుచేసినట్లయితే ఆ ఆనకట్టకు ఏమిప్రమాదము ఉండదు. 2,50,000 రూపాయలతో, ఆ నాలుగుమైళ్లు cement concrete road తయారుచేయడానికి వీలుఅవుతుందని సలహా చెప్పతున్నాము. క్రిందటిసారి, సంజీవరెడ్డిగారు వచ్చినప్పుడు కూడా చెప్పుకొన్నాము. ఆ విధంగా రోడ్డువేసినట్లయితే, రాత్రికూడ Cement road మీద వెళ్ళడానికి అవకాశమున్నది. ఇప్పుడు సాయంత్రం 6 గంటలకు తరువాత గాని, ఉదయం 6 గంటలకు ముందుగాని వెళ్లడానికి వీలులేదు. అందుచేత Public Works మంత్రిగారు దీనిని గమనించి వెంటనే దీనికి ఏర్పాటుచేసినట్లయితే ఆదాయముకూడ ఎక్కువవస్తుంది. రాత్రులుకూడ transport జరగడానికి అవకాశంఉన్నదని నేను మనవి చేస్తున్నాను. తరువాత నా Constituency లో ఒక 8 మైళ్లరోడ్డు గురించి 2, 3 సంవత్సరములనుంచి చెప్పతున్నాము. ఎర్నగూడెంనుంచి కొయ్యలగూడెంకు ఒక 8 మైళ్లురోడ్డు వేసినట్లయితే, ఇందులో 20 మైళ్ల circuitous road కలిసివస్తుంది. ఈ 8 మైళ్ల

21st March 1956] [Sri A. Bapineedu

మధ్యలో చెన్నాయిగూడెం అనే ఊరుకూడఉన్నది. ఇది కొన్ని లక్షలరూపాయల పొగాకు పండిస్తుంది. బత్తాయికాయలు ఇతర జిల్లాలకు ఎగుమతిచేస్తుంది. Agencies ను కూడ ఈ రోడ్డు connect చేస్తుంది. దీనికి ఒకలక్షరూపాయలకంటె ఎక్కువకాదు. ఈ 8 మైళ్లు connecting road చేసినట్లయితే, అక్కడ ప్రజలకు 30 మైళ్లు తిరిగి రావలసినటువంటి అవసరంలేకుండా short cut గా ఉంటుంది. ఇది వేసినట్లయితే, agency areas కు, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం తరువాత హైదరాబాదుకు connect చేయడానికి వీలుంటుంది. నిడదవోలు భీమవరం, నర్సాపురం తాలూకాలకుకూడ ఈ రోడ్డు connect చేస్తుంది. కనుక ఈ రోడ్డు విషయం ఇదివరకే సంజీవరెడ్డిగారు, Chief Engineer గారి తోటి మనవిచేశారు. కాని Highways department వారు ఒకమాట చెప్పుతున్నారు. నల్లచెరువునుంచి కొయ్యగూడెంకువేర ఒకరోడ్డు proposal ఉన్నది. అది వేసినట్లయితే, ఈ రోడ్డు వేయనక్కరలేదని చెప్పుతున్నారు. కాని వారుచెప్పేరోడ్డులో మధ్యన ఎర్రకాలవఉన్నది. ఆరోడ్డు వేసేటట్లయితే 4 లక్షలుపెట్టి ఒక bridge కట్టవలసివస్తుంది. కాని మేము చెప్పినటువంటి 8 మైళ్ళరోడ్డుకు ఒక లక్షరూపాయలు ఖర్చుపెడితేచాలు దానికి bridge ఎక్కడా కట్టనవసరంలేదు. పైగా నిడదవోలునుంచి, భీమవరంనుంచి, నర్సాపురంనుంచి వచ్చేరోడ్డుకు ఇది connect అవుతుంది. కనుక మంత్రిగారు ఇది గమనించి ఈ 8 మైళ్ల రోడ్డు సౌకర్యాన్ని అక్కడ ప్రజలకు గలుగజేయవలసిందని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Sri M. MATCHARAJU:—అధ్యక్షా, విశాఖపట్టణము జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని ప్రభుత్వానికి తెలుసు. ఆ జిల్లానుగురించి మేము పదే పదే ప్రభుత్వానికి చెబుతూనే వస్తున్నాము. గతసంవత్సరమునుంచి నేను ఆ జిల్లాలో ప్రత్యేకంగా కొన్నిచోట్లలో రోడ్లు వేయమని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికిని, దాని సంగతి ప్రభుత్వము పట్టించుకోకపోవడము చాలా విచారకరముగా ఉన్నది. అందువల్ల మరల ఆ సంగతి యీనాడు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నానని చెప్పవలసి వచ్చింది. మా జిల్లాలో ఒక గ్రామమునుంచి యింకొక గ్రామానికి వరుసగా రోడ్లు వేసేదానికంటే, ముందు ముఖ్యంగా ఎక్కడ అవసరమో, అది ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉదాహరణకు మా జిల్లాలో చింతపల్లి తాలూకా ఆఫీసు ఉన్నది. ఆ ఆఫీసుకున్నూ పాడేరుకున్నూ సుమారు 27 మైళ్లు దూరము ఉంటుంది. కనీసము యీ రోడు

అయినా ప్రభుత్వము గుర్తించి వెంటనే వేయిస్తే, ఆ రోడ్డు సుమారు నాలుగు అయిదువందల గ్రామాల ప్రజలకు అనుకూలముగా ఉంటుంది. ఈ రోడ్డు 1934 వ సంవత్సరములో P. W. D. వారు ఏర్పాటుచేశారు. ఆ రెండు రోడ్లకు మధ్య పర్వతము ఒకటి ఉన్నది. పర్వతమునకు అటువైపున కొంత దూరము, యిటువైపున కొంతదూరము రోడ్డు వేశారుకాని మధ్య 27 మైళ్లదూరము రోడ్డు వేయకుండ పని ఆగిపోయింది. ఆ రోడ్డు ఇంతవరకు వేయలేదు. అది పూర్తిగా ఏజన్సీ ప్రాంతము. రోడ్డువేస్తే ఏజన్సీ ప్రజలకుగూడా వాళ్ల సరకులు తెచ్చుకొని అమ్ముకోటానికి రాకపోకలకు చాలా సౌకర్యము ఏర్పడుతుంది. ఈ రోడ్డు పర్వతములమీద అటు యిటు ఒక మైలువరకు వేశారు. అటుతరువాత వేయలేదు, ఇప్పుడు యీ రెండు రోడ్లునూ కలపాలి. కాబట్టి ప్రభుత్వము యీ రోడ్డును వెంటనే take up చేసి పూర్తిచేయించవలసిందిగా కోరుతున్నాను. ఈ రోడ్డును పూర్తిచేస్తే, ఏజన్సీ ప్రజలకుగూడ రాకపోకలు సౌకర్యాలు ఏర్పాటు చేసినవారవుతారని నమ్ముతూ, యింతటితో విరమిస్తున్నాను

SRI S. NARAYANAPPA:—అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు యీనాడు ప్రవేశపెట్టినసివిల్ వర్క్సు డిమాండును నేను బలపరుస్తూ, కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రాదలచాను. ఇప్పుడు మన రాష్ట్రములో మొత్తముమీద మూడు విధాలుగా రోడ్లు వేయబడుతున్నవి. National Highways అని State Highways అని, Major District Roads అని, మూడు డిపార్టుమెంటుల ద్వారా యీ రోడ్లు నిర్మించబడుతున్నవి ముఖ్యంగా చెప్పాలంటే మా అనంతపురము జిల్లాలో దిక్కుమొక్కు కనుకోకుండా ఉండే రోడ్లుకొన్ని ఉన్నవి. ఈ రోడ్లు ప్రభుత్వము వారి దృష్టికి వచ్చినట్లులేవు. మాలో కొంత మంది శాసన సభ్యులు చెప్పినట్లుగా, కొన్ని కొన్ని రోడ్లు ప్రభుత్వము వారి దృష్టికి రాకుండానే ఉంటున్నవి. ఆ రోడ్లను ఇప్పుడు వెంటనే మరమ్మతు చేయించి ప్రజలకు, వ్యాపారస్థులకు, రైతులకు రాకపోకల సౌకర్యాలు కలుగజేస్తే వారు పండించిన సరకులు తెచ్చుకొని అమ్ముకోటానికి వీలుగా ఉంటుంది. గ్రామసీమలలో వైద్యసౌకర్యాలుగూడలేవు. ప్రజలు హఠాత్తుగా హాస్పిటలుకు రావాలంటే మైళ్లకొలది దూరమునుంచి రావలసివుంటున్నది. బండ్లలో రావాలంటే ఆలస్యము అవుతుంది. దారిమధ్యన రోగులకు ఏ అపాయముజరిగినా, దిక్కులేని వ్యవహారము అవుతుంది. రోడ్లువేస్తే, బస్సుసౌకర్యాలు ఏర్పడుతాయి. ప్రజలు రోగులను వెంటనే హాస్పిటల్ కు తీసుకుని వెళ్లటానికి ముఖ్యంగా ఉపయోగ

Sri S. Narayanappa] [21st March 1956

పడుతాయి. కాబట్టి యీరోడ్లయొక్క మరమ్మతు లెంత అవసరమో ప్రభుత్వమే గుర్తించాలని మనవి చేస్తున్నాను. కాబట్టి ముందు యీ దిక్కుమొక్కులేని రోడ్లను State Highways Department వారికిగాని, లేకపోతే major district roads వారికిగాని అప్పజెప్పి యీ రోడ్లను వెంటనే మరమ్మతు చేయిస్తే ప్రజలకు అన్నివిధముల సౌకర్యము లేర్పడుతాయి. ప్రజానీకానికి ముందు ప్రభుత్వం చేయదలచిన ప్రథమసహాయము. రాష్ట్రప్రభుత్వము National Highways వారి అధ్వర్యమునకొన్ని రోడ్లుమరమ్మతుచేయుచు major district roads ను అభివృద్ధిపరచుచున్నారు. National Highways వారు కొన్ని వందలమైళ్ళరోడ్లు తీసుకొని, అభివృద్ధిపరచటానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. మా జిల్లాలో కొన్నివందలమైళ్లదూరము పల్లెప్రాంతాలకుపోయేవి major district board roads క్రింద తీసుకొని అభివృద్ధిపరచాలనే ఆలోచన ఒక విధముగా అభివృద్ధిదాయకమైనదే. కాని వీటికొరకు ఎక్కువసొమ్ము కేటాయించి. మరమ్మతుచేయిస్తే బాగుంటుంది. మా జిల్లాలో ఒక ముఖ్యమైన రోడ్డునుగురించి చెప్పదలచాను. ప్రభుత్వము నాసూచన అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. మా జిల్లాలో నాది గుత్తి నియోజకవర్గము. ఆ నియోజకవర్గములో రాయదుర్గము తాలూకాకుసంబంధించి, బొమ్మనహాలు ఫిర్కాచేరినది. అది చాల వెనుకపడిన ప్రాంతము.ఆ ప్రాంతాన్ని గుత్తితో కలిపినందువల్ల ఎక్కువగా రాకపోకలకు అనుకూలములులేవు. రెండుప్రాంతాలకు మధ్య హగరినది ప్రవహిస్తున్నది. దీనికి ఒక causeway కాని ఒక బ్రిడ్జిగాని కున్నూరువద్దకట్టవలసి ఉన్నది. ఇది కట్టినట్లయితే రాయదుర్గము తాలూకాకు, ఉరవకొండ ప్రాంతంనుంచి సరాసరి 10 మైళ్లు పల్లెప్రాంతాలకు ఒకమార్గము ఏర్పడుతుంది. అక్కడ ఉన్న పల్లెలలోని రైతులు నేరుగా తమ సరకులను గుంతకల్లుకుగాని, లేకపోతే ఉరవకొండకుగాని తెచ్చుకుని అమ్ముకోటానికి యింతవరకు రోడ్లు సౌకర్యాలు లేకుండా బాధపడుతున్నారు. కాబట్టి హగరినదిమీద causeway కట్టటమునకు ఏర్పాటుచేస్తే, ఉరవకొండనుంచి అటు రాయదుర్గమునకుగాని, గుంతకల్లుకుగాని వెళ్లటానికి చాలా సౌకర్యముగా ఉంటుంది.

తరువాత State Highways కు జరుగుతున్న మరమ్మతులు విషయంలో గుత్తినుంచి గుంతకల్లుకు, గుంతకల్లునుంచి ఉరవకొండకు పోయేరోడ్ల మరమ్మతులు తృప్తికరముగా లేవు. రాయలసీమలో గుంతకల్లు వాణిజ్యకేంద్రము, రైల్వే కూడలి, ఫ్యాక్టరీలు ఉన్నవి, కాబట్టి, చుట్టుప్రక్కలవున్న రైతులు యీ రోడ్లమీద

21st March 1956] [Sri S. Narayanappa

తమయొక్క పంటలసరకులను సులభముగ తెచ్చుకొని అమ్ముకోగలరు. అక్కడి రైతులు ముఖ్యంగా పండించేది, వేరుశెనగ, పత్తి, కల్యాణదుర్గము, రాయదుర్గము తాలూకాలలోని సరుకులు అటు ఉరవకొండగాని, యిటు గుంతకల్లుగాని తీసుకుని రావలసి వున్నది. ఇప్పుడు గుత్తినుంచి గుంతకల్లుకుపోయే రోడ్డుకు black topping వేయదలచినట్లు తెలుస్తున్నది. కాని యిప్పుడు ఉండేది metal roads యే కాబట్టి, ఉరవకొండనుంచి గుంతకల్లువచ్చే రోడ్డుకుగూడ black topping చేయిస్తే, రైతులకు వ్యాపారస్థులకు చాలా ఉపయోగముగా ఉంటుంది. మంత్రి గారు యిటువంటి అభివృద్ధిప్రణాళికల సంగతి చెబుతూ, వీటికి అయ్యేసొమ్ము క్రింద కొద్దిగానే కేటాయించబడినది, అందువల్ల ప్రస్తుతము కేటాయించిన సొమ్ము అంత అభివృద్ధిదాయకముగా ఉండదని సెలవిచ్చారు. ఇది నిజమేగనుక, మంత్రిగారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే, పనులుచూస్తే, ఎక్కువగా వున్నవి. డబ్బుచూస్తే కొద్దిగా కేటాయించబడినది. కాబట్టి అంతగా ఉత్సాహకరంగా లేదు అని నా అభిప్రాయము. గత బడ్జటు సమావేశములోగూడ యీ విషయము చెప్పినాను. అప్పటినుంచి ప్రతి శాసనసభా సమావేశములోగూడ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూవచ్చాను. నేను కోరిందల్లా, ముందు పల్లెప్రాంతాలలో ఉన్న రోడ్లు ప్రభుత్వము దృష్టిలోపెట్టుకుని వాటిని District Board ద్వారా చేయించటానికి major district roads ను అన్నింటినీ State Highways వారికియిచ్చి, యీ రోడ్లు అన్నింటికి black topping చేయిస్తే లేకపోతే కనీసము మంచి మెటల్ రోడ్లుగానైనా తయారుచేయిస్తే, ముందు పల్లెప్రాంతాలకు రాకపోకల సౌకర్యాలు ఏర్పడుతవి. అక్కడ పండిన, పంట—ధాన్యములు, వేరుశెనగ, పత్తివగైరాలు అన్నీ గుంతకల్లుకుగాని, యితర వాణిజ్య కేంద్రాలకుగాని తీసుకునివచ్చి అమ్మటానికి వీలు అవుతుంది. ప్రభుత్వము యీ విధముగా చేయిస్తారని నేను ఆశిస్తున్నాను.

ముఖ్యంగా మా రాయలసీమలో దాదాపు 3, 4 సంవత్సరాల కొకసారి అయినా కరువు రాకుండా ఉండలేదు. ఇప్పటివరకు కరువు వస్తూనే ఉన్నది. కరువు వస్తుందని ప్రభుత్వానికి తెలుసు. ఇంతవరకు క్షామకాలములలో రోడ్ల నిర్మాణము మాత్రము నాలుగు, అయిదు వందల మైళ్లవరకు జరిగిందికాని, మెటల్ మాత్రము వేయలేదు. రోడ్ల నిర్మాణము జరిగి యిప్పటికి 20, 25 సంవత్సరాలు

Sri S. Narayanappa] [21st March 1956

అయినది కాని యింతవరకు metalling మాత్రము జరగలేదు. కనీసమయిన రిపేర్లు జరుగలేదు. ప్రభుత్వము యిప్పుడైనా యీ పని పూర్తి చేయిస్తుందని ఆశిస్తున్నాను. Metal వేయక పోవడమువల్ల వేసిన రోడ్లు చెడిపోయి, మట్టి అంతా కొట్టుకొని పోయి. రోడ్లమీద అక్కడక్కడ చెట్లు చేమలు మొలచి, కనీసము రెండు ఎడ్లబండ్లు పోవటానికిగూడ వీలుకాని పరిస్థితులలో ఉన్నవి. రోడ్లుకు metal వేసి ఉంటే బాగా ఉండేది. యిప్పుడు మొదట నుంచి మరమ్మతులు చేయవలసిన పరిస్థితులు ఉన్నవి. దీనివల్ల రైతాంగము ఎంతో బాధపడుతున్నారు. మా ప్రాంతములో ఉరవకొండ నుంచి వాయాపురముమీదుగా ఒక famine road వేశారు ఈ సంగతి మంత్రిగారికి తెలియక పోలేదు. ఇది వేసి ఏపది పదిహేను సంవత్సరాలో అయింది. ఇప్పుడు ఆ రోడ్డుమీద బండ్లు పోవటానికి గూఢ వీలులేకుండా ఉన్నది. ఈ సంగతి మంత్రిగారి దృష్టికి తెచ్చాను. కాబట్టి యీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు ప్రారంభించమని మంత్రిగారిని కోరుతున్నాను. రైతాంగానికిగూడ ఎక్కువ సహాయము చేసినవారవుతారు. ద్వితీయ ప్రణాళిక సమయములోకూడ అక్కడ ప్రజానీకము ఉత్సాహముతో ముందుకువచ్చి, ప్రభుత్వముతో సహకరించటానికి వీలుఅవుతోంది. ప్రణాళికలో. ప్రభుత్వము ప్రజల నుంచి ఆశించిన సహాయము లభించగలదని నా విశ్వాసము. ప్రభుత్వము ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద అభివృద్ధికరమైన పథకాలు తలపెట్టి కార్యసాధనకు సూచనలు చేసింది. అందుకు అభినందించవలసిన అవసరము ఉన్నది. కాబట్టి యీ ముందు వచ్చే సప్లిమెంటరీ గ్రాంట్సు క్రిందనైనా మా జిల్లాలో దిక్కుమొక్కులేని రోడ్లనన్నింటిని మరమ్మతులు చేయించవలసినది. అట్టి రోడ్లు సుమారు నాలుగు అయిదు వందల మైళ్లవరకు ఉన్నవి గనుక అవి బాగుచేయించమని మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షులవారు నాకు యీ అవకాశము యిచ్చినందులకు వారికి నా కృతజ్ఞతాభివందనముల నర్పిస్తున్నాను. తరువాత ఉప ముఖ్య మంత్రిగారు తన ఉపన్యాసములో చెప్పిన అభిప్రాయాలకు చేసిన సూచనలకు వారికి నా ప్రత్యేక అభివందనములు. సభ్యులుకూడ చాలమంది సూచనలుచేశారు. నేనుగూడ మా జిల్లాలోని రోడ్ల విషయము వాటికి మరమ్మతులు వగైరాలను గురించి చెప్పాను. రోడ్లు ముఖ్యముగా పల్లె ప్రాంతపు ప్రజలకు ఉపయోగించును గనుక మంత్రిగారు తగు శ్రద్ధ తీసుకొని ఆ రోడ్లను బాగుచేయిస్తారని ఆశిస్తూ వారు తెచ్చిన డిమాండును బలపరుస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI M. NAGESWARA RAO :—ఉపాధ్యక్షా, ఉపముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్లలో బహుశ యిది చివర డిమాండు అనుకుంటున్నాను. వారు యింతవరకు ప్రవేశపెట్టినబిల్లులు అన్నీ మొత్తము చూస్తే, యితర మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్లకంటె యీయన ప్రవేశపెట్టిన డిమాండ్లే మూడింట రెండు వంతులు ఎక్కువఉన్నవి. మనకు రాష్ట్ర ఆదాయ వ్యయములు మొత్తము 18 కోట్ల రూపాయలు అయితే, ఉపముఖ్యమంత్రిగారి portfolios కు సంబంధించిన మొత్తము అంతా 15 కోట్ల దాకా కన్పిస్తున్నది. P.W.D శాఖ ఉపముఖ్య మంత్రిగారిదిగా పరిగణింపబడినప్పటికిని, వీరికే ఉన్న అన్ని శాఖలను బట్టి చూస్తే రాష్ట్రములో ఉన్న సామాన్య ప్రజలను భాగ్యవంతులను, యీరెండు వర్గాలను రక్షించే portfolios వీరి చేతులలోనే ఉన్నవి. ముఖ్యంగా పోలీసుశాఖ. వారి రక్షణ అంతా వీరి చేతులలోనే ఉన్నది.

MR. DEPUTY SPEAKER :—ఈ డిమాండుకు సంబంధించిన విషయాలు మాట్లాడండి.

SRI M. NAGESWARA RAO:—అన్నింటిని గురించి చెబుతున్నానండి. మీరు నాకు యిచ్చిన అయిదు నిమిషాల కాలములోనే అన్ని సంగతులు చెప్పి ముగిస్తానండి రాష్ట్రములో నీటివరదలు, రహదారి సౌకర్యాలు, bridges, యివి అన్నీకూడ ఉపముఖ్యమంత్రిగారిచేతులలోనే ఉన్నవి. రాష్ట్ర పరిపాలనా దక్షత మూడింట రెండువంతులు ఉపముఖ్యమంత్రిగారి చేతులలో ఉండడమే కాకుండా వాటిని నిర్వహించటానికి తగిన శక్తిసామర్థ్యాలు తనకు ఉన్నవని రుజువు చేస్తున్నా డనే విషయము ఆంధ్ర ప్రజానీకము వ్యతిరేకులైనా, అనుకూలురైనా, అంతరంగి కంగా అందరు అంగీకరించిన విషయమేనని నేను చెబితే, అది అంత అతిశయోక్తి కాదనే నమ్మకముతో నేను చెబుతున్నాను. అయితే యిందులో ఒక విచిత్రము కనబడుచున్నది. సభ్యులలో ఎంతో అనుభవముగలవారు ఏమైనమంచి సూచనలుచేస్తే, అవి ఎంతవరకు విశిష్టమైనవో గమనించాలి అనేది లేకుండా, ఆ ఉద్దేశ్యములు నాకు గూడ ఉన్నవని తలంచి యిప్పటికివారు ప్రవేశపెట్టిన రెండుమూడు డిమాండ్ల విషయములలోనూ సమాధానాలు చెప్పారు. ఇది గమనించ తగ్గ విషయమే. ఈ Highways Department ఒక చిన్న jugglary department గా నడుచు చున్నది. ఇందులో జరుపుతున్న విచిత్రమైన సంగతులు ఎవరికీ బోధపడేటట్లుగా కనబడవు. అంతా jugglary యే.

Sri M. Nageswara Rao] [21st March 1956

Highways Department ను, jugglary అనాలో, మరేమనాలోగాని, ఒక విచిత్రం జరుగుతూ ఉంటుంది. దానికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఇద్దరితోటి కోడళ్లు ఉండేవారు. మరదలు రజస్వలైతే, ఆతోటి కోడళ్లిద్దరికి పడకపోవడంచేత, ఒకరోజు ఒకావిడ ఉప్పువేసి వంటచేస్తే, రెండో ఆవిడకూడా ఉప్పువేసిందట. ఉప్పు యెక్కువ అయ్యేటప్పటికి అత్తగారు కోపపడిందట రెండో రోజు ఇద్దరుకోడళ్ళూ ఉప్పువేయకుండా చప్పిడివంటచేసి పెట్టారుట. ఆ మోస్తరుగా ఉన్నది Highways Department లో రోడ్ల పరిశీలనా దక్షత. Village roads అంటారు Development roads అంటారు. National highways అంటారు. District board roads అంటారు. ఈనాలుగూ major works. ఈనాలుగు స్తంభాలలో కొన్ని రోడ్లకు మెటలుతోలి అది ఎవరికి చెందిన రోడ్డు అని అనుమానంవచ్చి, ఆ మెటలు ఇప్పటికీకూడా అక్కడనే యున్నటువంటి ఘట్టాలెన్నో ఉన్నాయి. నా నియోజకవర్గాన్నిగురించి చెబితే మంత్రిగారు మొన్న సమాధానం చెప్పారు. ప్రతి నియోజకవర్గానికీ కావలసినవన్నీ ఇస్తే ఈ 5 సంవత్సరముల ప్రణాళికలో దాదాపు 800 కోట్ల రూపాయిలు ఖర్చవుతుంది అన్నారు, నిజమే. వారివారి నియోజకవర్గాలలో కావలసిన సౌకర్యాలు చెప్పడం ప్రతి శాసన సభ్యుడివంతు. అది సక్రమమైనది ఔనా కాదా అని పరిశీలించి చేయించడం ప్రభుత్వం వంతు కాని వారివంతూ, వీరివంతూ సమన్వయంచేసి ఈ చిక్కులను తీర్చకపోతే ప్రజలు బాధపడవలసివస్తుంది ఏమండి ఈ రోడ్డుకు రాయితోలి 5 సంవత్సరాలైంది ఆల్లాగే ఆట్టే పెట్టారండీ అంటే ముఖ్యమంత్రి గారూకూడా ఆ road జిల్లా బోర్డుది, జిల్లా బోర్డుకు funds లేవని చెప్పారు. అది జిల్లా బోర్డుది అని ఈ ప్రశ్న వేసినవాడికి తెలుసును, సమాధానం చెప్పేవారికీ తెలుసును కాని రోడ్డు పడేటటువంటి మార్గం చూచే బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. పరిపాలన సాగించే officer లు గాని, ఇంజనీర్లుగాని వీటినన్నిటినీ సమన్వయపరచి అది working process లోకి ఎల్లా తీసుకురావాలో చెప్పవలసిన బాధ్యత వారు వహించవలసి యున్నది Legislation కు administration కు అవినాభావసంబంధం లేకపోయి నట్లయితే, ఏమిచేసినప్పటికి ప్రయోజనంలేదు. వారి వారి నియోజకవర్గాలలో ప్రజల కష్టసుఖాలనుగురించి, అవసరాలనుగురించి చెప్పవలసిన బాధ్యత Members మీద ఎంతైతేయున్నదో, వాటిని పరిశీలించి అమలులో పెట్టవలసిన బాధ్యత మంత్రులమీద అంతేయున్నది. ఎవరు ఏమి అడిగినప్పటికి ఆ శాఖలన్నీ మూడింట

21st March 1956] [Sri M. Nageswara Rao

రెండుపాళ్లు ఉపముఖ్యమంత్రిగారి ఆధీనంలోనే యున్నవి. అమరావతి, సత్తెనపల్లి రోడ్డు 1947 లో ప్రారంభించారు. అమరావతిని తక్షశిలతో పోలుస్తూఉంటారు. ఎంత ప్రసిద్ధికెక్కింది అంటూంటారు. దానికి సరియైన road లేకుండాఉంది. ఆ జిల్లానుంచి 25 గురు శాసనసభ్యులువచ్చారు. మరి ఏ జిల్లానుంచీకూడా ఇంతమంది శాసనసభ్యులురాలేదు. 6½ సంవత్సరాలనుంచి ప్రయత్నంచేస్తున్నారు. కొలతలు తీస్తున్నారు గొలుసులు లాగుతున్నారు. కంకరతోలుతున్నారు. కాని దానికి ఇంతవరకూ ఏవిధమైన స్వరూపంరాలేదు. గుంటూరునుంచి 8 వ మైలులో తాడికొండ, తుళ్లూరు ఉన్నవి. అదంతా పొగాకు బాగాపండే ప్రదేశం. పొగాకు పన్నుమీద దాదాపు 40 లక్షలరూపాయిలు ఆదాయంవస్తోందని చెబుతున్నారు. అందులో సుమారు 10 లక్షలరూపాయిల ఆదాయం ఆ area లో పండించె పొగాకుమీద వస్తుందంటే అతిశయోక్తికాదు. తాడికొండ సెంటరుదగ్గరనుంచి తుళ్ళూరు, మంగళగిరి road వేశారు. ఆ రోడ్డు repair కు తోలిన కంకర 10 సంవత్సరాలనుంచి అక్కడే యున్నది. National Highways దో, లేక District Board దో, లేక Development works దో ఈ వివరం తెలియకపోవడంవల్ల ఆ road repair లేకుండా అట్లనే అట్టేపెట్టారు. ఉపముఖ్యమంత్రిగారు శ్రద్ధవహించి, ఆ విషయాలన్నీ పరిశీలించేటట్లుగా ఉత్తరవులు జారీచేస్తారని మాకు నమ్మకంఉన్నది. పరిశీలనచేస్తాం, చూస్తాంఅని సమాధానం చెప్పకుండా, జిల్లాలో ఏఏ road ముఖ్యమైనదో నిర్ణయించి, కంకరతోలి 10 సంవత్సరాలులేక 5 సంవత్సరాలుగా అట్లే ఉన్నటువంటి ఆ రోడ్లయినా త్వరలో repair చేసేటట్లుగా శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI M. RAJESWARA RAO.—ఉపాధ్యక్షా! ఈ Demand చర్చకు వచ్చినప్పుడల్లా C. రాజగోపాలాచారిగారు ఉమ్మడి మదరాసు శాసనసభలో చెప్పిన మాటలు గుర్తుకువస్తూఉంటాయి. "Public Works Department is my enemy No. 2" అన్నారు. దీని implications ఏమిటో నేను వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. అది ఉపముఖ్యమంత్రిగారికికూడా బాగా తెలుసును. ఏది ఎల్లా ఉన్నప్పటికిన్నీ ఈ statement లో సత్యంఉన్నదని అంగీకరించకతప్పదు. ఈ Public Works Department లో యున్న అవినీతిని తొలగించడానికిగాని, దీన్ని పటుతరంగా చేయడానికిగాని ప్రభుత్వం ఏమికృషి చేసిందో నాకర్థం కావడంలేదు. ఈ విషయాన్ని మంత్రిగారు కొంచెం జాగ్రతగా ఆలోచించవలసియుంటుంది. ఈ Public Works Department లో జరిగే దుబారాఖర్చును తగ్గించడానికి

Voting of Demands for Grants for the year 1956-57—(contd.

Demand No. XXIV—Civil works-works.

Demand No. XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No XXXIX—Capital outlay on Civil works

Sri M. Rajeswara Rao] [21st March 1956

ఏ విధంగా చేస్తే బాగుంటుందో వీలైనప్పుడల్లా మేము ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తూనే యున్నాం కాని ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నట్లు కనిపించడంలేదు. నేను ప్రభుత్వదృష్టికి ఒక instance తీసుకువచ్చాను. ఫలానాచోట Provincial highways కు చెందిన road బాగాలేదు, అక్కడ మెటలులేదు, చెక్ మెజరు మెంటు ఐపోయింది, Consolidation చేయకముందు మీరు ఒక్కసారివచ్చి చూడండి అక్కడ మెటలుఉన్నదో లేదో అని నేను శాసనసభ్యుడుగా responsibility వహిస్తూ వ్రాశాను. ఎవరూ పట్టించుకోలేదు. ఆ particular instance నేను ఇప్పుడు ఇక్కడ చెప్పడంలేదు. అసలు విషయాలు ఎట్లాజరుగుతున్నాయో చెప్పడంకోసమే దాన్నిగురించి ఉదహరించవలసివచ్చింది. సూపరింటెండింగు ఇంజనీరుకీ, chief engineer కి కూడా వ్రాశాను. నేను వ్రాసిన తరువాత chief engineerగారు ఆ road మీద వెళ్ళారు, కాని వారు దాన్ని పరిశీలన చెయ్యలేదు. ఆ M. L. A వ్రాసిన దానిలో నిజంఉన్నదా, లేదా అనికూడా వారు విచారణ చెయ్యలేదు. విచారణ చేస్తున్నానని నాకు వ్రాశారు. Consolidation చేసేముందుకూడా నేను inform చేశాను. చివరకు మంత్రిగారి దృష్టికిగూడా తీసుకువచ్చాను Work ఐపోయింది. ఇప్పుడు అందులో ఏమితప్పుందో ఏ విధంగా కనుక్కోగలరో నాకర్థంకావడంలేదు. Public Works Department లో అవినీతి ఉన్నదంటే మిమ్మల్ని Co-operate చెయ్యమని అడుగుతున్నాం, Public co-operation లేకపోతే ఏమి చేస్తామంటారు ప్రభుత్వం. శాసనసభ్యులయొక్క Co-operation ప్రభుత్వం తీసుకోదలచుకోలేదు. ఇక అవినీతి తొలగించడానికి ఎట్లా అవకాశాలుంటాయో నాకర్థంకావడంలేదు. ఇంకొక విషయంకూడా ఇదివరలో నేను ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాను. Tenders call for చేసే సందర్భంలో last year 22%, 30% less గా tender పెట్టిన work కి ఈ సంవత్సరం 20% ఎక్కువగా tender పెట్టారంటే ఏమిటి అర్థం? మా ఏలూరు Sub Division లో చూస్తే అక్కడవచ్చే tender ల విషయం మంత్రిగారు పరిశీలనచేస్తే అన్నీకూడా last year కంటె 20% ఎక్కువగా ఉన్నాయి. Office వాళ్లు ఈ contractors తో collude అయి ఇట్లా చేస్తున్నారని ప్రభుత్వంవారికి విజ్ఞప్తులు వెళ్ళాయి ఆ representations ను పురస్కరించుకుని నేనుకూడా ఆ విషయం ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాను. మేమిచ్చే ఈ co-operation ప్రభుత్వం తీసుకుంటే అవినీతిగాని, దుబారా ఖర్చుగాని కొంతవరకైనా తగ్గించడానికి అవకాశంఉంటుంది.

21st March 1956] [Sri M. Rajeswara Rao

సంజీవరెడ్డిగారు ఈ works చక్కగా జరుగుతున్నాయని చెప్పారు. నిజమే, కాదనలేము ఇంకా పటుతరంగా చేయాలని దుబారా తగ్గించాలని అంటున్నప్పుడు ప్రజల co-operation కావాలని అంటుంటే దానిని ఉపయోగించుకొనకపోతున్నందుకు చాలా విచారిస్తున్నాను. రోడ్లు వేసినప్పుడు ఒక policy దృష్టిలో పెట్టుకొని చూస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఒక policy ఉన్నదనే అనవచ్చును. మొన్న unstarred question వేసినప్పుడు ఏ ఏ జిల్లాల్లో ఏ ఏ తాలూకాల్లో ఎంతెంత రోడ్లు వేశారో National highways, Provincial highways District Board roads లెక్క ఇచ్చారు. నాదివి తాలూకాలో రెండు మైళ్ల రోడ్డుమాత్రమే ఉన్నది. ఒకసారి ఆ తాలూకా నుంచి వచ్చిన రివెన్యూచూసినా, తాలూకాలో ఉండే communications అవసరాలు చూపినా రెండు మైళ్లుమాత్రమే ఉన్నదంటే విచారకరమైన విషయం. మేముకూడా ప్రజలకు చెప్పుకోవలసిన బాధ్యత ఉన్నది. ప్రభుత్వం ఈ రోడ్లు నిర్మించినపుడు కనీసం ఆ జిల్లాలలోఉండే అవసరాలను పరిశీలించి కొంత proportionate గా అన్ని జిల్లాలకు ఈ రోడ్లను ఇవ్వటంగురించి పరిశీలిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. గుడివాడనుంచి జంక్షన్ వరకు సిమెంటు రోడ్డు మొదలు పెట్టారు. రెండు సంవత్సరాల క్రితమే సిమెంటు రోడ్డు వేసినప్పుడు వంతెలను extend చేయాలని ఉద్దేశమో, ఏమోకాని వంతెనలు ఉన్నచోట గోతులు అట్లాగే ఉన్నాయి. ordinary work గానైనా repair చేయడంలేదు. bridges widen చేసినా చేయకపోయినా ordinary maintenance అయినా చేయడం అవసరమని భావిస్తున్నాను. కొనుమోలు ప్రాంతంలో ప్రతి సంవత్సరం floods వస్తున్నాయి. రోడ్డు పోతూఉంటుంది. ఇటువంటిచోట్ల అయినా ఎక్కువ నష్టపడకుండా ఉండాలంటే సిమెంటు రోడ్లు వేసుకోవాలని సూచిస్తున్నాను. Buildings విషయం తీసుకుంటే ప్రభుత్వం ఇక్కడ చాలా buildings కట్టారు. విశాలాంధ్ర వస్తోందని మనకు తెలుసు. అయినా ఉన్న కొంతకాలానికే అయినా buildings కావాలని ఉపముఖ్య మంత్రిగారు దగ్గరకూర్చుని special orders issue చేసి చాలా buildings కట్టించారు. రేపు విశాలాంధ్రవచ్చిన తరువాత ఏమవుతాయనే ఆందోళన చాలా మందికి ఉన్నది. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలంటే ప్రభుత్వం ఏమిచేయ దలుచుకున్నదో వారు సూచనగానైనా చెప్పలేదు మద్రాసు ఆఫీసులను ఇక్కడ తాత్కాలికంగానైనా పెట్టుకుంటే కొంతవరకైనా కలిసిరావడానికి వీలుంటుంది.

Sri M. Rajeswara Rao] [21st March 1956

ఇండియా గవర్నమెంటువారు ప్రభుత్వపనులను అన్నీ private contractors కు ఇవ్వకుండా ప్రభుత్వమే నిర్వహించే ఉద్దేశంతో ఒక corporation వేయాలని ఉద్దేశం ఉన్నట్లు పేపర్లలో చూశాము. చిన్న works విషయంలో కాకపోయినా, major works undertake చేసినపుడు state level లో ఇదే సూచన చేస్తున్నాను. private individuals దగ్గరనుంచి కొంత capital, గవర్నమెంటు కొంత capital ఉంచి corporation గా నియమించి దానిద్వారా major works take up చేయిస్తే కొంతపొదుపు నస్తుందేమో, ఇందులో కొంత తగ్గుతుందేమో అనే అభిప్రాయుంఉన్నది. పనులుకూడా గట్టిగా ఉంటాయిఅని భావిస్తున్నాను. ఈ సూచనను ఉపముఖ్య మంత్రిగారు ఆలోచించాలని Central Government వారు ఉద్దేశించిన మాదిరిగా ఒక corporation ను state level లో వేసి private capital కొంత, ప్రభుత్వం capital కొంత వేసి దానిద్వారా major works take up చేయడానికి ప్రయత్నిస్తే దుబారా తగ్గుతుందేమో అనుకుంటున్నాను. ప్రభుత్వం వారు tenders call for చేసే విషయంలో last year ఉండే rates ఈ సంవత్సరం rates మధ్య ఉండే differences విషయంలో ఉద్యోగస్తుల బాధ్యత ఎంతవరకు ఉన్నదో ఒకసారి పరిశీలించి కనీసం ప్రభుత్వం notice లోనికి వచ్చిన cases అయినా పరిశీలిస్తే ఇకముందు ఏమిచేయాల నేది ఆలోచించడానికి వీలుంటుంది. ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*SRI K. BRAHMANANDA REDDI:—ఉపాధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు ఈ పద్దును ప్రతిపాదిస్తూ చేసిన ఉపన్యాసం విన్నతరువాత ప్రభుత్వంతరఫున వున్నటువంటి లోట్లను అంగీకరించిన తరువాత ఎక్కువవిమర్శకు తావులేకుండా పోతుందేమోనని విచారంగా వున్నది. ఒకవేళ విమర్శచేద్దాం అనుకున్నా పస లేకుండా పోతుందేమోనని దుఃఖంగా ఉన్నది. అయినా ప్రత్యేకంగా ఒకటి రెండువిషయాలు వారిదృష్టికి తీసుకురావాలని నేను మీముందు నిలబడ్డాను. నా మిత్రుడు రామస్వామిరెడ్డిగారున్నూ, నాగేశ్వరరావుగారున్నూ అమరావతి సత్తెనపల్లిరోడ్డుగురించి, మనవి చేశారు. అమరావతి గురించి నేను చెప్ప నవసరంలేదు. చరిత్రప్రసిద్ధమైన పట్టణం, ఈ రోడ్డు 30 సంవత్సరాలుగా అనుకుంటూనే ఉన్నారు. కొంతవరకు metal road అయిపోయింది. చాలాభాగం earthen road అయిపోయింది. ఇంకా ఎప్పుడు ఈరోడ్డుకు విమోచనం కలుగుతుందో నాకు అర్థంకాకుండా ఉన్నది. నేను, ఇతరమిత్రులు దీనికి సంబంధించిన ఉద్యోగస్థులకు మంత్రి

గారికికూడా మనవిచేసినాము. నేను ఒక్కటే మనవిచేయ దలచుకున్నాను. గుంటూరుజిల్లాలో ఏదైనా ఒకరోడ్డు జిల్లాబోర్డునుంచి ప్రభుత్వం తీసుకోదలుచు కుంటే ప్రప్రథమంగా అమరావతి సత్తెనపల్లిరోడ్డు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నిజంగా అమరావతి అందరికి తెలిసినగ్రామం. చాలా ముఖ్యమైన గ్రామమే కాకుండా ఈ రోడ్డు 5, 6 వేల జనసంఖ్య కలిగిన దాదాపు 10 గ్రామాలను connect చేస్తుందని వారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఉపముఖ్యమంత్రిగారు వినలేదు మరొకసారి చెబుతాను

THE HON. SRI N. SANJEEVA REDDI —విన్నాను.

SRI K. BRAHMANANDA REDDI .—గుంటూరు జిల్లాలో District Board రోడ్లలో ఏదైనా Government తీసుకోదలచుకుంటే అమరావతి సత్తెనపల్లి రోడ్డు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్య గారుకూడా దీనిని బలపరుస్తారని ఆశిస్తున్నాను. కొండవీడు మనకందరికి తెలిసినదే. అది చరిత్రప్రసిద్ధి చెందినది. ఫిరంగిపురంనుంచి కొండవీడు రెండుమైళ్లు. జిల్లాబోర్డు మట్టిరోడ్డు ఇదివరకే ఉన్నది. దీనికి 50, 60 వేలు ఖర్చుచేస్తే సరిపోతుంది. అక్కడకు విద్యార్థులు వందలు, వేలు సంఖ్యలో excursions వెడుతుంటారు. Foreign visitors కూడా వెడుతుంటారు. మనదేశంలోనుంచి visitors వస్తుంటారు. ఈ $3\frac{1}{2}$ మైళ్లరోడ్డు ప్రత్యేకంగా ప్రభుత్వంవారు శ్రద్ధవహించి తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఏదో మాట్లాడుతున్నానని ప్రభుత్వం తలచకుండా ఇంత మంది సభ్యులు బలపరచిన విషయాన్ని ప్రత్యేకంగా గుర్తించి ఈ సంవత్సరం సగం భాగం, వచ్చేసంవత్సరం సగభాగం పూర్తిచేయాలని కోరుతున్నాను

*SRI VAVILALA GOPALAKRISHNAYYA :- ఉపాధ్యక్షా, నేను అసెంబ్లీకి వచ్చినప్పటినుంచి పల్లవిక్రింద అడుగుతున్నాను. అచ్చంపేట-సత్తెనపల్లి, సత్తెనపల్లి-అమరావతి, సత్తెనపల్లి-నరసరావుపేట రోడ్లను తీసుకోవాలని చెబుతున్నాను. క్రిందటి సంవత్సరం నరసరావుపేట సత్తెనపల్లిరోడ్డు highwaysగా తీసుకున్నారు. జాబితాలో తీసుకున్నారు కాని మార్పు ఏమీ జరుగలేదు. అమరావతి సత్తెనపల్లిరోడ్డు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తుంది చాలా ప్రధానమైన నల్లరేగడిప్రాంతం ఇక్కడే ఉన్నది. వేరుశెనగకాని, పొగాకుకాని అక్కడనుంచేకదలాలి. దానికి ఎటూ communications లేవు. కృష్ణకేనా వెళ్లాలి. రోడ్లకైనారావాలి. అది ప్రధానమైనది. సత్తెనపల్లి తాలోకాలో ఆ area లోనే మరొకరోడ్డు వేస్తున్నారు. ధరణికోటనుంచి వొల్లేరువరకు రోడ్డువేస్తున్నారు. ఈ

Voting of Demand for Grants for the year 1956-57—(contd.)

Demand No. XXIV—Civil works-works

Demand No XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No, XXXIX—Capital outlay on Civil works,

Sri Vavilala Gopalakrishnayya] [21st March 1956

రోడ్లవిషయంలో గమ్మత్తయినమాట ఉన్నది—formation అంటారు.అంటే రోడ్డు బాగా ఉన్నది అనుకున్నాను. కలెక్టరుగారిని అడిగితే road formation అయినది అన్నారు. మైలురాళ్లు పాతి ఇది రోడ్డు అని గీతగీస్తే formation అయినట్లే అన్నారు. దొడ్లేరునుంచి ధరణికోటవరకు రోడ్డు formation అయిపోయింది—లక్ష రూపాయలు ఖర్చు. గుంటతీయడం, మట్టిపైన వేయడం తరువాత ఇది మాదికాదు అన్నారు. జిల్లాబోర్డువారు maintain చేస్తారా అంటే అది వారిరోడ్డుకాదు; highways వారిదికాదు, పంచాయితీవారిదికాదు. Central Government grant వల్ల రోడ్డు వేస్తున్నాం అన్నారు. సంతోషం, maintenance ఎవరో చెప్పకపోతే గోతులు మిగులుతాయి, ఇది చాలా ప్రమాదం అని చెప్పాము. బోదనం—రాజుపాలెం రోడ్డు ఒకటి వేస్తున్నారు చాలా సంతోషం. అదికూడా Central Government grant నుంచి వేస్తున్నారు. లక్షా 50 వేలు రూపాయిలు ఖర్చుచేసి metal కూడా వేస్తున్నారు దీనికివచ్చిన ప్రమాదం ఏమిటంటే పని త్వరగా కావాలని గట్టినేల line ఎటువేయాలో తెలియక Assistant Engineer, Divisional Engineer, Superintending Engineer అందరూ తలొకదారితీస్తున్నారు. అటువైపు త్రవ్వి ఇటువైపు త్రవ్వి gravel వేస్తే అడుగున Gravel పైన దుమ్ము వచ్చిపోయిన ప్రతిబండికి కొట్టుకుంటున్నాయి

అందువల్ల రోడ్డువేసేటప్పుడు శుభ్రంగా నేలతడిసిన తరువాత ఎంతతడి కావాలో అంతతడివేస్తే ఏమైనా ఉపయోగపడేది అలా కాకుండా చేస్తున్నారు దానినే మన ప్రభుత్వం ఆలోచించవలెనని చెప్పుతున్నాను. రెండవది పలుకుబడి ఎవరికిఉన్నదో వాళ్ళపొలాలనుంచి అటూ ఇటూ త్రిప్పు చుండుటవలన చిక్కులు కలుగుచున్నవి Direct line ఉండదంటారా ? సరాసరి త్రిప్పండి ఎవరికి అభ్యంతరములేదు. ఒకసారి ఒక Assistant Engineer ఆలాంటి పొరబాటుచేసి దారి త్రిప్పాడు మరొక యింజనీరు మరొక దారితీశారు. కనుక అతను దారిత్రిప్పాడు కదా ఎట్లాగుఅని మరొకవైపునుండి వీరు త్రిప్పారు. మొత్తంగా జరిగిందేమిటంటే చిన్న రైతాంగం పొలాలన్ని ఖాళీఅయిపోయినట్టివి ఏంచేయవలెనో వారికి అర్థము కాలేదు నేను ఒకమాటు engineer గారికి కూడ చెప్పాను రోడ్డు అవటానికి ఎవరు వచ్చినప్పటికి దానిని నేనుమాత్రము సహించలేనని రోడ్డువెంటనే కావాలెనని, కాని ఆరోడ్డుకు స్థలము తీసుకొనేటప్పుడు మాత్రము partial గా ఇటు తిప్పటం అటు తిప్పటంఅనే మోహమాటాలుమీద మీరు చేసేటట్లయితే చాలా నష్టమొస్తుందని చెప్పాను ఆ విషయములో ప్రభుత్వంకూడా

జోక్యము చేసుకొని, మొహమాటాలకు లోబడి ఇంజనీరు line ను తిప్పించినట్లయితే line వంకరగాఉంటే ఇది ఈలా ఎందుకువచ్చింది అని explanation అడగండి. లేకపోతే direct గా ఉండంటే అది ఎవరిపొలాలద్వారాపోయిన నేను obstruc-tion పెట్టను అని గట్టిగా చెప్పతున్నాను అది ఎవరిపొలమైనా నాకక్కర లేదు. రోడ్డు ఆగిపోయే ప్రమాదం ఉండకూడదు ఇది పోయినతర్వాత సత్తెనపల్లి గుంటూరురోడ్డుకు మేడికొండూరు దగ్గర పెద్దగండి పడిపోయింది దాన్నేమి చేశారంటే దాన్ని బాగుచేయించడం అనేదిఉంచా అంటే, crack ఇచ్చిన తర్వాత దానిమీదనే patch-up చేస్తామంటే ఆరోజుచూచిన తర్వాత crack ఉంది వేయవద్దని చెప్పారు. అది ఆపారు, బాగానేఉంది కాని వనాడు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు ఏమీ పనిపూర్తికాలేదు. ఇది మేజరు రోడ్డు. ఇప్పుడు నాగార్జునకొండకువెళ్ళే సామానంతాకూడ వెళ్ళాల్సినటువంటి రోడ్డు. అందువల్ల ఈ రోడ్డును వేయకపోయినట్లయితే heavy load అంత తీసుకొని వస్తున్నప్పుడు క్రిందిప్రక్కనఉన్న diversion లో వెళ్ళేటప్పటికల్లా ఎంజిన్స్ అన్ని నానా బాధపడి ఒక్కొక్కసారి వెనక్కొస్తున్నాయి. ఎద్దులబండ్లు గనుక పోతే అవి ఒక్కొక్కసారి పైవాటుక్రిందికిపడతే ఒక్కొక్కదానిమీదపడేసి accidents కూడా జరుగుతున్నాయి. అందువల్ల తప్పక వెంటనే బ్రిడ్జి పూర్తి చేయాలెనని కోరుతున్నాను. ఇందాక మన శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పారు. metal వేయించేటప్పుడు కొద్దిగా నీళ్లుచల్లివేసేస్తున్నారు. అదే తారురోడ్డు చేయబోతున్నారు. తారురోడ్డువేసేముందు ఏమన్నా metal వేస్తారు అదేమైనా తడిసిందాలేదా, consolidate అయిందాలేదా అని అసలు చూడటంలేదు. అది మూడునెలలు ఆపుతారు. ఈ మూడునెలలలో consolidate కానందున వేసిన రాయంతా ఎగిరిపోతున్నది. చిన్న చిన్నవన్ని ఎగిరిపోతాయి. అవన్నీ ఎగిరిపోయిన తర్వాత అమాంతంగా దానిపైన తీసుకొచ్చి Tar road వేసేస్తున్నారు. adm-nistration లో అక్కడక్కడ తప్పు జరుగుతుందని చెప్పతాను. దీనిలో సంజీవ రెడ్డిగారికి చాలా శ్రద్ధకూడాఉన్నది. వారికి efficient గా నడపాలిఅనే శ్రద్ధ ఉన్నదని నాకు తెలుసును. కావున అది వారి notice కు రాకపోవటువలన ఈ అన్యాయము జరుగుతున్నదని నా నమ్మకము. అందువల్ల ఇట్లాంటివి వారి notice కు తీసుకొనివస్తూ వాటిని సరిచేయించవలసిందని నేను వారిని కోరుతున్నాను. మరొక విషయము చెప్పి ముగిస్తున్నాను. మనము హైదరాబాదుకు వెళ్లబోతున్నాము. గుంటూరు

హైదరాబాదుకు వెళ్ళేటప్పుడు పాందుగలదగ్గర కృష్ణవేణి చాల చిన్నది. రెండు ఫర్లాంగులు పూర్తిగా ఉండదక్కడ. దానికేమన్నా National highways లో ఒక bridge కట్టాలని ఆలోచించారు. ఇదివరకు military time లో ఒక తాత్కాలిక bridge కట్టారు. దానిని ప్రస్తుతం వదిలివేశారు. క్రిందటితడవ జగజీవన్ రామ్ గారు వచ్చినపుడు మేముచెప్పితే అది National highways జాబితాలోఉందేమో దాన్ని consult చేస్తామని చెప్పారు దానికే ఇప్పుడు శ్రీ నాగిరెడ్డిగారుకూడ కోతతీర్మానం పంపించారు. ఆ రోడ్లు ఎక్కువ ఖరీదు కాదని నేననుకుంటాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో కూడావుంది. ఎక్కువకర్చుఅయి, మనకు భరించరానిదై పోతుందంటే నేను దానిని ఇప్పుడు తలపెట్టమని అనను. గుంటూరునుంచి హైదరాబాదుకు direct traffic ఏమన్నా ఆరోడ్డుమీద కనుక వెళ్ళేటట్లయితే 160 మైళ్లు మాత్రమే. అంత కంటే ఎక్కువదూరంలేదు. మరొకవైపునుంచి వెళ్ళేటట్లయితే 245 మైళ్లు అవుతుంది. అందువల్ల గుంటూరునుంచి హైదరాబాదుకు 100 మైళ్లు save అవుతుంది. నాగార్జున సాగరునుంచి వెళ్ళేదానికి వీలుగా నేఉంది. ఆ రోడ్డును public traffic కు ఇవ్వరుకదా. దానికున్న చిక్కుఏమిటంటే ఎలుకుర్తివరకు వచ్చినటు వంటిరోడ్డు చిలుకూరువరకు వచ్చినరోడ్డు Government road ఆ తర్వాత అది irrigation శాఖవారి road " అది నా public road కాదు. మీరు రావటానికి వీలులేదని " నాకు చెప్పారు. అదేవిధంగా ఇక్కడ మాచెర్లనుంచి వెళ్ళేటటు వంటి రోడ్డు public road కాదు అదికూడ irrigation వాళ్లదేగాని highways శాఖదికాదు. అందువల్ల వాళ్లకు కావలసి నటువంటి traffic నడుస్తుండగా మనం అడ్డంగాపోయినట్లయితే మనకే నష్టమొస్తుంది. మనము మన పనులమీద మన తొందరలోపోయి వాళ్ల పనులనుకూడ పాడుచేయటం న్యాయంకాదు అందువల్ల ఈ వైపునుంచి వచ్చినట్లయితే 160 మైళ్లు మాత్రమే అవుతుంది. ఒక bridge యే కావలసింది. తక్కినవన్నికూడా అక్కర లేదు. అందువల్ల ఇదికూడా consult చేయండి. Final చేయమని నేను చెప్పడం లేదు. మద్రాసు హైదరాబాదులను కలిపేమార్గం యిదే. మద్రాసు, హైదరా బాదులమధ్య 850 మైళ్లకన్నా హెచ్చుఉండదు. అది National high ways list లో ఉన్నదని మీకు తెలుసును, నాకు తెలుసును. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే దీనిని తక్షణం పని పూర్తిచేయాలని కోరుతున్నాను. నరసరావు

[illegible] highways లో [illegible]

మాత్రమే కాకుండా కొస్త highways standard కూడ వచ్చిందనేటటువంటి సంతోషమును కలుగచేసి రోడ్డు బాగుచేయించవలెనని కోరుతూ నేను ముగిస్తున్నాను.

SRI G YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు Demand ను ప్రతిపాదిస్తూ ఉపన్యాసములో రెండు మూడు ముఖ్య విషయాలు చెప్పారు. అందులో ప్రధానంగా మనము ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలమీద కేంద్రీకరించేటప్పుడు ఈ రోడ్ల ప్రాముఖ్యత కొంతవరకు తగ్గుతుందని చెప్పారు. అది అందరముకూడా అంగీకరించవలసిన విషయమే. కాని ప్రాజెక్టులతో సమానమైనటువంటి ప్రాముఖ్యత కొన్నికొన్ని సందర్భములలో కొన్ని రోడ్లకు ఉండే విషయము మనకందరికి తెలిసు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించుతూ కూడా కనీస అవసరాలకు కావలసినటువంటి National highways గాని లేకపోతే Provincial roads గాని District Board roads గాని వీటిమీద కేంద్రీకరించి పనిచేయవలసిన అవసరమున్నది. అప్పుడే ఈ ప్రాజెక్టులను సక్రమంగాను, జయప్రదంగాను నిర్వర్తించడానికి అవకాశం లభిస్తుంది. ఇంకొక వైపున రెండవ పంచవర్ష ప్రణాళిక దేశవ్యాప్తంగా ప్రచారం జరుగుతూ మన దేశమును పునర్‌నిర్మాణము చేసుకోవడానికి అనేక శాఖలతో ముందుకు పోదామనే సందర్భములో అసలు రెండవ పంచవర్ష ప్రణాళికద్వారా రోడ్లకు సంబంధించి జాస్తిగా మనకు డబ్బు లభించకపోగా ఉన్నటువంటి మొత్తాల్లోనే, memorandum ను చూచినట్లయితే, కొంతవరకు తగ్గించినట్లుగా మనకు కనబడుతున్నవని మనవి చేస్తున్నాను. అందువల్ల అసలు ప్రాజెక్టులు కట్టించుకోవాలనే ఉత్సాహము ఒక వైపున ఉంటూనే రెండవ వైపున రెండవ పంచవర్ష ప్రణాళికను దృష్టిలో తీసుకొన్నప్పుడు మన యిదివరకు ఖర్చుపెట్టుతున్నటువంటి కనీస మొత్తాలనైన ఖర్చు పెట్టకుండా వాటిని పూర్తిగా తగ్గించేయడం ఏ మాత్రము సమర్థనీయంగా లేదని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఉదాహరణకు ఇప్పుడు కమ్యూనికేషన్లలో buildings జాస్తి ఉన్నాయి తగ్గవచ్చుననుకోండి, original communications చూచుకొన్నప్పుడు విపరీతంగా తగ్గిపోయినట్లు మనకు బాగా గోచరిస్తుంది Budget estimate లో 1955-56 లో 15.21 లక్షలు ఉంటే దానికి revised estimate లో 8 49 లక్షలకు దిగింది తర్వాత .04 లక్షలకు వచ్చిందన్నమాట. అయితే ఇక్కడ memorandum లో వేరే ఇంకొక Head క్రింద దీనికి వ్రాయడం మూలంగా ఇక్కడ మొత్తం తగ్గిందనిచెప్పి మాచించారనుకోండి

Sri G. Yellamanda Reddi] [21st M .ch 1956

కానీ అవి తిరగేసి చూచినప్పటికికూడాను, రెండు కలిపి లెక్క వేసినప్పటికికూడాను మొత్తము ఇదివరకుకంటేకూడ చాల తగ్గించబడింది అని బాగా స్పష్టంగా మనకు లెక్కలు తెలుపుతున్నాయి ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక దృష్ట్యా మనకు ఇదివరకున్న standard కూడ లేకుండా చాల తగ్గటం జరిగింది అందువల్ల మనకు కనీసము కావలసినటువంటి రోడ్లు దేశంలోను, మనరాష్ట్రంలోను పూర్తిగా నిర్మించుకోవడానికి అవకాశం లేకుండాపోతుంది దాని విషయము ప్రభుత్వము తప్పకుండా గుర్తించాలని నేను కోరుతున్నాను ఉదాహరణకు ఈవేళ Provincial roads ను నిర్మించుకునే సందర్భంలో ఎక్కడెక్కడ ఏలాంటి ప్రాముఖ్యత ఉంది ఏరకంగా రాష్ట్ర వ్యాప్తమైనటువంటి దృష్టితో ప్రాముఖ్యత దేనికి ఇవ్వాలి అనే విషయమును ప్రభుత్వము చూడవలసినటువంటి అవసరముంది. అందుకు ముఖ్యంగా జిల్లాలను కలిపేటటువంటి roads చాల ప్రాముఖ్యతను పొందవలసిన విషయము. ఉదాహరణకు ఇప్పుడు నెల్లూరు జిల్లా నుంచి కర్నూలు జిల్లా, అదేరకంగా కడప జిల్లాకు సరాసరి మార్గాలు లేవు. ఈ సందర్భములో మన ముఖ్యమంత్రిగారి దృష్టికి చాలా విషయాలను తీసుకొనివచ్చాను. అందులో కనిగిరి తాలూకానుంచి నెల్లూరు జిల్లాకు, కడప జిల్లాను 15 మైళ్లు కొండ మీద కలిపేటటువంటి ఒక రోడ్డును కనుక వేసినట్లయితే రెండుమూడు జిల్లాలకు మంచి communications ఏర్పడేదానికి అవకాశముంది. ఆరకంగా అక్కడఉన్నటువంటి ప్రజలకు ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు సంబంధాలు బాగా ఏర్పడేదానికి అనువుగా ఉంటుందని చెప్పబడిందికాని దానివిషయం ఎక్కడకూడాను ఇంతవరకూ ఏలాంటి ప్రస్తాపనరాలేదు. అదేరకంగా గుంటూరు జిల్లా, ఇటు నెల్లూరు జిల్లా కర్నూలు జిల్లా కలిపే సందర్భములో "మూసి" మీద ఒక వంతెనఉంది. ఆ వంతెన ప్రాముఖ్యత చాలాఉంది. కేవలం ప్రయాణ సౌకర్యాలేకాకుండా తపాలు కూడాను రెండుమూడు తాలూకాలకు అదే రోడ్డున వస్తున్నాయి. కాబట్టి ఇలాంటి జిల్లాలను కలిపేలాంటి bridge విషయమును ప్రభుత్వము దృష్టిలోనికి తీసుకోవలసిన అవసరమున్నది. అదేరకంగా వెనుకబడినటువంటి మెట్ట ప్రాంతాలు అనేక సంవత్సరాలనుంచి నిర్లక్ష్యము చేయబడినవి. ఈ ప్రాంతాలలో communications లేకపోవడం మూలంగా అక్కడ అభివృద్ధి సాధించడానికి లేదా ప్రాజెక్టులను కట్టడానికి అవకాశం లభించలేదు. మంత్రిగారు ఇప్పుడు భద్రాచలంలాంటి రోడ్లు తీసుకొంటూ మన్నారు. అదిత్వరగా తీసుకోవడం మంచిదేకాని అదేరకంగా అనేక జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలలో 40 మైళ్లు, 50 మైళ్ళు రోడ్లు, లేక జిల్లా బోర్డులు ఏ

పరిస్థితిల్లో కూడ తీసికోలేక post-war development schemes క్రింద కొంత పని ప్రారంభించి planning క్రింద కొంత ప్రారంభించి జిల్లా బోర్డులు కొన్ని ప్రారంభించి ఏవీకూడ పూర్తికాకుండా 30 మైళ్లు, 40 మైళ్లు రోడ్లు లేకుండ ఉన్నటువంటి మెట్ట ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు ఉన్నవి.

కనుకం అయినా provincial scale లో తీసుకోడానికి తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. పోతే roads విషయం వచ్చినప్పుడు Budget memorandum లో చూచినట్లయితే repairs కు హెచ్చుగా కనపడుతుంది. దానికేమిటి కారణం ? Repairs అవసరసంలేదా అంటే తప్పకుండా అవసరం ఉంటుందిగాని మనకు works లో వున్న అనుభవ దృష్ట్యా చూసినట్లయితే repairs మాత్రం విపరీతంగా జరుగు తున్నాయి. ఇలా జరగడానికి ప్రధాన కారణం works నిర్మించే టప్పుడు సక్రమమైన పద్ధతులలో నిర్మించకపోవడమే కారణమని స్పష్టమవుతుంది. ఎందువల్ల నంటే buildings విషయంలోగాని రోడ్ల విషయంలోగాని Highways Depart-ment లో corruption గడ్డ కట్టుకుపోయింది కాబట్టి corruption తొలగించ గలరని ఆశమాత్రం నాకులేదు. ఉప ముఖ్య మంత్రిగారు మొన్న " చాల మంది corruption చేసేటటువంటి వాళ్ళను recommend చేయడానికి రాజకీయ party లు వచ్చారని " చెప్పారు. ఇదిచాలా పెద్ద ఎత్తున ప్రతిబింబిస్తున్నది. ఒక officer మీద report వస్తే రాజకీయ party కి సంబంధంవుంది. చర్య తీసుకునే సమయంలో దానికి సంబంధించిన ఏ M.L.A. నో తెచ్చుకుని recommend చేయించుకుని రక్షణ కల్పించుకోడం.

THE HON. SRI N. SANJEEVA REDDI —ఈ మూడేండ్లలో యిలాంటి రక్షణ ఎవరికీ కలగలేదని చెబుతున్నాను. విశ్వసించమని కోరుతున్నాను.

SRI G. YELLAMANDA REDDI .—స్థానిక స్థాయిలో అనేక సందర్భాలలో జరిగినవి చాలా ఉన్నాయి. అందువల్ల ఆఫీసర్లకు corruption విషయంలో భయం తగ్గిపోయింది. అందువల్ల క్రొత్తగా వచ్చిన Junior Engi-neers లో చాలమంది ఉత్సాహవంతులున్నారు. పేరు ప్రతిష్టలు సంపాదించే ఆశక్తి కలిగినవారున్నారు. కాని యీ frame work లో మాత్రం ఆట్టేకాలం ఉత్సాహంతో ఉండలేరు. పై నుంచి క్రిందివరకు గడ్డ కట్టినటువంటి corruption ఉన్నది. దీంట్లో ఎలాంటి యువకులు కూడా సక్రమంగా పని చేయడానికి

అవకాశాలు లేకున్నవి. అందుచేత department ను సంస్కరించి corruption లేకుండా కూటి వేళ్ళతో పెల్లగించడానికి పనిచేస్తే తప్ప యీ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతాయనే ఆశ ఏ మాత్రం కనిపించడంలేదు. అందువల్ల roads విషయం తీసుకుంటే road వేసిన తరువాత కొన్ని రోజులలో చెడిపోయింది అని complaints వచ్చినవి. Building విషయంలో Co-operative Department వారు ఇండ్లు కట్టించే విషయంలో మనప్రభుత్వం నిర్మించే విషయంలో అనేక complaints వచ్చాయని తమకు తెలిసినదే. అందువల్ల corruption ను నిర్మూలించడానికి గట్టి కార్య క్రమాలు ఆలోచించాల్సిన అవసరంవున్నది ముఖ్యంగా contractors కు Engineering Department కు మధ్య common understanding వున్నందువల్ల యీ పని జరుగుతున్నది. ఈ common understanding లేకుండాచేస్తేనే తప్ప పనులు జరుగవు. ఈ సంస్కరణ జరిగినప్పుడు P.W.D. లో ఇప్పుడు జరిగే పనికంటె రెండు రెట్లు పనులు చేయించే అవకాశం వున్నది. తరువాత వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు Services విషయంలో merits ను బట్టి promotion యిచ్చే విధానం శ్రద్ధగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మొత్తంమీద మంత్రిగారు చేసిన ఉపన్యాసంలో ఈ డిమాండు క్రింద చిన్న చిన్న రోడ్లు రావని చెప్పారు. వెనుకబడిన ప్రాంతంలో roads బాగుచేయాలని కోరుతున్నాను. Planning విషయంలో మనకు కేంద్రప్రభుత్వం డబ్బు యిచ్చేవిషయంలో యిదివరకు కంటె తక్కువగా వుండడం ఏమాత్రం సబబు కాదు. ప్రజలదగ్గరనుండి డబ్బు వసూలుచేస్తాం అంటున్నారు. అది ఏమాత్రం బాగుండలేదు. అయితే యింత ఉపన్యాసం చెప్పినతరువాత డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అనేది సాధారణంగా వచ్చేప్రశ్న. ఈ సందర్భంలో ఒక చిన్న సూచన చేయదలచుకున్నాను. Motor bus routes కొంతమంది వ్యక్తులకు యిస్తున్నారు. ఈ routes సంపాదించిన కొంతమంది బస్సువిలువ 20 వేల రూపాయలైతే లక్ష, రెండులక్షలు సంపాదించిన సంఘటన లున్నాయి. ఇలాంటివి ప్రభుత్వం తప్పకుండా ఆలోచించితే డబ్బు రావటానికి అవకాశం వుంటుంది. ఇవన్నీ ప్రభుత్వం గమనించి తప్పకుండా నెల్లూరుజిల్లా కడపజిల్లా కలపడానికి road వేయాలని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—అధ్యక్షుమహాశయా, ఈ డిమాండును గురించి చాలమంది సభ్యులు మాట్లాడినారు. గుంటూరు జిల్లాలోని అమరావతి road గురించి [illegible] ని చూసి చాలా సంతోషించాను. అది

ఏ పరిస్థితిలోవున్నదో విచారించినాను. రాష్ట్రంలో 2 వేల మైళ్లు తీసుకోమన్న ప్పుడుకూడా గుంటూరు-సత్తెనపల్లి రోడ్డు అందులోలేదు. అందులోను వేయి మైళ్లకు కుదించినామే, అది యిందులో ఎట్లాచేర్చడమా అని ఆలోచిస్తున్నాను. ఏమయినా యింత unanimous గా అడుగుతున్న road కొబట్టి ఏదో ఒక విధంగా దేనినైనా delete చేసి దానిని చేర్చుటకు ప్రయత్నం చేస్తాను.

ఇక మన కమ్మిలి అప్పారావుగారు చాలారోజుల తరువాత అసెంబ్లీకివచ్చారు. వారు ఏలూరు-కైకలూరు రోడ్డు గురించి చెప్పారు. అతిత్వరలోనే దాని కొర్య క్రమంకూడా ప్రారంభిస్తాం. దానినికూడా పూర్తిచేస్తాం. ఇక వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ తమ నందిగామ road చాలా అధ్వాన్నంగా వున్నదని చెప్పారు. వెంకటేశ్వర్లుగారే చెప్పారు కనుక చేయకపోయేవాళ్లమేమో, కాని, కాని వెంకటరత్నంగారు కూడా చెప్పారు కొబట్టి కష్టంగావున్నట్లు భావిస్తు న్నాను. నందిగామ road గురించి ఎన్నోపర్యాయములు ప్రశ్నలువచ్చాయి. Estimated rates కు tenders రాలేదు. ఎంత ప్రయత్నించినా రాలేదు. ఏ contractor కూడా ముందుకురాలేదు. దీనికి Delhi ప్రభుత్వంయొక్క per-mission పొందాలి—మన డబ్బుకాదుగా మరి—అరకంగా 20 percent ఎక్కువ ఉంటే Delhi కి పంపించి approval తెప్పించాం. ఇప్పటికి approval వచ్చిందికొబట్టి వెంకటేశ్వర్లుగారు పడేప్రమాదం లేకుండాచేస్తాం. Road కు repairs అయినతరువాత నేనుకూడా ఆ ప్రాంతానికి వస్తాను. ఇక 5 ఏండ్లు Service వున్న B.Es కు L. Es కు promotions విషయం వెంకటేశ్వర్లుగారు జ్ఞాపకంచేశారు. temporary గా L. C. Es నుకూడా promote చేయాలి అని orders issue చేశాము. పూర్వంరోజులలో 1:2 నిష్పత్తి వుండేది. ఇప్పుడు L. C. E. తీసేశారు. Polytechnics వున్నాయి గాని వాటికి యీ status లేదు B. Es. ఎక్కువగా వున్నారు కొబట్టి, L. C. Es. కు proportion maintain చెయవలసిన అవసరం లేదు. B. Es కు additional value యివ్వాలని సలహా వచ్చింది. Temporary promotions జరిగినాయి. Irregularities ను regularize చేయడానికి rules మార్చవలసి వున్నది. Rules మార్చేవరకు యీ రకంగా చేయడానికి వీలులేదు. వెంటనే order issue చేశాము. L. C. Es. గా వుండేవారు కనీసం 10 సంవత్సరాల service చేసి మంచి record ఉంటే వారికి వెంటనే promotion యివ్వవలసినదని orders pass చేశాము. వారు 60 మంది ఉన్నారు. B. Es కు ఆ రకంగా కాదు. B. Es కొన్నివందల మంది

ఉన్నారు. ఇప్పుడు L.C.E.S. యీ 10 years rule క్రింద promote అయి ఉంటారు. Temporary గా promote చేసిన B Es. ను revert చేసి proportion ను maintain చేయవలసినదని మరొకసలహా వచ్చింది. B. Es లో కొంతమంది చిన్నవారు ఉన్నారు. ఈ రకంగా revert చేస్తే వారి ఉత్సాహం మంటువడుతుంది. ఎన్నో Vacancies వస్తూనే ఉంటాయి. Quick promotions వస్తాయి. ఇకమీదట వచ్చే Vacancies లో proportion maintain చేయడానికి L.C.Es. కే continuous గా promotions యివ్వండి అనికూడా ఆర్డర్లు issue చేశాము. I think we will be able to satisfy them. Rules మార్చేప్పుడు వాళ్ల కష్టసుఖములు ఏమైనాఉంటే వాటిని Chief Engineer గారికి తెలుపుకుంటే వాటిని ఆలోచించడానికి అవకాశములుఉన్నాయి. ఒకరికి మేలుచేద్దామని, మరొకరికి కీడుచేద్దామని మా ఉద్దేశ్యముకాదు. L.C.E. ల కన్నాకూడ B.E లు ఎక్కువడబ్బు ఖర్చుపెట్టి చదువుతున్నారు. Technically qualified men. L.C.E లు కూడా బాగా చదువుకున్నవారే, వారికికూడా ఉద్యోగాలు ఇస్తూనే ఉన్నాము.

Work charged establishments లోని గ్యాంగుకూలీలు మొదలైన వారిని గురించి కొంతమంది చెప్పారు. క్రిందటిసంవత్సరము విజయభాస్కరరెడ్డిగారు కర్నూలులోను వెంకటేశ్వర్లు, చిట్టిగార్లు బెజవాడలోను సమావేశములు జరిపి, మేస్త్రీలను కొందరినైనా permanent చేసి, వాళ్లకు తగినవసతులు కల్పించాలని చెప్పారు. ఆ point ఇంకా పరిశీలనలో ఉన్నది. నావద్దకు ఇంకా details రాలేదు. కొత్తసెక్రెటరీ గారు వచ్చి పరిశీలనచేస్తున్నారని వెంకటేశ్వర్లు గారు చెప్పారు. అది నిజమే. ఆ పరిశీలనలు అన్నీ పూర్తిఅయినతరువాత మేస్త్రీలను, గ్యాంగుకూలీలను ఎంతవరకు పర్మనెంటుచేయడానికి వీలవుతుందో, అంతవరకు చేయడానికి చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

వెంకటేశ్వర్లుగారు "గుత్తి-కర్నూలురోడ్డుకు 26 వేల రూపాయి మంజూరు చేశారు. అది ఏమైనది" అన్నారు. ఆ రోడ్డును National Highways వారు తీసుకోవడమువల్ల, ఆడబ్బుతో గుంటూరు - కర్నూలు రోడ్డు వేయడానికి సంకల్పించాము. (interruptio) పిఠాపురంరాజా కాలేజి కంట్రాక్టు ఫైలు నా డిపార్టుమెంటుది కాదు. విద్యాశాఖకు సంబంధించింది. వారు దీనిని పరిశీలించి మమ్ములను కట్టమంటే కడుతాము. ప్రొవిజను లేదంటే మానేస్తాము.

ఏవో తగాదాలు వస్తుంటే నిలిపివేస్తూంటాము. చందాలు ఎక్కువచేసేవారిలో తగాదాలువచ్చినాయి. ఈమధ్య finalise చేసినట్లు ఉన్నారు. అవన్నీ లీగల్ డిపార్టుమెంటువారికి పంపించారు. అడ్వకేట్ జనరలుకూడ పరిశీలించారు. తగాదాలు అన్నీ సమసినట్లుఉన్నాయి. త్వరలో పని ప్రారంభించడానికి వీలవుతుంది.

పద్మనాభరాజుగారు, కొత్తవలస - విజయనగరం రోడ్డుమీదఉన్న బ్రిడ్జి విషయం చెప్పారు. ప్రతిదీ ఆలోచించి జ్ఞాపకంఉంచుకోవాలంటే చాలాకష్టము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తీసుకోవడానికి వీలవుతుంది. Investigation కాని వాటికి ఇంకా చాల ఆలస్యం అవుతుంది. సత్యనారాయణరాజుగారు కొన్ని బ్రిడ్జీలసంగతి చెప్పారు. చిన్నచిన్న బ్రిడ్జీలు కొంచెము ఆలస్యము అవుతూఉంటాయి. మేముకూడా చిన్నచిన్నవాటిమీద ఎక్కువ attention pay చేయము పెద్దపెద్ద బ్రిడ్జీలపని ఏస్థితిలో ఉన్నది, ఎట్లా జరుగుతున్నది ఎప్పటికప్పుడు పోయి చూచి తెలుసుకుంటూ ఉంటాము. ఇప్పుడు గోదావరి బ్రిడ్జిపని ఎట్లా జరుగుతున్నది అని 2 నెలలకు ఒకపర్యాయము తెలుసుకుంటూనే ఉన్నాము. పెన్నమీదబ్రిడ్జి అనుకున్న దానికంటే ముందరే జరుగుతున్నది. గడచినసంవత్సరమే పునాదులువేశాము. ఈమధ్య కడపపోయినప్పుడు చూచాను. కొద్దినెలలోనే పూర్తిఅయ్యేటట్లు కన్పించింది. చిన్నచిన్నవాటివిషయంలో కొంచెం ఆలస్యంజరుగుతూఉంటుంది. కంట్రాక్టర్లు సరిగా లేకపోవడము వగైరా ఇబ్బందులవల్ల ఆలస్యం జరుగుతూ ఉంటుంది జిల్లాబోర్డు రోడ్లు మరీ అధ్వాన్నంగాఉన్నాయని కొందరు చెప్పారు. ఈవాళ మాట్లాడుతానంటే రేపు మాట్లాడమని అన్నానుగాని చెప్పవద్దనలేదు అవి ఏ మంత్రి శాఖలో ఉన్నాగాని అందరిదీకూడా సమిష్టి బాధ్యతే. జిల్లా బోర్డుల రోడ్లు కానీయండి, ప్రభుత్వరోడ్లు కానీయండి, గ్రామరోడ్లు కానీయండి, ఏదైనా సరే ప్రభుత్వం అంతటికీ వాటి మీద responsibility ఉన్నది. ఆ రోడ్లు అన్నీ నాగేశ్వరరావుగారివి అని ఈ రోడ్లు అన్నీ నావి అని పంచుకోలేదు ఈ రోజు మాట్లాడుతోంటే, దానికి సంబంధించిన డిమాండు రేపు వస్తున్నది కాబట్టి రేపు మాట్లాడమని చెప్పాను. అందరికీ సమిష్టి బాధ్యతే. జిల్లా బోర్డు రోడ్లు సరిగాలేకపోయినా బాధ్యత అంతా ప్రభుత్వానిదే అని నేను అంగీకరిస్తున్నాను. State highways కు ఇచ్చే గ్రాంటు తగ్గించి, దానిని గ్రామ రోడ్లకు, జిల్లా బోర్డు రోడ్లుకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. జిల్లా బోర్డుల రోడ్లు మరీ అధ్వానంగా ఉన్నయన్నామాట నిజమే. అందువల్లనే

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)

Demand No. XXIV—Civil works-works.

Demand No. XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No. XXXIX—Capital outlay on Civil works

Sri N. Sanjeeva Reddi] [21st March 1956

జిల్లా బోర్డుల రోడ్లకు అడిషినల్ గ్రాంట్లు ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. దానిమీద ఇంకా మేము ఒక నిర్ణయానికిరాలేదు.

రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ పెద్దపెద్ద రోడ్లు అన్నీకూడా ఇండియా ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన కార్పొరేషనుకు ఇవ్వమన్నారు. అసలు ఆ కార్పొరేషన్ పద్ధతి మంచిదని నేను ఒప్పుకోలేదు. అందులో రాష్ట్రప్రభుత్వము కొంత వరె తీసుకొని ఉంటాయి. అవి స్వతంత్ర సంస్థలు. టెండర్లు పిలిచినప్పుడు వారు కూడా మిగిలినవారివాటావచ్చి, తీసుకుంటే నాకేమీ ఆక్షేపణలేదు టెండర్లు పిలవకుండా వారికి ఇవ్వాలంటే, వారు అక్కరలేదంటే అప్పుడు ఇంకెవ్వరికైనా ఇవ్వాలట వారిమీద అజ్మాయిషీచేసే హక్కు మనకు ఉండదు. Revised estimate వేస్తే వారు ఒప్పుకోకుండా ఢిల్లీ ప్రభుత్వంద్వారావచ్చి మన నెత్తిన కూర్చుంటారు. అది అంత మంచిపద్ధతికాదేమో? అంతటి high preference తెచ్చి నెత్తిమీద పెట్టుకోవడం మంచిదికాదేమో అని తోచింది. కేంద్ర ప్రభుత్వంవారుకూడా సలహాఇచ్చారు. మిగిలిన రాష్ట్రములవారందరూకూడా దీని విషయంలో చాలా అనుమానంగా ఉన్నారు. ఈ బ్రిడ్జీలు అన్నీకూడా కార్పొరేషన్‌కి వదలిపెడితే, వారు టెండర్లు వేయరు. ఇతరులతో పోటీచేయరు, వారు అడిగిన రేటుకు ఇవ్వమంటారు. అందువల్ల దాని విషయంలో, మేము ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. ఇంకొక విషయం రాజేశ్వరరావుగారు "రోడ్లకు తోలే మెటల్ సరిగాలేదు, రాగా దుమ్ముతోకలిసి ఉంటున్నదని నా దృష్టికి తెచ్చారు." నాకు ఉన్న ప్రజక్సు మన అధికారులేకదా? Chief Engineer, Superintending Engineer, Divisional Engineer వెళ్ళి పరిశీలనచేశారు. వారుపోయేటప్పటికి అంతా సరిగానే ఉన్నదంటున్నారు. రాజేశ్వరరావుగారు కృష్ణా జిల్లాలో M.L.A. ఆయన రిపోర్టులు పశ్చిమ గోదావరి జిల్లానుంచి తెస్తారు. ఏజోను గోదావరి జిల్లాలో M.L.A. ఎవరైనా రాజేశ్వరరావుగారు చెప్పింది సరిగాదు అంటే, ఏమి చేయాలో నాకు అర్థంకావడంలేదు. నేను ఈ ఇబ్బందులను గురియై, కొన్ని చిక్కులు పడుతున్నాను. ఏమైనా మీరు రిపోర్టులను పంపితే నేను బుట్టదాఖలు చేయడములేదు, నాకు తృప్తికలుగునంతవరకు information తెప్పించుకుంటున్నాను. దీనిమీదకూడా నేను కొద్ది information తెప్పించాను. అది ఇక్కడ చెప్పడం భావ్యంకాదు. కావలయునంటే వారికి చూపిస్తాను. అంతకన్నా

[illegible]

కృష్ణా నదిపైన ఒక bridge కట్టేటట్లయితే బాగుంటుందని గోపాలకృష్ణయ్య గారు సలహాఇచ్చారు. విశాలాంధ్రకు హైద్రాబాద్ ముఖ్యపట్టణంఅయితే మనం వెళ్లటకు దగ్గరగా ఉంటుంది. ఒక ప్రాజెక్టుకూడా లేని మనరాష్ట్రంలో 3 ప్రాజెక్టులను నిర్మించుకొంటున్నాము. కృష్ణా నదిపైన బెజవాడ దగ్గర ఒకటి, గన్నవరం దగ్గర ఒకటి, నందికొండ దగ్గర నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒకటి. ఈమూడు ప్రాజెక్టులు పూర్తిఅయిన తర్వాత యింక మనకు అవసరంలేదనికాదు; మొదట, ఒక ప్రాజెక్టు కూడా లేకపోయినప్పటికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక 3 ప్రాజెక్టులను నిర్మించుకోగల్గటం గొప్పకార్యమే. ఒకే పర్యాయం అయిదారు ప్రాజెక్టులు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడగడంకూడా న్యాయంకాదు. ఇప్పుడు మనం ప్రారంభించిన 3 ప్రాజెక్టులు పూర్తిఅయిన తర్వాత కావలసినన్ని ప్రాజెక్టులు కట్టుకోవచ్చును కృష్ణానదిపైన 20 మైళ్ళ కొక బ్రిడ్జి వుండటం అవసరమే విశాలాంధ్ర ఏర్పడిన తర్వాత ప్రతివాడూ 50 మైళ్ళ దూరంపోయి ఆ నదిని దాటడం కష్టం. కనీసం 20 మైళ్ళ దూరానికైనా ఒక వంతెన వుండటం అవసరమే. వీటినన్నింటిని long distance plans గా యెంచి సాధించుకోవాలిగాని ఒకే పర్యాయం నిర్మించుకోవాలంటే కష్టం.

Most thickly populated town అయినటువంటి గుంటూరునుంచి హైద్రాబాద్‌కు direct and nearer route కావలసినదే. కాని దానికి కొంత time తీసుకుంటుంది. ఎల్లమందా రెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు మొదలైన సభ్యులు యిచ్చిన సలహాలను ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. అందుకు అవసరమైన చర్యలుకూడా తీసుకుంటుంది ఈ పద్దును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ యింతటితో విరమించుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—జగ్గయ్యపేట నుండి బోనకల్లుపోయే రోడ్డుకు causeway నిర్మించుటకుగాను 1946-47 సంవత్సరంలో నిర్ణయించబడింది. ఆపని యింతవరకు ప్రారంభించలేదు. మనకు Hyderabad State కు కూడా దానితో connecting links వున్నాయి. అందువల్ల ఆవిషయమై పరిశీలించవలసిందిగా కోరుచున్నాను.

SRI M. RAJESWARA RAO :—క్రిందటి సంవత్సరం ఏ పనులకైతే 20% తక్కువ యిచ్చినారో యీ సంవత్సరంకూడా ఆదేశములకు 20% తక్కువ ఇచ్చినారని చెబుతున్నాను.

Voting of Demands for Grants for the year 1956-57—(contd.)

Demand No XXIV—Civil works-works

Demand No XXV—Civil works-Establishment and Tools and Plant.

Demand No XXXIX—Capital outlay on Civil works.

[21st March 1956

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఒకటి రెండు పనులలో మీరు చెప్పినవిధంగా జరిగివుండవచ్చును కాని general గా కాదు.

SRI M. RAJESWARA RAO :—I am speaking about Eluru sub-division.

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఇప్పుడు నేను direct గా చెప్పలేను. కాని tender rates ను చాలావరకు తగ్గిస్తున్నాము. ఆ కారణంచేత మనం వేసిన estimated rates కు tenders రావడం లేదు. నందిగామరోడ్డు విషయంలో estimated rates కన్నా ఎక్కువకు tenders పెట్టారు. అందువల్ల మనచేతిలో అధికారం లేకపోయింది. కేంద్రప్రభుత్వ ఆమోదంకోసం పంపించవలసి వచ్చింది ఆ కారణంగా రెండు సంవత్సరములు ఆలశ్యం జరిగింది. Estimates తగ్గించడమే గాకుండా estimated rate లోపలనే పని ముగించుటకు ప్రయత్నం జరుగుచున్నది. నేను Irrigation Demand లో ఒక విషయం చెప్పడం మరచిపోయాను. ఇప్పటికి 17 ప్రాజెక్టులు అమలుజరుపుతున్నాము. సాధారణంగా ప్రతి ప్రాజెక్టులు revised estimates వస్తావుంటాయి. ఈ 17 ప్రాజెక్టులలోను revised estimates రాని కారణంగా కొంతడబ్బు మిగిలింది. అది కొంచెం లాభదాయకమనే అనుకుంటున్నాను. Revised estimates రాని కారణంగా ప్రతి ప్రాజెక్టులో ఒకటి, రెండు లక్షల రూపాయలను మిగుల్చుకో గలుగుతున్నాం.

SRI M. SATYANARAYANA RAJU :—రహదారులను సిమెంటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—సాధారణంగా National highways రోడ్లు cement concrete తో వేయడం జరగడంలేదు.

State highways మకూడా cement concrete చేయడం జరుగుటలేదు. ఒక జిల్లాకు కేటాయించిన మొత్తంలో కొంతధనం మిగుల్చుకొని black topping చేసుకుంటున్నారు. రోడ్లను సిమెంటు-కాంక్రీటు చేయడానికీగాను ప్రత్యేకంగా ఏమీ కేటాయించబడలేదు.

SRI N. VENKAIAH :—Engineering Department లోని Regional officers [illegible]

21st March 1956]

THE HON. SRI N. SANJEEVA REDDI :—Superintending Engineers ఉన్నారు. రెండుప్రాంతాల్లో Chief Superintending Engineers కూడా వున్నారు. ఇంకా వేరే Regional officers కూడా ఏమిటి? Superintending Engineer ఆయాప్రాంతాల అవసరాలను చూస్తూ వుంటారు. వెంకయ్యగారి ప్రశ్న ఏమిటో నాకు సరిగా అర్థంకాలేదు ఆ ప్రశ్న విపులంగా అడిగితే సమాధానం చెప్పగలను

SRI N. VENKAIAH :—ఈ ఉద్యోగులను రద్దుచేస్తే ఖర్చు చాలామట్టుకు తగ్గగలదని నా సూచన, దాని విషయమై ప్రభుత్వం వారి వుద్దేశ్యం తెలియచేయ గోరెదను.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Superintending Engineers ను తీసివేస్తే department లో checking ఏమి వుంటుంది? బ్రిడ్జీలను ఏలా నిర్మించుకోగలుగుతాము? ఇప్పుడు Chief Engineers యిద్దరే వున్నారు. వారిసంఖ్య ప్రభుత్వోద్దేశ్యం యింకా పెంచాలని. ఇపుడున్నవారిని రద్దుచేస్తే వారికిచ్చే జీతాలు డబ్బునిల్వ అవుతుందేమో గాని వారి పర్యవేక్షణవల్ల కలిగే లాభాల విలువ అంతకు చాలా రెట్లు వుంటుంది.

(The cut motion of Sri R B. Ramakrishna Raju was, by leave of the House, withdrawn)

(The cut motion of Sri Vavilala Gopalakrishnayya was, by leave of the House, withdrawn)

MR. SPEAKER .—The question is :

> To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.
>
> (to discuss the failure of the Government to redress the grievances of the work-charged (maistries, drivers, cleaners and gang mazdoors) employees of the Highways Department and non-implementation of the G. Os. regarding the service conditions (increments etc.,) of all the work-charged employees.)

The motion was lost.

21st March 1956]

MR. SPEAKER :—The question is :

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs 100.

(to discuss the failure of the Government to prevent wastage and check up corruption in the execution of works.)

The motion was lost.

MR. SPEAKER :—The question is :

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works-Works by Rs. 100.

(to urge Government to provincialise Ramathirtham road in Nellore district as it is in very bad condition.)

The motion was lost.

MR. SPEAKER :—Mr Adinarayana is not here and so the cut motion shall be deemed to have been withdrawn.

MR. SPEAKER :—The question is :

To reduce the allotment of Rs. 3,36,90,900 for Civil Works—Works by Rs. 100.

(for the utter negligence of the Government in the matter of communications in Chipurapalle taluk particularly.)

The motion was lost.

MR. SPEAKER :—The question is :

That Government be granted a sum not exceeding Rs. 3,36,90,900 under Demand XXIV—Civil Works—Works.

The mot owas carried and the grant made.

MR. SPEAKER :—The question is :

To reduce the allotment of Rs. 82,48,000 for Civil Works—Establishment and Tools and Plant by Rs. 100

నాగార్జున సాగరుకు కావలసిన పరికరాలను తయారుచేయుటకు విజయపురివద్ద వర్క్‌షాపు నిర్మించవలెనని

The motion was lost.

MR. SPEAKER :—The question is :

"That Government be granted a sum not exceeding Rs. 82,48,000 under Demand XXV—Civil Works—Establishment and Tools and Plant."

The motion was carried and the grant made.

MR. SPEAKER :—Sri M. Nagi Reddi is not here and so his cut motion No. 457-C shall be deemed to have been withdrawn. I shall now put the Demand to the vote of the House.

The question is :

"That Government be granted a sum not exceeding Rs. 1,73,67,900 under Demand XXXIX—Capital Outlay on Civil Works."

"The motion was carried and the grant made."

MR. SPEAKER :—The House will now adjourn and meet to-morrow (Thursday, the 22nd March 1956) at 8-30 a.m.

The house then adjourned.

Appendix

Vide answer to the Legislative Assembly Question No. 644 (Starred) by Sri P. Rajagopal Naidu, M. L A. at page 263 Supra.

COPY OF G. O. MS NO. 799, EDUCATION, DATED 3RD MAY, 1955.

" The Elementary Education Committee appointed by Government last year has recommended inter alia that in future teachers employed in Primary Schools should be taken only from among candidates who pass the T. S. L. C of the Secondary Grade In connection with this recommendation the Government have considered the question of continuance or otherwise of the grant of stipends on the present scale for the Higher Grade Trainees and they have decided as follows .—

1. The number of stipends given for Higher Grade Training shall be reduced to 50 per cent of the admissions in each non-basic school or section therein from the school year 1955-56.

2. The candidates who have been admitted in 1954 in the Higher Grade Training Non-Basic Schools and are now taking the second year course, shall continue to receive their stipends during the current year.

3. The grant of stipends in non-basic Higher Grade Training Institutions shall be completely withdrawn from 1956 onwards except for those who may be granted stipends in 1955 and may be promoted to the second year course in 1956

4. In awarding the stipends, not less than 1/3 and not more than ½ of the stipends in the Higher Grade may be given to candidates belonging to Scheduled Castes and Backward Classes.

5. The Director of Public Instruction is requested to communicate a copy of the orders of Government to all the non-basic Higher Grade Training Institutions in the State and warn them in particular about the complete withdrawal of stipends from 1956 onwards ".